RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : జిల్లా కలెక్టర్

2

వివరాలకు
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:74 | ఎడిటర్.బూర్ల. వెంకన్న | మంగళవారం,జులై 01,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

- మంటలు చెలరేగి పదిమంది దుర్మరణం
- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స



**సంగారెడ్డి,జూన్26 తెలంగాణ పత్రిక :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే

## పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ

- బిజెపికి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా
- కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత
- మీకో దండం...మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు



**హైదరాబాద్,జూన్ 30 :** పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

➢ మిగతా 2వ పేజిలో..

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

- నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా
- అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్



**హైదరాబాద్, జూన్ 30 తెలంగాణ పత్రిక :** కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్టుల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ ర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ

➢ మిగతా 2వ పేజిలో..

## పాశమైలారం వద్ద ఉద్రిక్తత

- తమవారి ఆచూకీ చెప్పాలని పలువురు డిమాండ్
- పరిశ్రమలోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నం
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- ఘటనపై పవన్, లోకేశ్ దిగ్భ్రాంతి

**సంగారెడ్డి,జూన్ 30 తెలంగాణ పత్రిక :** పాశమైలారంలోని రసాయన పరిశ్రమలో పేలుడు సంభవించి 12 మంది చనిపోయారు. ఈ నేపథ్యంలో ఆ పరిశ్రమ వద్ద ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పరిశ్రమలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆ క్రమంలో పోలీసులు, కుటుంబ

➢ మిగతా 2వ పేజిలో..

## పాశమైలారం ఘటనలో 12కుచేరిన మృతుల సంఖ్య

- ప్రమాదంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం
- ప్రమాదఘటనపై మంత్రుల సమీక్ష

**సంగారెడ్డి, జూన్ 30 తెలంగాణ పత్రిక :** సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 12కి చేరింది. మరో 30 మందికిపైగా గాయాలయ్యాయి. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన వారిలో కంపెనీ వైఎస్ ప్రసిడెంట్ కూడా ఉన్నారు. సిగాచి

➢ మిగతా 2వ పేజిలో..

## నేటినుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

- తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి




**న్యూఢిల్లీ,జూన్ 30 తెలంగాణ పత్రిక :** కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని తెలిపింది. జూలై 1నుంచి ఈ మార్పులు అమలు కానున్నాయని ఇప్పటికే ప్రకటించింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ.. జులై 1 నుంచి అమలులోకి తీసుకుని రావాలంటూ అన్ని జోన్‌ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ

➢ మిగతా 2వ పేజిలో..

## బిసిలంటేనే కాంగ్రెస్ పార్టీ

- సిఎం రెడ్డి అయితే..అధ్యక్షుడు బిసి
- బిజెపి బిసిలను వంచించిందన్న పొన్నం



**హైదరాబాద్,జూన్ 30 తెలంగాణ పత్రిక :** బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించుకుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే.., అలాగే బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నవారికి అధ్యక్ష పదవి ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలేదని ఆగ్రహించారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీసీల గురించి చర్చను లేవనెత్తారు.

## కర్ణాటకలో సిఎం మార్పు వ్యవహారం

**అంతా అదిష్టానం చేతిలో ఉందన్న ఖర్గే**



**బెంగళూరు,జూన్ 30తెలంగాణ పత్రిక :** కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరగనుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు కట్టబెట్టబోతున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. రాజధాని బెంగళూరులో మీడియా ఈ అంశంపై ప్రశ్నించడంతో ఆయన సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి మార్పు అంశం పార్టీ హైకమాండ్ చేతిలో ఉందని, పార్టీ హైకమాండ్‌లో ఏం జరుగుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ బయటికి చెప్పరని మల్లికార్జున్ ఖర్గే అన్నారు.

## కెసిఆర్ డైరెక్షన్‌లో బిజెపి అధ్యక్షుడి ఎన్నిక

- స్థానిక ఎన్నికల్లో టానిక్ ఎక్కించే యత్నం
- ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, జూన్ 30 తెలంగాణ పత్రిక :** బీజేపీ అధ్యక్షుడి ఎంపికపై బీఆర్ఎస్, బీజేపీ మైత్రి మరోసారి బయట పడిందంటూ ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త వివాదానికి తెరలేపుతూ ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకే బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక జరిగిందని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీకి 'అవయవ దానం' చేసిందని వ్యాఖ్యానించారు. తాజాగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు లాంటి బలహీన వ్యక్తిని నియమించడం కూడా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సాయం చేసే వ్యూహం భాగమని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం కేసీఆర్ డైరెక్షన్‌లో జరిగిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ వర్గాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయని బిర్ల ఐలయ్య విమర్శించారు. గతంలో ఎన్నికల ముందు బండి సంజయ్ ను బీజేపీ అధ్యక్ష పదవి నుండి తప్పించడమూ, ఇప్పుడు మళ్లీ బీసీలకు కాకుండా అగ్రవర్ణాల నేతకు పదవి కట్టబెట్టడమూ దానికి ఉదాహరణలని అన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ బంధం మరితం బలోపేతం

**రాంచందర్ రావు నియామకే ఇందుకు నిదర్శనం.. టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్ 30 తెలంగాణ పత్రిక :** రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తుందని.. అలాగే కేంద్రంలో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇదే రెండు పార్టీల సారాంశమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన వేళ.. రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకం జరగనుందని ఆయన వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయంటూ ఆయన జోస్యం చెప్పారు. బీజేపీ ఈక్వల్ టూ బీఆర్ఎస్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సామా రామ్మోహన్ రెడ్డి.. తన ఎక్స్ ఖాతా వేదికగా సోమవారం వెల్లడించారు. రామ్మోహన్ రెడ్డి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎందుకంటే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నియమించాలని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుంది. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు పేరు దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తుంది. అదీకాక ఈ పదవికి మరో నామినేషన్ దాఖలు కాకపోవడంతో రామచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించే అవకాశముంది. ఇక ఇప్పటి వరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో బీఆర్ఎస్ పార్టీ నేతలకు రాజకీయంగా వైరం ఉన్న సంగతి అందరికి తెలిసిందే.

## పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం**

**హైదరాబాద్, జూన్26 తెలంగాణ పత్రిక :** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడి పలువురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పదిమిది మంది కార్మికులు మృతి చెందారు.

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

**మొదటిపేజీ తరువాయి..**
8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్.. ప్రజావాణికి (73)ఫిర్యాదులు**





**ఇబ్రహీంపట్నం జూన్ 30 (తెలంగాణ పత్రిక):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారానికై ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ 32,ఇతర శాఖలకు %-%41,మొత్తం 73 దరఖస్తులు అందాయి.ఈ యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : జిల్లా కలెక్టర్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 30 (తెలంగాణ పత్రిక)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రోజు సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ...ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక నాణ్యత కలిగిన ఇసుకను లబ్ధిదారులకు చేరేలా మునుగోడు సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ లభించే నాణ్యత గల ఇసుక లబ్ధిదారులకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చూడాలని స్థానిక ఆర్డీఓ,తహసీల్దార్ ను కోరారు.లబ్ధిదారులు మైక్రో ఫైనాన్స్ నుండి డబ్బు తెచ్చుకోకుండా మహిళా సంఘాల ద్వారా డబ్బులు తెచ్చుకొని ఇంటి నిర్మాణం పనులను చేపట్టాలన్నారు.లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో ప్రతి సోమవారం డబ్బులు జమ చేస్తుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకొని తోరణాలు కట్టి ఒక పండుగ వాతావరణంలో గృహ ప్రవేశం చేయాలన్నారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## పాశమైలారం వద్ద ఉద్రిక్తత

**మొదటిపేజీ తరువాయి..** సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఘటన స్థలి వద్ద కుటుంబాల రోదనలు మిన్నంటాయి. మరోవైపు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. అయితే గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగసిపడ్డాయి. దీంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఐదుగురు ఘటన స్థలంలోనే మృతి చెందగా.. మరో 8 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. భారీ పేలుడు సంభవించడంతో.. ఆ పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు.

పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కూలిపోయింది. మరో భవనం బీటలు వారింది. ఇంకోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. . క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఉన్నతాధిరులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు.. ఈ పరిశ్రమ వద్ద భారీగా పోలీసులు మోహరించారు.ఈ ఘటనపై ప్రధాని మోదీతోపాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారుఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. రసాయనిక పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే పీఎంఆర్ఎఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు.

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

**మొదటిపేజీ తరువాయి..** రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనర్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు. పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు.

## పాశమైలారం ఘటనలో 12కుచేరిన మృతుల సంఖ్య

**మొదటిపేజీ తరువాయి..** రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాద ధాటికి ఆయన కారు నుజ్జునుజ్జయింది. పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిలో సంఘటన స్థలిలోనే ఐదుగురు మృతి చెందగా.. మరో 7 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. సిగాచి ప్రమాద బాధితుల కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రమాద బాధితుల వివరాల కోసం 08455276155ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని మంత్రి వివేక్ తెలిపారు. అధిక పని గంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమ ఘటన దురదృష్టకరమని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత అన్ని విభాగాల అధికారులు సత్వరమే స్పందించారని, ప్రమాదానికి గల కారణాలను ఇప్పుడే చెప్పలేమన్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు.

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

**మొదటిపేజీ తరువాయి..** మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## నేటినుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

**మొదటిపేజీ తరువాయి..** నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలు కావని తెలిపింది.

## ఆనంద్ పాల ఉత్పత్తిదారుల సర్వసభ్య సమావేశం.

**కోదాడ : జూన్ 30 ( తెలంగాణ పత్రిక)**
కోదాడ చిలుకూరు గ్రామంలో ఆనంద్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం అధ్యక్షులు సురగాని యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలుకూరు పశువైద్యశాల డాక్టర్ వీరారెడ్డి పాల్గొనీ మాట్లాడురూ చిలుకూరు ప్రాంతంలో పాల దిగుబడి తగ్గుతుందని , రైతులు పాడి పరిశ్రమ వైపు ఎక్కువ మొగ్గు చూపడం లేదని అన్నారు. రైతులు ఎక్కువ శాతం దానా వైపే మొగ్గు చూపడం ద్వారా పాలు తగ్గుతుందని దాన కాకుండా పశుగ్రాసం గడ్డి ఎక్కువగా గేదెలకు తినిపించాలని సూచించారు. రైతులు పాడి పరిశ్రమ వైపు మొగ్గు చూపాలని దానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అదే విధంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జనార్ధన్, మాజీ సర్పంచ్ కొడారు బాబు, వెంకటయ్య, ఎడవల్లి పుల్లారావు, రాంబాబు ,దొడ్డ నాగేశ్వరరావు, బండి కాశయ్య ,నూతన అధ్యక్షుడు ముక్క వీరబాబు, డైరెక్టర్లు రోశయ్య, వెంకయ్య , వెంకటేశ్వర్లు, బండి శ్రీనివాస్ గౌడ్ ,రాము ,దొడ్డ రాంబాబు, లక్ష్మయ్య,భారతమ్మ ,ఆపరేటర్లు రాంబాబు, జిలాని , తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎడ్ల రాజబాబు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**తెలంగాణ పత్రిక జూన్ 30 దండేపల్లి**

దండేపల్లి మండలం లోని అల్లిపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎడ్ల రాజబాబు ఆదివారం ఉదయం గుండె పోటు తో మృతి చెందినారు..ఇట్టి విషయం తెలుసుకున్న మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి తక్షణ సహాయం 10000 పదివేలు రూపాయల నగదు అందచేశారు. వీరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఇట్టి నగదును స్థానిక కాంగ్రెస్ నాయకులు అందచేశారు.ఈ కార్యక్రమం లో ఆర్ జి పి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,నాయకులు చిట్ల రమణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరికొండ నవీన్,,కొత్తపల్లి చిరంజీవి,మారాజు సతీష్,కొత్తపల్లి నర్సయ్య,ఎంబడి శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఉగెందేర్,బత్తుల రమేష్ ,చందు ,తదితరలు పాల్గొన్నారు.,,

# 20 ఏళ్ళ పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం

**వాంకిడి జూన్ 29 (తెలంగాణ పత్రిక)**




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005 /06 విద్య సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 20 ఏళ్ళకు ఆదివారం ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఎంతో ఉత్సాహంగా ,సంబరంగా పండుగ వాతావరణంలో గురువులతో కలిసి నిర్వహించారు.మొదటగా చదువులు చెప్పిన గురువులపై పుష్పాలు చల్లుతు హాల్ లో ఘన స్వాగతం పలికారు.తరువాత గురు వులకు శాలువాలతో సత్కారాలు చేసి బహుమతులను అందజేసి వారి యొక్క ఆశీస్సులు తీసుకున్నారు.గురువులుజి మాట్లాడుతూ,20 సంవత్సరాల తరువాత మిమ్మల్ని చూసి చాల సంతోషం గా ఉంది అని,ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి నందుకు ధన్యవాదాలు అని గురువులంటే విద్య తో పాటు జీవిత పాఠాలు నేర్పేవారని విద్యార్థులందరూ మంచి స్థితికి చేరుకోవడం పై ఆనందంగా చాలా గర్వంగా ఉందని గురువులు అన్నారు. జీవితంలో ఇలానే క్రమశిక్షణతో ఉండి సమాజంలో, గ్రామంలో మంచి పేరు తీసుకోని రావాలని ,చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని హిత బోద చేశారు.విద్యార్థులు గురువుల తో ఉన్నంత సేపు ఆట,పాటలతో ఉల్లాసంగా,ఉత్సవంగా గడిపారు.పూర్వ విద్యార్థులు కూడా పాఠశాలలో చిన్ననాటి స్నేహాలు, తరగతి గదిలో చేసిన అల్లరి పనులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు..అందరు సహపంక్తి భోజనాలు చేసి ,గ్రూప్ ఫోటోలు,మొబైల్ లో సెల్ఫీలు దిగారు...ఈ కార్యక్రమం లో నాంపల్లి శంకర్, లక్ష్మణ్,శంకర్,శ్రీనివాస్ , శ్రీరాములు,సాయన్న మరియు ధర్మబాయి ఉపాధ్యాయులు మరియు దినకర్, కార్తీక్ , సురేందర్,సిద్ధార్థ ,విలాస్ ,శంకర్, రాజ్ కుమార్ ,కొండ రవి, శివ,సంతోష్, స్వప్న, లలిత,ప్రియాంక, ఉజ్వల, రజినీ,దివ్య భారతి, సరిత మరియు తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొని ఆత్మీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేశారు.

# ఇస్నాపూర్ ఐడీపీలో శిగాచీ కంపెనీలో భారీ ప్రమాదం



**పటాన్‌చెరు జూన్ 30(తెలంగాణ పత్రిక)**

పటాన్చెరు మండలం మైలారం దారిలో ఉన్న ఐడీపీ ప్రాంతంలోని శిగాచీ ప్రైవేట్ కెమికల్ కంపెనీలో ఈ రోజు ఉదయం రియాక్టర్ పేలుడు సంభవించింది. ప్రమాదం సంభవించిన సమయంలో కంపెనీ లో సుమారు 50 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ ఘటనలో పలువురు కార్మికులు గాయపడినట్టు ప్రాథమిక సమాచారం. అగ్ని ప్రభావానికి గురైన ఉద్యోగులను అంబులెన్సుల ద్వారా ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఘటనా స్థలానికి పోలీసులు, ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. పరిశ్రమ పరిసరాలలో పొగలు వ్యాపించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. శబ్దంతో భయంతో ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. షిఫ్ట్‌లో ఉన్న కార్మికులంతా సురక్షితంగా బయటపడారా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది.

# బీసీ వసతి గృహంలో ప్రవేశాలు ప్రారంభం

**తెలంగాణ పత్రిక జూన్ 30 దండేపల్లి**

దండేపల్లి మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని బీసీ హాస్టల్ వార్డెన్ మనోజ్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. బీసీ హాస్టల్లో 3 తరగతి నుంచి పదో తరగతి వరకు 85 సీట్లు విద్యార్థులకు మంచి విద్యతో పాటు ప్రభుత్వ మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని, తెలిపారు ఆసక్తిగల తల్లిదండ్రులు వారి పిల్లలను బీసీ హాస్టల్లో చేర్పించాలని కోరారు. మరియు చేసుకోవాలని కోరారు దుస్తులు పుస్తకాలు ఉచితంగా అందిస్తామన్నారు. బీసీ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు,,

# వెల్దుర్తి మండల కేంద్రంలో తెల్లవారుజామున రెచ్చిపోయిన దొంగలు

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కన్నం వేయాలని చూశారు**

**సైరన్ మోగడంతో విఫలమైన దొంగలు**

**వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 30 (తెలంగాణ పత్రిక):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని తెల్లవారుజామున రెచ్చిపోయిన దొంగలు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు కు ఏకంగా కన్నం వేయాలని చూసారు తెల్లవారుజామున బ్యాంకు గోడలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు కౌంటర్లలో డబ్బుల కోసం వెతికి లాకర్ రూమ్ ని పగలగొట్టడానికి విఫల యత్నం చేయగా అలారం మోగడంతో అక్కడి నుంచి పారిపోయిన దొంగలు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్న డి.ఎస్.పి నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ ఘటన స్థలన్ని పరిశీలించి, నిందితుల కోసం సీసీ






కెమెరాలు పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఈ కేసును సవాల్ గా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు

# హాకా ఫార్మర్ సెంటర్ నుంచి ఎరువుల అక్రమ రవాణా పట్టించుకోని వ్యవసాయ అధికారులు లివిచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల బి జె వై ఎం నాయకుల డిమాండ్

**వాంకిడి జూన్ 30 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలో ఎరువుల అక్రమ రవాణా దందా సాఫీగా జరుగుతుంది...శనివారం ఖమాన గ్రామం హాకా ఫార్మార్ సెంటర్ నుంచి రాత్రి 11 గంటలకు వచ్చిన ఎరువులను టోల్ గేట్ వద్ద డి సి ఎం వ్యాన్ ద్వారా ఎలాంటి కొనుగోలు రశీదులు లేకుండా మండల కేంద్రంలోని ఓ ఎరువుల ,విత్తన దుకాణానికి 107 ఎరువుల బస్తాలను తరలిస్తుండగా మండల బి జే వై ఎం నాయకులు పట్టుకొని అడ్డుకున్నారు.ఈ సమాచారాన్ని మండల వ్యవసాయ ,పోలీస్,రెవిన్యూ మరియు ట్రస్క్ ఫోర్స్ శాఖ అధికారులకు తెలియజేయగా,వారు సకాలం లో స్పందించక పోవడంతో బి జే వై ఎం నాయకులు మండల అధికారుల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబధిత అధికారులు విచారణకు వచ్చే వరకు డి సి ఎం వాహనాన్ని విడిచి పెట్టబోమని స్పష్టం చేశారు.ఈ క్రమం లో రాత్రి 12 గంటలకు కొంతమంది రైతులు వచ్చి ఆ ఎరువుల బస్తా లు మావే అని వాహనాన్ని వదిలి వేయాలని కోరారు.రశీదులు చూపించాలని అడిగితే తీసుకొని రాలేదు అని, ఉదయం చూపిస్తాం అని,దీనితో బి జే వై ఎం నాయకుల ఒప్పుకోక పోవడం తో కొంచం సేపు ఇరువురికి మధ్య కొంచం సేపు వాగ్వాదం అయ్యింది.తరువాత 12 గంటల సమయంలో హాకా ఫార్మర్ సెంటర్ నిర్వహకులు దొంగ బిల్లులను సృష్టించి తీసుకొని వచ్చి ఆ ఎరువులు మేమే ఇచ్చాం అని చెప్పి రశీదులు చూపించారు..దీనితో బి జే వై ఎం నాయకులు రైతులకు ఇవ్వాల్సిన ఎరువులను విత్తన ,ఎరువుల దుకాణదారులకు ఎందుకు తరలించారు? రశీదులు ఎందుకు ఇవ్వలేదు? ఎరువులు మీ దగ్గర ఎందుకు ఉన్నాయి ?అంటూ ఖమాన హాకా ఫార్మర్ సెంటర్ నిర్వాహ కులను గట్టిగా నిలదిశారు. మండలం లోని వ్యవసాయ అధికారులు వ్యాపారస్తుల తో కుమ్మక్కై ఎరువు ఓల దందాను కొనసాగిస్తున్నారని మండల బి జే వై ఎం నాయకులు ఆరోపించారు.దీనిపై సమగ్ర విచారణ



**డి సి ఎం వ్యాను లో బి జే వై ఎం నాయకులు పట్టుకొన్నా ఎరువుల బస్తాలు...**

జరిపి సంబంధిత అధికారుల పై తప్పకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే రైతులతో కలిసి కలెక్టర్ రేట్ ను ముట్టడి చేస్తామని బి జే వై ఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ అధికారులను హెచ్చరించారు...

# పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ

**చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక,**

**జూన్ 30.**



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో సోమవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కిష్టం పేట పంచాయతీ సెక్రటరీ మాట్లాడతూ, రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ బి ఝా ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.పౌర హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య అధికారి మౌనిక, చందుర్తి హెడ్ కానిస్టేబుల్ రంగా రాజన్, కిష్టంపేట ఎంపీ పిఎస్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి,కిష్టంపేట మాజీ సర్పంచు లు, కొమ్ము నరేష్, అంబిరి కల్పనా నరేష్, కోమటి రెడ్డి సత్తి రెడ్డి,కొమ్ము రాజయ్య,మాజీ ఎంపిటిసి మొకానపెల్లి మంజుల దేవరాజు,గ్రామస్తులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ...

**చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక,**

**జూన్ 30.**



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో వడ్నల తిరుపతి, స్వప్న ఇంటి నిర్మాణానికి మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు,మంజుల భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఇళ్లు కట్టించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అర్హులైన లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ముందుకు వస్తే ప్రభుత్వం తరఫున మంజూరు చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమం లో కిష్టంపేట పంచాయతీ సెక్రటరీ పర్శరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ గసికంటి శంకర్, మాజీ సర్పంచ్ సత్తి రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, గంగుల పరమేష్,పాల్గొన్నారు.

# వాకర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 30**



జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియం లో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్క రించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,వివేకానంద మినీ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు నేరెళ్ల వెంకన్న, ధరూర్ క్యాంప్ వాకర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేత.

**గుండాల,తెలంగాణ పత్రిక:**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల యూనియన్ ఆధ్వర్యంలో ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు గుండాలమండలం గ్రామ పంచాయతీ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల మండలఅధ్యక్షులు ఇటికాల పరశురాములు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని మండల కేంద్రంలో సమావేశ భవనం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ చారి, అన్నపర్తి గిరిబాబు, సుధగాని రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన, భూమి పూజ

**వెల్గటూర్ జూన్ 30(తెలంగాణ పత్రిక )**





వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజా చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇండ్లను మంజూరు చేయడం ద్వారా మాకు సొంత ఇంటి కళ నెరవేరిందని, మాకు ఇండ్లు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాశ శ్రీధర్, ఉపాధ్యక్షులు హరి ప్రశాంత్,ఎఎంసి డైరక్టర్ సప్ప లింగయ్య, మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు,తాజా మాజీ వార్డు మెంబర్ పాదం దుబ్బ స్వామి, యాదవ సంఘం అధ్యక్షులు యాగంగ్ల గంగయ్య,మాజీ వార్డు మెంబర్ సంబర్తి కొమురయ్య, హౌసింగ్ ఏఈ గౌతమి, గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల అవగాహన సదస్సు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 30 ( తెలంగాణ పత్రిక)**

నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండల్ నర్సాపూర్ డబ్ల్యూ గ్రామంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలమేరకు సోమవారం రోజున ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకంలో భాగంగా డ్రగ్స్ నిషేధం పై అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పైన సీనియర్ సిటిజన్ యాక్ట్ పైన బాల కార్మికుల నిర్మూలన పైన బాల్య వివాహాల నిషేధం పైన బేటి బచావో బేటి పడావో సీజనల్ వ్యాధుల పై మరిన్ని విశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం గ్రామ సెక్రెటరీ హైమావతి గ్రామ కారోబార్ పుట్టి నర్సయ్య ఆశ వర్కర్ కళావతి ఈర అనిల్ వి డి సి పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.

## అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 30 ( తెలంగాణ పత్రిక )**

ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా









ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సస్పెండ్.


PROGRESSIVE RECOGNISED TEACHERS' UNION TS

(Formerly Panchayat Raj Teachers' Union)

H.No. 3-5-1039, Narayanaguda, Hyderabad - 500 029.

GUNDU LAXMAN, PRESIDENT — PRTU TS — PULGAM DAMODER REDDY, GENERAL SECRETARY

Date: 24-06-2025, HYDERABAD

క్రమ-శిక్షణా చర్యలు

(గుండు లక్ష్మణ్) అధ్యక్షుడు — (పుల్గం దామోదర్ రెడ్డి) ప్రధాన కార్యదర్శి

**సంగారెడ్డి జూన్ 30 (తెలంగాణ పత్రిక)**

**న్యూస్ ప్రతినిధి......**

పి ఆర్ టి యు సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, మరియు ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన సస్పెండ్ కు ప్రధాన కారణం, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు సంఘానికి వ్యతిరేకంగా పనిచేసినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు పేర్కొన్నారు. పదవులే ఉంటూ వేరే పార్టీలకు సపోర్ట్ చేయడం అనేది పిఆర్టియు యూనియన్ కు వ్యతిరేకంగా మదన్ గోపాల్ పని చేశాడని ఆరోపణలు రావడంతో ఆయనను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

# యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన.

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**నిరుపేదలైన అర్హులకు సంక్షేమ పథకాల అమలు**

**దర్మారం మండలంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు**

**పలు గ్రామాల్లో మరణించిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లింపు,**

**విద్యుత్ రంగంలో పలు వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన**









**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 30 ( తెలంగాణ పత్రిక )**

యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో మరణించిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లింపు, విద్యుత్ రంగంలో పలు వంటి అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో యాదవ సోదరులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మరణించిన మేకలు గొర్రెలకు నష్టపరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున 8 లక్షల 70 వేల రూపాయల పరిహారం పంపిణీ చేస్తున్నామన్నారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు విపత్కర సమయంలో ఆదుకునేందుకు పరిహారం త్వరగా మంజూరు చేసిన కలెక్టర్ కు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. యాదవ కుర్మా గౌడ మున్నూరు కాపు సోదరులకు కమ్యూనిటీ భోనాల నిర్మాణానికి అవసరమైన నిధులను నియోజకవర్గ నిధుల నుంచి కేటాయిస్తామని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలో నూతనంగా ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ధర్మారం మండల ప్రజల ఆశీర్వాదంతో నేడు క్యాబినెట్ మంత్రి స్థాయికి ఎదిగానని పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అర్హులైన నిరుపేదలకు సొంతింటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మేడారం గ్రామంలో లూజ్ వైర్ బిగింపు వంటి వివిధ విద్యుత్ శాఖ పరిధిలో 14 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గ్రామంలో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను కోటి 30 లక్షల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు. పేదలకు రేషన్ కార్డు సరఫరా ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రత్యేక చర్య తీసుకుంటామన్నారు. దేశంలో మరెక్కడా 18 నెలల కాలంలో ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేసామని, పేదలకు రేషన్ కార్డుల, సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని , రైతు రుణమాఫీ జరిగిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,15 రోజుల క్రితం చామనపల్లి గ్రామంలో 52 గొర్రెలు విద్యుత్ షాక్ తో , 20 రోజుల క్రితం బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో 100 గొర్రెలు అనారోగ్యంతో మరణించగా మంత్రి సంబంధిత పాడి రైతులను ఓదార్చి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారని , మంత్రి ఆదేశాల మేరకు చామనపల్లి గ్రామంలో 9 మంది లబ్ధిదారులకు 3.64 లక్షల రూపాయల, బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో 5 మంది లబ్ధిదారులకు 5.1 లక్షల పరిహారం నేడు పంపిణీ చేస్తున్నామన్నారు.చామనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఒక పేద కుటుంబం ఇండ్లు కాలి పోయిన సంఘటన మంత్రి దృష్టికి రాగా వెంటనే వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మారం మండలంలో 600 మాది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. నంది మేడారం గ్రామంలో లూజ్ విద్యుత్ వైర్లు, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలు , ఇంటి పైన హ్యాంగింగ్ విద్యుత్ తొలగింపు వంటి అభివృద్ధి పనులను 14 లక్షల రూపాయలతో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , ధర్మారం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట లో వైభవంగా పెద్దమ్మతల్లి బోనాల పండుగ



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 30**

కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామంలో గురువారం పలు సంఘుల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు మహిళలు బోనాలతో ఊరేగింపుగా డప్పు చప్పులతో పెద్దమ్మతల్లి ఆలయానికి చేరుకొని బోనాలను , నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతి ఏడు లాగ ఈ ఏడు కూడా వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని పెద్దమ్మ తల్లి కి మొక్కులు చెల్లించుకున్నారు పోత రాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి ,ఇక్కడ పురాతన కాలం నుండి బోనాలు గుడి వద్దకు చేరుకున్న తర్వాత ఎడ్ల బండ్ల విన్యాసాలు అందరినీ ఆకట్టుకుంటాయి ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , వివిధ కుల సంఘాల సభ్యులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ సేన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బానోతు నాగేశ్వరరావు నాయక్ నియామకం.



**మఠంపల్లి, జూన్ 30(తెలంగాణ పత్రిక)**

సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మఠంపల్లి మండలం జామలా తండా గ్రామా నికి చెందిన బానోతు నాగేశ్వ రరావు నాయక్ ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా బానోతు నాగేశ్వరావు నాయక్ మాట్లాడుతూ నా నియమా కానికి సహకరించిన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ చంద్ నాయక్ రాంబాబు నాయకులకు జాతీయ కమిటీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి విషయాన్ని పురస్కరించుకొని నాగేశ్వరావు మాట్లాడుతూ సేవాలాల్ సేన జాతీయ కమిటీ పిలుపానుసారం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని గిరి జనుల సమస్యలపై నిరంతరం పోరాడతానని సంఘ నియమ నిబంధనలకు కట్టుబ డి ఉంటానని తెలియపరచడం జరిగింది.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 30**

విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ మన్మధ రావు,ఏఎస్ఐ ఖాజా నజాముద్దీన్ లను నిశాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ.ఈరోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం,సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాలంగ విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని,పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం వృత్తికే, కాని వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబసభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఎస్ఐ మన్మధ రావు,ఏఎస్ఐ లు ఖాజా నజాముద్దీన్ ను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు, ఆర్ఎస్ఐ రమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# మీడియాపై దాడి పిరికి పందల చర్య

## దాడిని ఖండించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 30**

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాపై దాడి చేయడమంటే పత్రిక స్వేచ్ఛను హరించడమేనని, ఇది హేయమైన చర్య అని జగిత్యాల, బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, దూడ జీవన్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహా న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడినీ వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, జీవన్ లు సోమవారం జగిత్యాలలో మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను ప్రజలకు తెలిసేలా చేసే మీడియా కార్యాలయాలపై దాడి చేయడం క్షమించరానిదన్నారు.తమ కుటుంబాలను వదిలి 24 గంటలు పని చేసే పాత్రికేయులు, కార్యాలయాలపై దాడి చేయడం పిరికి పంద చర్య అని వారు అభివర్ణించారు.మహా న్యూస్ పై దాడి చేసిన ఎంతటి వారైనా ప్రభుత్వం కఠినంగా శిక్షించాల్సిందేననీ కిషన్ రెడ్డి, జీవన్ లు ప్రభుత్వాన్ని కోరారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఇంకా పాత్రికేయులు పిప్పరి శ్రీనివాస్,చింత రోజా, చిత్రసత్యం, కాముని శ్రీనివాస్, తిరుపతి,జవ్వాజి శంకర్,సంతోష్,బోరగల్ల లావణ్య,నక్క సతీష్,రమేష్, మల్లేశం, మహేంద్రనాథ్, తదితరులు మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించారు.

# జూనియర్ డాక్టర్ల స్టైపండు పెంచుతూ జీవో జారీ చూపిన మంత్రి.



సంగారెడ్డి జూన్ 30 (తెలంగాణ పత్రిక)

న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.

జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి లోని మంత్రి నివాసం లో జీవో కాపీని ఆదివారం విడు దల చేశారు. మంత్రి మాట్లాడుతూ పెంచినా స్టఫ్ఫాండ్ ప్రతినెల 10వ తేదీలోపు జమ చేయాలని తెలిపారు. వైద్యుల సంక్షేమానికి నా వంతు కృషి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కృషి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల గురించి కానీ రైతుల గురించి కానీ అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు జూనియర్ డాక్టర్లు సంతోషం వ్యక్తం చేశారు.

# కళా ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య కు ఎమ్మెల్సీ కోదండరాం అభినందనలు



మఠంపల్లి, జూన్ 30(తెలంగాణ పత్రిక)

మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా ఈటా ప్రాంతంలో కళా ప్రదర్శనకు గాను గిన్నిస్ వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసుకున్న డాక్టర్ గుంటి పిచ్చయ్య ను అభినందించిన తెలంగాణ రాష్ట్ర జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక ప్రొఫెసర్ ఎం కోదండరామ్ తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయం నాంపల్లి నందు ఘనంగా సత్కరించారు డాక్టర్ గుంటి పిచ్చయ్య తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్ని శ్రీకాట్ పొందడం మన రాష్ట్రానికి గర్వకారణం అని అభినందించారు. డాక్టర్ గుంటి పిచ్చయ్య సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల కేంద్రమునకు చెందినవారు కావడం మనకు గర్వకారణం అని తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల పలు స్వచ్ఛంద సంస్థలు అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు స్వర శ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు, టాటా హెల్త్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ లుర్ద్ కాకుమాను జ్యోతి పార్వపరిమల ఫౌండేషన్ చైర్పర్సన్ డాక్టర్ పరిమళ పలువురు అభినందనలు తెలియజేశారు.

# కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మండల విశ్వబ్రాహ్మణ సంఘం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 30

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల విశ్వబ్రాహ్మణ (విశ్వబ్రహ్మ ఐక్య) సంఘం సభ్యులు సోమవారం రోజున జిల్లా కలెక్టర్ ను కలిసి మండల కేంద్రంలోని నమాజ్ చెరువు పరిసర ప్రాంతంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం మంజూరు చేసి విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇప్పించాలని వినతిపత్రం అందించారు అనంతరం మండల విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు మాట్లాడుతూ నమాజ్ చెరువు ప్రాంతం పర్యాటక కేంద్రంగా కొనసాగుతున్న విషయాన్ని కలెక్టర్ కు వివరించాం తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అంటూ గుర్తు చేశారు ఈ వినతి పత్రం అందించిన వారిలో మండల అధ్యక్షులు కొలనూరి వేణుగోపాల చారి, ఉపాధ్యక్షులు వెంకయ్య గారి రమేష్, కార్యదర్శి సుంకోజి కృష్ణమాచారి, పాలోజి నరసింహచారి, కోశాధికారి మంగళ హారతులు ఆంజనేయులు, సభ్యులు తాటికొండ దేవేందర్, పూల్లూరి శ్రీనివాస్, తంగళ్ళపల్లి నరేందర్, గడీల శ్రీనివాస్, న్యాలపల్లి లక్ష్మీనారాయణ, రుద్రోజు భాస్కర్, వెగ్యాల శ్రీనివాస్, మాథోజి సత్యనారాయణ, న్యాలపల్లి జనార్ధన్, న్యాలపల్లి ఆంజనేయులు, మంత్రి చంద్రమౌళి, దొమ్మాట సంతోష్ తదితరులు ఉన్నారు


మండల విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ ఐక్య సంఘం



**అక్కన్నపేట్ జూన్ 30 తెలంగాణ పత్రిక.**

ధరావత్ రాజేందర్ అసిస్టెంట్ లైన్మెన్ గారి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది రాజేందర్ ను సాల్వతో సత్కరించి కేక్ కట్ చేయడం జరిగింది అతను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ మీ యొక్క కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల పార్టీ అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి తోపాటు బిజెపి పార్టీ గిరిజన మోర్చా సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్ నాయకులు పిట్టల శ్రీకాంత్ లు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

**కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**

**టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా..**



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 30

నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని (టియు డబ్ల్యూజే హెచ్ 143 ) తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా కోరారు. ఈ మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ పాత్రికేయులు ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం చేరవేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తున్నారన్నారు,అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.పేద,మధ్య తరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు నూటికి నూరు శాతం ఫీజు రాయితీని జర్నలిస్టుల పిల్లలకు కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.అలాగే గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థల వారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారి ఆ విధంగా కాకుండా ఖచ్చితంగా ప్రతి విద్యా సంస్థ వారు అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్ స్పందించారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

# వెల్గటూర్ మండలంలో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి సతీమణి పర్యటన










వెల్గటూర్ జూన్ 30(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్,మహాత్మా జ్యోతిభ పూలే పాఠశాలనను రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమా శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి సందర్శించారు. పాఠశాలలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి మరియు నాయకులతో కలిసి మంత్రి సతీమణి కాంత కుమారి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు పాఠశాలలో సదుపాయాల పట్ల జాప్యం కనబర్చా కూడదని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మోడల్ స్కూల్ పాఠశాలలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి దృష్టికి తీసుకెల్లి సత్వరమే మైదాన ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.హరిత, మహిళల కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుమాల మంజుల, మోడల్ స్కూల్ ఇంచార్జ్ సందీప్ రావు మరియు మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్లు..









పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 30 ( తెలంగాణ పత్రిక )

తమ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముంగటికి తెచ్చిన కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి, భూపతిపూర్ గ్రామాల్లో సోమవారం పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందజేసి ముగ్గులుపోసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. ఆరు గ్యారెంటీల అమలుతోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏ ఇ,జిల్లా లైబ్రరీ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,కాంగ్రెస్ పార్టీ లీడర్లు దానాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు,కాల్లపల్లి జానీ,తీర్మాల్ రావు,వెంకట రమణ రావు,గుజ్జేటి వెంకన్న, ఎర్రం రాజిరెడ్డి, పోచంపల్లి రాజు, రమేష్ బక్కయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి,చిన్నయ్య ఎంపీడీవో, పలువురు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధి గల బాలుడికి చేయూత అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 30)

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ కి చెందిన బామర్.నాగకృష్ణ & ఉమా దంపతుల ఒక్కగానొక్క కుమారుడు అయిన సామ్యూల్ కింగ్(4) అరుదైన సమస్యతో జన్మించాడు.మూత్రం బయటికి వచ్చే రంధ్రం కాకుండా మధ్యలో ఉందని తల్లిదండ్రులు తెలిపారు.తరచూ బాలుడికి జ్వరం వస్తుండడం తో ఖమ్మం లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రి లో వైద్యుడిని సంప్రదిస్తే విషయం బయటపడిందని తల్లిదండ్రులు తెలిపారు.కొన్ని రోజుల తర్వాత చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరీక్షించి మిడ్ ఫినైల్ హైపోస్పాడియాస్ వ్యాధిగా గుర్తించారు.వెయ్యి మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటుందని చిన్న వయసులోనే శాస్త్ర చికిత్స చేయించుకోవాలని వైద్యులు తెలిపారు.దీంతో నిరుపేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక స్థోమత లేకపోయినా వైద్యం చేయించారు.వైద్యులు చేయించిన శాస్త్ర చికిత్స వికటించడం తో సమస్య మొదటికి వచ్చిందని తల్లిదండ్రులు వాపోయారు.మరల హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆస్పత్రికి సంప్రదించగా ఆపరేషన్ చేసేందుకు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తల్లిదండ్రులు తెలిపారు.విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి స్వగృహానికి వెళ్ళి బాలుడిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి హైదరాబాద్ వెళ్ళుటకు తన వంతు సహాయంగా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కందేరబోయిన.వెంకట్ రాములు, అయినాల. ప్రవీణ్,మల్లెల.శ్రీను, పల్లే.లింగయ్య, యాకూబ్,వంశి,వెంకన్న,కళ్లెం.శేష్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయం పెంబట్ల నందు వనమహోత్సవము కార్యక్రమం

**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జూన్ 30**

తెలంగాణదేవాదాయ-ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండల్ పెంబట్ల గ్రామంలో శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయం సోమవారం వనమహోత్సవము కార్యక్రమములో భాగముగా దేవాలయ కోనేరు సర్వే.నెంబర్. 112 నందు 43 వివిధ పూల మొక్కలు 10 గులాబీ పూల మొక్కలు, 8 మందారం పూల మొక్కలు ,8 గన్నేరు పూల మొక్కలు,10 తులసి మొక్కలు ,5 నందివర్ధనం పూల మొక్కలు ,2 కొబ్బరి చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి వి.అనూష, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీ పోరండ్ల శంకరయ్య , అర్చకులు, సిబ్బంది , భక్తులు పాల్గొన్నారు.






వెల్దుర్తి మండల కేంద్రంలో తెల్లవారుజామున రెచ్చిపోయిన దొంగలు

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కన్నం వేయాలని చూశారు

**సైరన్ మోగడంతో విఫలమైన దొంగలు**

**వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 30 (తెలంగాణ పత్రిక):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని తెల్లవారుజామున రెచ్చిపోయిన దొంగలు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు కు ఏకంగా కన్నం వేయాలని చూసారు తెల్లవారుజామున బ్యాంకు గోడలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు కౌంటర్లలో డబ్బుల కోసం వెతికి లాకర్ రూమ్ ని పగలగొట్టడానికి విఫల యత్నం చేయగా అలారం మోగడంతో అక్కడి నుంచి పారిపోయిన దొంగలు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్న డి.ఎస్.పి నరేందర్ గౌడ్, సీఐ రంగా కృష్ణ ఘటన స్థలన్ని పరిశీలించి, నిందితుల కోసం సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసును సవాల్ గా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు




## పాశమైలారం రసాయన పరిశ్రమలో అగ్ని ప్రమాదం - మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 30)**

సంగారెడ్డి జిల్లా, పాశమైలారంలో పారిశ్రామిక వాడాలోని ఒక రసాయన పరిశ్రమలో సోమవారం నాడు సంభవించిన భారీ అగ్ని ప్రమాదం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం, పలువురికి తీవ్ర గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించటంతో పాటు, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు నామ సంతాపాన్ని తెలిపారు. ఇటీవల నెలల వ్యవధిలోనే రాష్ట్రం లో పలు చోట్ల వరుసగా సంభవించిన అగ్ని ప్రమాదాలు ప్రాణ నష్టాలను, ఆస్తి నష్టాలను కలిగించాయని ఇది ఆందోళన కలిగించే విషయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన విధానాలు రూపొందించాలని నామ డిమాండ్ చేశారు.



## అక్కన్నపేట్ జూన్ 30 తెలంగాణ పత్రిక



ఈరోజు భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట్ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారు అక్కన్నపేట్ నుండి పంతులు తండాకు వెళ్లే బీటి రోడ్డు యొక్క వర్షాకాలానికి చాలా హీనంగా గుంతలు కావడం జరిగింది రోడ్డుని పట్టించుకునే నాథుడే లేడు ఈ యొక్క రోడ్డు గిరిజన తండా కు వెళ్లే రోడ్డు కాబట్టి పట్టించుకునే పరిస్థితి లేదు కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును పరిశీలించి సరిచేయాలని చెప్పేసి అధికారులను రామంచ మహేందర్ రెడ్డి కోరడం జరిగింది లేనిపక్షంలో రానున్న రోజుల్లో గిరిజన తండాలను ఏకం చేసి ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డు అధికారులకు సన్మానం

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 30)**

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డు అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు ఎండి. అబ్దుల్ గని, (SI CCRB)
ఎండి. అబ్దుల్ రషీద్ (SI CCRB)
ఆర్. వెంకటరత్నం (SI WPS)
VP. పద్మ కుమార్ (ASI KMM (1T)
R. శ్రీశైలం (HC)
N. రఘునాథయ్య (కానిస్టేబుల్ బోనకల్ ps)
బి.పూర్ణచంద్రరావు (హోంగార్డు)
జి. సత్యవతి (హోంగార్డు) ఈ కార్యక్రమంలో AR ACP సుశీల్ సింగ్ , నర్సయ్య,RI కామరాజు, సురేష్, నాగులుమీరా, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హోంగార్డు అసోసియేషన్ అధ్యక్షుడు బంక శ్రీనివాస్ పాల్గొన్నారు.





## కామ్రేడ్ బిక్షపతి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**బిక్షపతి ఆశయాల సాధనకై యువత పోరాడాలి**

**సిపిఎం మహబూబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**డోర్నకల్ జూన్ 30(తెలంగాణ పత్రిక)**

కామ్రేడ్ బిక్షపతి గారి మరణం పార్టీ ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని బిక్షపతి ఆశయ సాధన కోసం యువత పోరాటం చేయాలని సిపిఎం మహబూబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు జూన్ 30న మరిపెడ మండల ఎల్లంపేట గ్రామంలో లింగంపల్లి బిక్షపతి గారి సంతాప సభ ఎల్లంపేట శాఖ కార్యదర్శి తాడూరి వీరేంకులు అధ్యక్షతన జరిగింది ఈ సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ బిక్షపతి గారు ఎల్లంపేట గ్రామంలో సిపిఎం పార్టీని బలోపేతం చేయుటకు గత 40 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారని ఎన్ని ఆటంకాలు వచ్చినా నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచింతవరకు ఎర్రజెండా విడువలేదని అనేక పోరాటాలు నిర్వహించి కేసులు జైళ్ళకు వెళ్లారని వారి జీవితాన్ని ఆదర్శం తీసుకొని యువత ప్రజా సమస్యలపై పోరాటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు మరిపెడ మండలంలో పార్టీ విస్తరణ కోసం కార్యకర్తలు అనేక మంది సభ్యులను , తయారుచేసి పార్టీ సిద్ధందం పట్ల అవగాహన కలిపించి,వారికి అండదండలిచ్చి మండలంలో భూ పోరాటాలు కూలిపోరాటాలు రైతాంగ సమస్యలు సామాజిక సమస్యలు చేయుటకు సిద్ధాంత పరంగా కార్యకర్తలకు సభ్యులకు నిరంతరం పుస్తక పఠన చేయించడం పత్రికలు చదివించడం క్లాసులకు పంపించడం కార్యకర్తలకు తోడ్పాటు అందించేవాడని శ్రీనివాస్ కొనియాడారు అదే విధంగా తన కుమారుడిని కూడా తను నమ్మిన సిద్ధాంత బాటలో నడిపించడంలో ముందున్నారు చివరికి తన శరీరం కూడా సమాజానికి ఉపయోగపడాలని మెడికల్ కాలేజీకి డొనేట్ చేశారని వారన్నారు సంతాప సభ అనంతరం ఎల్లంపేట గ్రామంలో భారీ అంతిమయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య గునిగంటి రాజన్న సువర్ణపు సోమయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, బొమ్మిన అశోక్ కుమార్ ,మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ ,సిపిఎం సీనియర్ నాయకులు గంటల గోవర్ధన్ రెడ్డి ,రాంపురం మాజీ సర్పంచ్ రాంపల్లి అబ్బయ్య, ఎల్లంపేట మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ ,కాంగ్రెస్ ఎల్లంపేట అధ్యక్షులు గండి వీరభద్రం, మాజీ సర్పంచ్ కొండం దశరథ ,తాళ్లపల్లి రఘు, కాంగ్రెస్ మండల నాయకులు గండి రమేష్, ఆవుల మాణిక్యం, దండే పెద అవిలయ్య, మండల నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్ ,కందాల రమేష్, జిన్న లచ్చయ్య, నందిపాటి వెంకన్న, దుండి వీరన్న ,పాల్వాయి దుర్గయ్య, గ్రామ నాయకులు అల్వాల పురుషోత్తం, చేనబోయిన లాలయ్య, బత్యం శ్రీనివాస్, షర్టు సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి స్థలాల్లో శాశ్వత నివాసం ఉంటున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర నాయకులు**

**నస్పూర్, తెలంగాణ పత్రిక , (మంచిర్యాల జిల్లా స్టాఫర్) , జూన్ 30:**

నస్పూర్ పట్టణంలో సింగరేణి స్థలాల్లో శాశ్వత నివాసం ఉంటున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి శ్రీరాంపూర్ సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వకుండా మోసం చేసింది. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరికి ఇండ్ల పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన ఇప్పటి వరకు పట్టాలు అందించకుండా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పేద ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు అందిచే వరకు బీజేపీ పార్టీ పోరాడుతూనే ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్రం రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, పబ్బతనేని కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, మిట్టపల్లి మొగిలి, పానుగంటి మధు, పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, పొన్నవేణి సదయ్య, కుర్రె చక్రి, సమ్రాజ్ రమేష్, కాదాసు భీమయ్య, కొండ వెంకటేష్, కర్రె లచ్చన్న, అమిరిశెట్టి రాజ్ కుమార్, ఆకుల నరేందర్, శ్రీనివాస్, కర్ణ శ్రీనివాస్, రాగిడి రవి, కొంతం మహేందర్, కట్కూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.





## ఆదర్శప్రాయ మహిళలు అనే అంశంపై అవగాహన సదస్సు.

**ప్రధానోపాధ్యాయురాలు సుశీల బాయ్ -**




**కోదాడ : జూన్ 30 ( తెలంగాణ పత్రిక )**

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడ ఆజాద్ నగర్ లో గల పాఠశాల నందు ఇంట్రాక్షన్ ఆఫ్ గర్ల్స్ స్టూడెంట్స్ విత్ రోల్ మోడల్ ఆదర్శప్రాయ మహిళలు అనే అంశంపై పాఠశాలలో అవగాహన సదస్సు ను ఘనంగా నిర్వహించి. ప్రధానోపాధ్యాయురాలు బి.సుశీల బాయ్ ఆధ్వర్యంలో విద్యార్థులలో చైతన్యం కలిగించేలా కృషి చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు మదర్ థెరిస్సా, ఇందిరా గాంధీ, మలాలా యూసఫ్ జై, పీ.వి. సింధు, సానియా మిర్జా వంటి గొప్ప మహిళా ఆదర్శప్రాయుల జీవితం వారి సాధనలు త్యాగం పట్టుదల సేవా స్పూర్తి గురించి విశ్లేషిస్తూ విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.ఈ సదస్సు ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు సమాజం పట్ల బాధ్యతాయుత దృక్పథం పెంపొందించడానికి దోహద పడతాయని వారు తెలియజేశారు. విద్యార్థులు తమ జీవితంలో లక్ష్యాలను నిర్దేశించుకుని సాధన పట్ల మక్కువ కలిగి ఉండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందానికి, పాల్గొన్న విద్యార్థులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు .

## పసుపు బోర్డును రాజకీయ సభగా మార్చడం సరికాదు సిపిఎం.

**సంగారెడ్డి జూన్ 30 (తెలంగాణ పత్రిక )న్యూస్ ప్రతినిధి.......**

నిజామాబాదులో పసుపు బోర్డు సభను బిజెపి రాజకీయ సభగా మార్చడం సరికాదని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య అన్నారు. సంగారెడ్డి లోని కేవల్ కిషన్ భవన్లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి ముందే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రభుత్వాన్ని విమర్శించడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. పసుపు బోర్డును ఎన్నిసార్లు రాజకీయం చేస్తారని ఇది మూడవసారి ఓపెనింగ్ చేయడం అని వీరయ్య మండిపడ్డారు. అమీషా గారు వచ్చి పసుపు బోర్డు పేరుతో రాజకీయం చేయడం అనేది సరైన పద్ధతి కాదని అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మంత్రి ముందే తుమ్మల నాగేశ్వరావు ఉండగా విమర్శించడం సరికాదని ఆయన తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి గానీ రేవంత్ రెడ్డి. మరియు పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, మరియు రాష్ట్ర మంత్రులు అందరూ స్పందించాలని ఆయన కోరారు.




## రింగ్ రోడ్ శాశ్వత పరిష్కారం..లేనట్టేనా!

**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్30**

మురికి కాల్వగా మారిన తల్లాడ రింగ్ రోడ్డు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేనందున తల్లాడ రింగ్ రోడ్ నందు వర్షపు నీరు డ్రైనేజీ నీరు ఏకమై రోడ్లపై మురికి నీరు ఏరులై తలపిస్తుంది మండలంలో వర్షం కురిసింది అంటే వాహనదారులు నానా ఇక్కట్లు పడుతున్నారు షాపులు మరియు రోడ్డు వెంబడి ఉన్న ఇళ్లలోకి నీరు చేరుకుని వాహనదారులు అవస్థలు పడుతున్నారు ఇలా ఉండగా. రింగులో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితిలో భయాందోళనకు గురవుతున్న వాహనదారులు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ లేనందున నీరు రోడ్లపైకి రావడం జరిగింది దీనిపై పంచాయతీ ఈవో స్పందించి తగు చర్యలు తీసుకోవాలి స్థానికులు కోరుతున్నారు.



# మంచినీరు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు కార్పొరేటర్ రాగం,





**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 30,**

శేరిలింగంపల్లి డివిజన్ లోని కాలనీలల్లో, బస్తీలలో డ్రైనేజీ సమస్యలపై జలమండలి అధికారులు వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కృష్ణ వారి బృందంతో కలిసి ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. పొంగుతున్న డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. అధికారులు, వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. పాపిరెడ్డి నగర్, హెచ్ ఏఎల్ కాలనీ మరియు పలు బస్తీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అందుకు జిఎం కృష్ణ స్పందిస్తూ కార్పొరేటర్ ఆదేశాల మేరకు డివిజన్ లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ అభిషేక్ రెడ్డి, మేనేజర్ సందీప్ రెడ్డి, పాపిరెడ్డి నగర అధ్యక్షులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, హెచ్ఏఎల్ కాలనీ ప్రెసిడెంట్ పరశురామ్, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, కుమార్, సిద్దయ్య, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నరేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం సహకార సంఘం ఎదుట రైతుల నిరసన వాంకిడి

**జూన్ 30 (తెలంగాణపత్రిక )**

వాంకిడి మండల కేంద్రంలో రోజురోజుకీ ఎరువుల కోసం రైతులు ఎన్నో కష్టాలు, పడరాని పాట్లు పడుతున్నారు. మండలంలోని వ్యవసాయ అధికారులు మరియు వ్యాపారస్తులు కుమ్మక్కై ఎరువుల డిమాండ్ ను చూసి కృత్రిమ కొరత సృష్టించి ఎరువులను రైతులకు దక్కకుండా,ప్రైవేట్ వ్యాపారస్తులకు అక్రమంగా తరలించి మార్కెట్లో ఒక ఎరువు బస్తాకు 100 నుంచి 200 వరకు అధిక ధరకు అమ్ముతున్నారని రైతులు వాపోగారు. ఇన్ని అవినీతి అక్రమాలు జరిగిన మండల మరియు జిల్లా వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రజా సంఘాలు, మండలానికి చెందిన వివిధ పార్టీ నాయకులు రైతులతో కలిసి పలుమార్లు రైతు వేదిక మరియు సహకార సంఘం ఎదుట ఎన్నో నిరసనలు కార్యక్రమాలు చేసిన ఇప్పటివరకు మండల మరియు జిల్లా వ్యవసాయ అధికారులు గానీ దీనిపై విచారణ జరపలేదు. ఈ సంవత్సరం పత్తి పంట మరియు ఇతర పంటలకు ఎరువులు వేసే సమయంలో రైతులకు ఎరువులు దొరకడం గగనంగా మారిందని, పత్తి చేన్లకు వెళ్లకుండా ప్రతి రోజు ఎరువుల కోసం మండల కేంద్రంలోని రైతు వేదిక,సహకార సంఘం చుట్టూ తిరగడం అవుతున్నదని , అయినా సరిపడ ఎరువులు లభించడం లేదు అని సహకార సంఘం పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, తమ పట్టా పాస్ బుక్ నకలు జిరాక్స్ తీసుకోవడం లేదని ,రైతులు ఆరోపించారు. వర్షం వస్తున్నా లెక్క చేయకుండా ఉదయం తొమ్మిది గంటల నుండి 11 వరకు ఎరువుల కోసం వరుసలో ఉన్నాం కాని సహకార సంఘం లో పని చేసే సిబ్బంది కార్యాలయంకు సమయానికి రాలేదు . దాంతో రైతులు ఆగ్రహంతో సహకార సంఘం ఎదుట ఎరువుల కోసం నిరసన చేస్తూ శనివారం అర్ధరాత్రి ఐచర్ వ్యాన్ లో అక్రమంగా దొరికిన 107 ఎరువుల బస్తాలు ఏ ఫార్టీలైజర్ వ్యాపారుస్తుడిదో తెలుసుకొని మండల మరియు జిల్లా వ్యవసాయ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వారిని కఠినంగా శిక్షించాలని రైతులు డిమాండ్ చేశారు.

# మందమర్రి రైల్వే స్టేషన్ వద్ద రైలు నుంచి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డ యువకుడు



**మందమర్రి టౌన్ జూన్ 30 (తెలంగాణ పత్రిక)**

మందమర్రి రైల్వే స్టేషన్ వద్ద రైలు నుంచి ప్రమాదవశా త్తు కాలు జారి క్రిందపడిన యువకుడు, యువకుడికి తీవ్ర గాయాలు, యువకుడు కౌటాల్ మండల్, గ్రామం, బోధన్ పెల్లి ,కి చెందినవారు ప్రయాణంలో మందమర్రి రైల్వే స్టేషన్ వద్ద రైలులో భోజనం ముగించుకుని ప్లేట్ శుభ్రపరుస్తున్న క్రమంలో అదుపుతప్పి క్రింద పడిపోవడం జరిగింది, రైల్వే సిబ్బంది 108 సమాచారం పంపించారు , పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,

# సీఎం రిలీఫ్ ఫండ్ 60000 రూపాయల చెక్కు అందజేత.



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 30.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో మాజీ సర్పంచ్ రాచకొండ బచ్చయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంక బుడ్డి శ్రీను ఈరోజు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పాక లింగయ్య కు అందజేసినారు, నాయకులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం లాంటిది అని అన్నారు.

# ప్రజల రాకపోకలను నిలిపేసిన భూ బకాసురులు,

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 30,**

ప్రజల రాకపోకలను నిలిపివేస్తూ నవభారత్ నగర్ కాలనీ కాకతీయ హిల్స్ రోడ్ వెంటనే ప్రారంభించాలి, లేని పక్షంలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించిన .బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈరోజు మాదాపూర్ డివిజన్, నవభారత్ నగర్ కాలనీ ప్రజలు గత 30 నుండి 40 ఏళ్ళుగా ఉపయోగిస్తున్న నవభారత్ నగర్ కాకతీయ హిల్స్ రోడ్ ను ప్రైవేట్ ప్రాపర్టీ అని కొందరు వ్యక్తులు ప్రజల రాకపోకలను నిలిపివేస్తూ రోడ్ ను మూసివేయడంవల్ల ప్రజలను రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయగా, కాలనీ ప్రజలు ,స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత్ నగర్ కాలనీ వాసులు దాదాపు 40 ఏండ్లుగా కాకతీయ హిల్స్ కాలనీ మీదుగా వెళ్లే రోడ్ ను ఉపయోగిస్తున్నారని, మేము గతంలో కాలనీ సమస్యలపై మరియు పాదయాత్ర సమయంలో కూడా అదే రోడ్ ను ఉపయోగిస్తున్నారని , ఇప్పుడు అది ప్రైవేట్ ప్రాపర్టీ అని రాత్రికి రాత్రి ఇరువైపుల రోడ్ ను మూసివేసి మీకు వేరెవైపు నుండి రోడ్ మార్గం చూపిస్తామని నెలలు గడుస్తున్న ప్రత్యామ్నాయ రోడ్ ను ఏర్పాటు చేయకపోగా ఇంతవరకు ఉన్న రోడ్డు ను మూసివేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు, ఆ ప్రైవేట్ ప్రాపర్టీ యజమానితో మాట్లాడడం జరిగిందని, 10 రోజుల్లో కాలనీ వాసులకు రోడ్ సౌకర్యం కల్పించాలని ,లేనిపక్షంలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగిందన్నారు, జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు, ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు తెరిచే పోరాటం చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ,ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాక్రిష్ణ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ, సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి,సుమన్ నాయక్, సెక్రటరీ సత్యనారాయణ, లక్ష్మణ్, వినోద్, గణేష్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, సాయి, స్థానిక కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా పాలనాధికారికి వినతి పత్రం అందించిన ఏఐవైఎఫ్ నాయకులు**

**ఫీజు దోపిడీని అరికట్టాలి - ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్**



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జూన్ 30 :-**

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నాయని అట్టి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఈ రోజు ప్రజా వాణి లోజిల్లా కలెక్టర్ కి అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ నింబంధనాలకు వ్యతిరేకంగా, విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ పాఠశాలల్లో కోన్ని బుక్ స్టాల్స్ తో కుమ్మకై అధిక ధరలను పాఠ్య పుస్తకాలను అమ్ముతున్నారనీ అన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అవసరమయిన స్కూల్ యూనిఫాం, బూట్లు, టై, బెల్ట్ ఇతర స్టేషనరీ ని అధిక సూమురు 10 వేలకు పైన ధరలతో అమ్ముతున్నారనీ అన్నారు. అంతే కాకుండా విద్యహక్కు చట్టంలోని సెక్షల్ 12(1)(సి) ప్రకారం 25% ఉచిత సీట్లను పేద విద్యార్థులకు కేటాయించడం లేదన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేయడం లేదన్నారు. పేరెంట్స్ కమిటీతో చర్చించకుండానే ప్రతి సంవత్సరం ఫీజులను పెంచుతున్నారని అన్నారు. స్కూలు పేరుకు వెనకాల ఇంటర్నేషనల్, ఈటెక్నో, మోడల్ వంటి తోక పేర్లను తగిలించుకొని అమాయక విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి వేలాది రూపాయల పంచుకుంటున్నారని అన్నారు. కావున వెంటనే స్పందించి ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమైక్యగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమలే లకన్, మేకల జితేందర్, ఎండీ రియాజ్, సతీష్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బాలికలు ), బోథ్ పాఠశాలను సందర్శించిన బోథ్ మండల విద్యాశాఖధికారి





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 30 :-**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బాలికలు ), బోథ్ పాఠశాల ను మండల విద్యాశాఖధికారి . మహ్మద్ హుస్సేన్ సార్ సందర్శించడం జరిగింది. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.బడి బాట కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయులు అందరూ తీవ్రంగా కృషి చేసి 50 మంది (చదువు మానేసిన, ఇతర ప్రయివేట్ పాఠశాల విద్యార్థులను ) విద్యార్థులను బడిలో చేర్పించారు. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 147 కు చేరింది. బోథ్ మండలంలోనే అత్యధికంగా విద్యార్థులను చేర్పించడం పట్ల ఉపాధ్యాయ బృందాన్ని మండల విద్యాధికారి అభినందించారు.తరువాత ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాల గ్రౌండ్ మొత్తం బురద మయంగా మారి విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదురు కుంటున్నారని, పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేక అపరిచిత వ్యక్తులు రాత్రి వేళల్లో పాఠశాలలో మద్యం సేవించి బీడీలు, సిగరెట్లు తాగి పాఠశాలను అపరిశుభ్రం చేస్తున్నారని, మూత్ర శాలలు, మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదురుకుంటున్నారని తెలపడం జరిగింది. అలాగే పిచ్చి మొక్కలు, గడ్డీ పాఠశాల చుట్టూ విపరీతంగా పెరగడం వలన పిల్లలు అభద్రత భావానికి లోనై పాఠశాలకు రావడానికి భయపడుతున్నారనీ మండల విద్యాధికారి కి ఉపాధ్యాయులు సమస్యలను వివరించడం జరిగింది.సమస్యలను విన్న మండల విద్యాధికారి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఏంఈఓ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత ఉపాధ్యాయులు సతీష్ కుమార్, అనసూయ, సవిత,నవ్య శ్రీ ఉన్నారు.

# పాత్రికేయురాలు స్వేచ్ఛ అకాల మరణం బాధాకరం.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఐ ఎఫ్ టి యు.మణుగూరు ఏరియా బ్రాంచ్ కమిటీ.**



**మణుగూరు జూన్ 30/ తెలంగాణ పత్రిక న్యూస్.**

ప్రముఖ పాత్రికేయురాలు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్, యాంకర్, తెలంగాణ ఉద్యమ నాయకురాలు స్వేచ్ఛ మృతి పట్ల ఐ ఎఫ్ టి యు మణుగూరు బ్రాంచ్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని ప్రకటించింది. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పి డి ఎస్ యు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ శంకరన్న కుమార్తె స్వేచ్ఛ అకాల మరణం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. స్వేచ్ఛ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించడంతోపాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు , అంగోత్ మంగీలాల్,నల్ల రమేష్, సాధన పల్లి రవి, నాగార్జున, భద్రం, నరసింహారావు, సంజీవ్, వెంకటేశ్వర్లు,రాపర్తి లక్ష్మి, కోడెం రాధా, కృపారాణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఆవుల హల్‌చల్.

**భయంతో పరుగులు పెడుతున్న బాటసారులు, వాహనదారులు.**

**ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా.?**

**వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న ప్రయాణికులు.**



**మణుగూరు జూన్ 30/ తెలంగాణ పత్రిక న్యూస్.**

మణుగూరులో ప్రధాన రహదారిపై రోజురోజుకు ఆవుల సంఖ్య పెరుగుతూ వాహనదారులకు, బాటసారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.హఠాత్తుగా రోడ్డుపైకి వచ్చేస్తున్న ఈ ఆవులు, ట్రాక్టర్ డ్రైవర్ ని కొమ్ములతో కడుపులో పొడవడంతో తీవ్ర రక్తస్రావం జరిగి ఆసుపత్రిపాలై శాస్త్ర చికిత్స తీసుకొని ఇప్పుడిప్పుడే ప్రాణపాయస్థితి నుంచి బయటపడ్డాడు. అలాగే రోజు ఆవుల మంద వల్ల చిన్నపాటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వర్షాకాలం నేపథ్యంలో రోడ్లు తడిసిపోవడం, వాహనాల బ్రేకింగ్ సమయానికి పనిచేయకపోవడం వంటివి గమనిస్తే... ఇవి మరింత ప్రమాదాలకు దారి తీసే అవకాశం లేకపోలేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆవులకు యజమానులు ఎక్కడున్నారు? పశువులను రోడ్డు మీద వదిలేసి బాధ్యత లేకుండా వ్యవహరిస్తుండటం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దారిన వెళ్లే ఒక వాహనదారుడు మాటల్లో మేము రోజూ పనికి వెళ్తున్న సమయంలో అడ్డుగా ఉన్న ఆవులను దాటి వెళ్ళడం చాలా ప్రమాదకరంగా ఉంది. కొన్నిసార్లు మోటార్ సైకిళ్లను నిలిపేసి వెళ్తుంటాం, ఇదే సమయంలో వెనుక నుండి వేరే వాహనాలు వచ్చి డీకొట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి, అంటూ పలువురు వాహనదారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.వెంటనే మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ విభాగం చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డుపై పశువుల సంచారాన్ని నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటి యజమానులపై జరిమానాలు విధించాలని వారు కోరుతున్నారు.అధికారులు స్పందించకపోతే, రాబోయే రోజుల్లో పెద్ద ప్రమాదాలు తప్పవంటున్నారు స్థానికులు.

# మండలంలో పోలీస్ స్టేషన్ కోసం ఎస్పీ కి వినతి



బోథ్, జూన్ 30,తెలంగాణ పత్రిక సోనాల మండల కేంద్రనికి చెందిన కాంగ్రెస్ నాయకులు నూతనంగా ఏర్పడిన సోనాల మండలానికి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రము ను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ కు సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ విన్నపాన్ని ఎస్పీ సానుకూలంగా స్పందించి నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. సోనాల పరిధిలో సివిల్ క్రైమ్ కేసెస్ ఎక్కువగా నమోదు కావడం మహారాష్ట్ర సరిహద్దులో ఉండడం వల్ల గుర్తు తెలియని వ్యక్తుల వల్ల ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడు తున్నాయని, వీటన్నిటిని నివారించుటకు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అవసరం ఉన్నదని తెలిపామన్నారు. దీంతో తప్పకుండా సహకరిస్తానని ఎస్ పి తెలియజేయగా,సోనాల మండల ప్రజలు ఎస్పి కి ధన్యవాదములు తెలుపుతున్నామనిన్నారు.

# పేకాటరాయుళ్ల భరతం పట్టిన శంషాబాద్ పోలీసులు.



శంషాబాద్ ప్రతినిధి, జూన్ 30, తెలంగాణ పత్రిక.. కొంతమంది వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతూ బెట్టింగ్ లు పెడుతూ జూదం ఆడుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు శంషాబాద్ రూరల్ పోలీసులు అక్కడికి చేరుకొని పేకాట రాయుళ్ల భరతం పట్టారు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలంలోని ఊట్పల్లి గ్రామ పరిధిలో ఉన్న సదరన్ వెంచర్ లో కాలి ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు (మూడు ముక్కలాట) పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం రాగా పోలీసులు అక్కడికి చేరుకొని పేకాట ఆడుతున్న 13 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 65,890 రూపాయలను,12 బైకులను వారి ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి




**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 30సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో,కోరుట్ల ఆర్డీఓ,మెట్పల్లి ఆర్డీవో వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న ఇద్దరు రౌడీషీటర్లు,ఓ మైనర్ బాలుడి అరెస్టు..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్30 తెలంగాణ పత్రిక : రోడ్డుపై ఒంటరిగా ఉన్నవారి నుంచి సెల్ ఫోన్ స్నాచింగ్ కుపాల్పడుతున్న ఇద్దరు రౌడీషీటర్లు ఒక మైనర్ బాలుడును అరెస్టు చేసిన సంఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గోపాలపురం ఏసిపి పి.సుబ్బయ్య ఆదివారం మీడియాకు వివరాలు వెల్లడించారు.చిలకలగూడకు చెందిన మదన రవితేజ ఎలియాస్ బన్నీ (21), బల్ల నాగ చెన్న కేశవరావు(21) రౌడీ షర్టు. చిలకలగూడ ప్రాం తంలో వివిధ నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లి తిరిగి వచ్చాక కూడా వీరి ప్రవర్తనలో మార్పు లేకపో వడంతో చిలుకలు కూడా పోలీసులు ఇద్దరిపై రౌడీ షీట్ నమోదు చేశారు. సులువుగా డబ్బులు సంపా దించాలని వీరిద్దరూ మెట్టు గూడకు చెందిన మరో 15 ఏళ్ల బాలుడిని కలుపుకొని ముగ్గురు ఒక ముఠాగా ఏర్పడి మొబైల్ స్నాచింగ్ కు పాల్ప డుతున్నారు. ఇదే క్రమంలో ఈ నెల 28న సాయంత్రం దుర్గారావు అనే క్యాబ్ డ్రైవర్ సికింద్రాబాద్ నుంచి ఇంటికి వెళ్లేందుకు ఉబర్ రైడర్ కోసం వేచి ఉండగా అదే సమయంలో అక్కడికి వచ్చిన ఈ ముగ్గురు అతని బెదిరించి సెల్ ఫోన్ లాక్కొని ఉడాయించారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని గోపాలపురం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా ఆ ప్రాంతంలో ఉన్న దాదాపు 50 సీసీ కెమెరాలు పరిశీలించారు.ఆదివారం చిలకలగూడ చౌరస్తాలో వాహనాలు తనికి చేస్తుండగా ఓ బైక్ పై అనుమానాస్పదంగా వెళుతున్న వారిని నిలువరించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు విచారించగా ఈనెల 28న సెల్ ఫోన్ స్నాచింగ్ కు పాల్పడినట్లు అంగీకరించారు.ఈ సెల్ ఫోన్ తో పాటు బల్ల నాగ చెన్న కేశవరావు పక్కింట్లో చోరీకి పాల్పడి ఆ ఇంట్లో ఉన్న రెండు మొబైల్స్ ,రెండు వేలు, రెండు స్మార్ట్ వాచ్ లను దొంగిలించినట్లు అంగీకరించారు.వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు,వాలెట్లు స్మార్ట్ వాచి లతో పాటు ఒక బైకును స్వా ధీనం చేసుకున్నారు.రవితేజ,చెన్న కేశవ రావులను రిమాండ్ కు తరలించిన పోలీసులు, మైనర్ బాలుడిని జువెనైల్ హోమ్ కు తరలించారు. రవితేజ గతంలో సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి నీ బెదిరించి అతని చావుకు కారణం కేసులో జైలుకు వెళ్ళాడు. వల్ల నాగ చెన్న కేశవరావు ఉస్మానియా యూని వర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో అటెంప్ట్ మర్డర్ కేసులో జైలుకు వెళ్లగా ఆ కేసులో అతనికి నెల రోజుల పాటు శిక్ష పడింది.




జైలు నుంచి విడుదలయ్యాక ఇద్దరు కలిసి మరో మైనర్ బాలుని కలు పు కొని ముఠా గా ఏర్పడి మొబైల్స్ స్నాచింగ్ లకు పాల్పడుతున్నారని ఏసిపి సుబ్బయ్య తెలిపారు. కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వారిపట్ల అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏసిపి తెలిపారు. ఈ సమావేశంలో గోపాలపురం ఇన్స్పెక్టర్ ఎం.మధు కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి

**- ప్రత్యేకంగా సిబ్బందికి ప్రజా ఫిర్యాదులపై ఆదేశాలు.**

**- సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహణ**

**- 73 ఫిర్యాదులు జిల్లా ఎస్పీకి నేరుగా సమర్పించిన జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు.**

**- ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశాలిచ్చి సమస్యలపై పరిష్కరించాలని దిశ నిర్దేశం.**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జూన్ 30 :-సోమవారం



పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థ పై వారికి నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 73 ఫిర్యాదులు పోలీసు ముఖ్య కార్యాలయానికి విచ్చేసి ప్రజలు అందించబడిన వెసులుబాటును వినియోగించుకున్నారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీని నేరుగా సంప్రదించలేని వారు 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని లేదా ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. పోలీసు ముఖ్య అధికారిని సంప్రదించి ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 30 (తెలంగాణ పత్రికప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 86 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు.సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారరు.అందులో రెవిన్యూ శాఖ 54,జిల్లా పంచాయతీ శాఖ 8, జిల్లా వ్యవసాయ శాఖ 4, ఈ ఈ ఇరిగేషన్ 3, జిల్లా



సంక్షేమ శాఖ 3, హౌసింగ్ 2, కోపరేటివ్ 2, విద్యాశాఖ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 2, ఎస్సీ కార్పొరేషన్ 2, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,ఎస్సీ సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ,ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ శాఖ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే



పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడులకు ధీటుగా సర్కార్ బడులు నిలవాలి...



**- ఉపాధ్యాయులు బోధనా సామర్థ్యం పెంచుకోవాలి**

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ టౌన్, జూన్ 30(తెలంగాణ పత్రిక)ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులు నిలవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న ప్రహరీగోడ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు వేగవంతమైన చర్యలు చేపట్టిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. సౌకర్యాల కల్పనతోనే సరిపోదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెరిగితేనో ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ఎదగగలుగుతామని ఆయన పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు పెంచడమే కాకుండా విద్యార్థుల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలను వారి తలరాతలను మార్చగలిగే శక్తి సామర్థ్యాలు గురువులకు ఉందని తాను గట్టిగా నమ్ముతున్నానని చెప్పారు. అదే విధంగా ఉపాధ్యాయులు కూడా వారి బోధనా సామర్థ్యాలు పెంచుకుంటూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాన్ని బోధించడానికి ముందుగానే ఎంత మంది ఉపాధ్యాయులు పాఠం చదవి నోట్స్ తయారుచేసుకుంటున్నారో పంతుళ్లు ఆత్మపరిశీలన



చేసుకోవాలన్నారు. అలాగే తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు చెందిన ఉపాధ్యాయులు కూడా వారి భాషల్లో పరిజ్ఞానాన్నిపెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కవ్వంపల్లి పేర్కొన్నారు. ప్రతి గురువు పాఠాలు చెప్పేందుకు అవసరమైన నోట్స్ తయారు చేసుకున్నారా లేదా, ఆంగ్ల ఉపాధ్యాయులు విధిగా ఆంగ్ల వార్తాపత్రికలుచదువుతున్నారా లేదా,తెలుగు ఉపాధ్యాయులు కాంపోజిషన్స్ రాస్తున్నారా లేదా, గణిత ఉపాధ్యాయులు గణితం, అబాకస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్ వంటి అంశాల్లో దృష్టి సారిస్తున్నారా లేదా ఒకసారి పరిశీలన చేసుకుని ఆ దిశగా దృష్టి సారించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. సులువుగా అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించే ఉపాధ్యాయులకు విద్యార్థులు అభిమానులుగా మారిపోతారని, విద్యార్థుల ఫాలోయింగే ఉపాధ్యాయుల సమర్థతకు నిదర్శనమని కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నెపోలియన్ బోనపార్టీ, బెనిటో ముస్సోలిని, అడాల్ఫ్ హిట్లర్ , ఇల్విచ్ ఉల్యనోవ్ వ్లాదిమిర్ లెనిన్ ల గురించి ప్రపంచ యుద్ధాలు గురించి ఎమ్మెల్యే కవ్వంపల్లి సోదాహరణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి,బి.మహేందర్, బుర్ర శ్రీధర్, మడుపు ప్రేమ్ కుమార్, వెంకటేష్, మీస సత్యనారాయణ, మాడ తిరుపతిరెడ్డి, మాతంగి సహదేవ్, సునిల్, వంగల మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శనంతోపాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన బోర్నపల్లి గ్రామ ప్రజలు



జగిత్యాల(తెలంగాణ పత్రిక) జూన్ 30బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామ ప్రజల దశాబ్దాల కల సాకారం.17 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు.నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు.శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ బోర్నపల్లి జగన్నాథ్ పూర్ వంతెన అతి ముఖ్యమైనది.బోర్నపల్లి జగన్నాథ్ పూర్ వంతెన కోసం ముఖ్యమంత్రి,కేంద్ర మంత్రులను కలవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేయటం జరిగింది.70 కోట్ల తో బోర్నపల్లి బెల్లాల వంతెన నిర్మాణం.4 కోట్ల తో జగన్నాద్ పూర్ లో చెక్ డ్యాం నిర్మాణం తో 1000 ఎకరాలు పంట సాగు.జగన్నాథ్ పూర్ లో పాఠశాల అభివృద్ధి కి పూర్తిగా కృషి చేస్తా,275 ఆర్టికల్ భాగంగా గిరిజన ఆదివాసి లకు నిధులు మంజూరు కోసం కృషి చేస్తున్నా.జగన్నాథ్ పూర్ గ్రామంలో అసైన్డ్ ల్యాండ్ కు పట్టాల విషయంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు.నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఉచితంగా విద్యా



బోథ్, జూన్ 30,తెలంగాణ పత్రికబోథ్ మండల కేంద్రానికి చెందిన ఎన్నాం నవీన్ ఫొటోగ్రాఫర్స్ మృతి చెందడంతో ఆయన కుమారుడు రియాన్స్ విద్యాబ్యాసం కోసం నాగభూషషన్ మెమోరియల్ హై స్కూల్ యాజమాన్యం కరెస్పాండెంట్ కిషోర్ గొప్ప మనసుతో విద్యని ఉచితంగా అందించడానికి ముందుకొచ్చారు.పిల్లవాడికి ఎల్ కె జి నుండి పదవ తరగతి వరకు ఉచితంగా విద్యని అందించడానికి బాధత్య వహించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు మరకంటి మహేష్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపాక విజయ్, ఆదిలాబాద్ జిల్లా ఫొటోగ్రపీ ప్రెసిడెంట్ దొడ అశోక్,జిల్లా కమిటీ సభ్యులు బోథ్ మండల ఫొటోగ్రపీ గౌరవ అధ్యక్షులు జూకంటి సదాశివ్ బోథ్ సోనాల అధ్యక్షులు బుస లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి ముక్కాల రాజేశ్వర్ కోశాధికారి కాడేరుగుల గణేష్ ఉపాధ్యక్షులు రంజిత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నాగభూషషన్ మెమోరియల్ హై స్కూల్ కిషోర్ దంపతులకు ఘనంగా సన్మానించి,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెండు నిండు ప్రాణాలను బలి తీసుకున్న అతివేగం



**- మంబోజి పల్లి శివారులోని ఎన్ఎస్ఎఫ్ వద్ద జరిగిన ఘోరమైన ఘటన**

**- ఘటన స్థలాన్ని పరిశీలించిన మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి**

కొల్చారం, జూన్ 30, తెలంగాణ పత్రిక/మెదక్ మండలం మమ్మల్ని పల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మంబోజి పల్లి గ్రామ శివారులో ని నిజం షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఆర్టీసీ బస్సు, ఆటో ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు కొల్చారం మండలం పోతన్ శెట్టిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ (26), కౌడిపల్లి కి చెందిన నరేష్ (25)లు ఆటోలో మెదక్ వస్తున్నారు. ఆటో నడుపుతున్న శ్రీకాంత్ ఎన్ ఎస్ ఎఫ్ ముందుగా వెళ్తున్న బైకును ఓవర్ టేక్ చేసేందుకు అటు వేగం పెంచి నడిపాడు కానీ ముందుగా వస్తున్న ఆర్టిసి బస్సును చూడకపోవడంతో దాన్ని ఢీకొట్టాడు రెండు వాహనాలు వేగంగ ఉండడంతో ఆటో బస్సును ఢీ కొట్టి నుజ్జు నుజ్జు అయింది. అందులో ఉన్న శ్రీకాంత్ నరేష్ లు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను మెదక్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

# కుంటిపడిన అభివృద్ధి పనులపై మండిపడ్డ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**- కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు ఫిర్యాదు**



కరీంనగర్ టౌన్,జూన్30(తెలంగాణ పత్రిక) రాష్ర్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డాకా ఎక్కడా అభివృద్ధి పనులు జరిగిన దాఖలాలు లేదన్నారు. ఎక్కడిక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయని అన్నారు. పెండిరగ్‌లో 65 అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 18 నెలలగా పనులు జరగడం లేదన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఆరో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ చాంబర్లో కలిసి నగరపాలక సంస్థ పరిధిలో పెండిరగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై మాజీ కార్పొరేటర్లతో కలసి కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వినతి పత్రం సమర్పించారు? అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎక్కడ లేని విధంగా తీగల వంతెన వద్ద వెలుగులు దివ్వెలు కనిపించేది. ప్రస్తుతం అక్కడ కాకుండా మరెక్కడా ఒక్క బుగ్గ వెలగడం లేదన్నారు. పలు హైలాండ్స్‌లో అంధాకారంగా మారిందన్నారు. కరీంనగర్‌లో తాగునీరు అందని పరిస్థితి ఏర్పడిరదన్నారు. మున్సిపాలిలో అస్థవ్యస్థంగా మారిందన్నారు.కరీంనగర్ నగర ప్రజలను 24 గంటల పాటు మున్సిపల్ నల్లాల ద్వారా నీరు అందివచాలని డిమాండ్ చేశారు.కరీంనగర్‌లో టిఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో మట్టి రోడ్డు లేకుండా అభివృద్ధి చేశామన్నారు.కేసీఆర్ పాలనలో కరీంనగర్ ముందున్నడూ లేని విధంగా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి జరిగిందన్నారు.అందమైన నగరంగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికికే దక్కిందన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో అభివృద్ధి మరింత వెనక్కు వెల్లిందన్నారు.ఇక మాకు పోరాటం కొత్త కాదు లేని పక్షంలో బీఆర్ఎస్ అధ్వర్యంలో ఉద్యమం తప్పదన్నారు.కరీంనగర్‌లో గత కొంత కాలంగా డంపింగ్ యార్డు సమస్యతో ఇబ్బందులకుగురవుతున్నారని ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం గ్రామ ఎంఆర్పిఎస్ నూతన కమిటీ ఎన్నిక





(తెలంగాణ పత్రిక)జూన్ 30 గరిడేపల్లి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలనుసారం ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జులై 7 ఎం.ఆర్.పి.ఎస్ 31వ వసంతం లోపు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లా, మండల,ప్రతి గ్రామ కమిటీల ఏర్పాటు చేసి, గద్దెలను (దిమ్మె )ఏర్పాటు మరియు జాతి రాజ్యాధికారం వైపు పోరాడే కొరకై అడుగులు వేయాలని పిలుపునివ్వడం జరిగింది.అట్టి కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా 30-06-2025 న సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో రామచంద్రపురం గ్రామ కమిటీని సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ గారి సూచనలతో, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మరియు గరిడేపల్లి మండల ఇంచార్జ్ చింత వినయ్ బాబు మాదిగ గారి సూచనలతో, ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న మాదిగ గారు,కొత్తపల్లి రవి మాదిగ గారి ఇన్చార్జిల బాధ్యతలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రామచంద్రపురం గ్రామ ఎం.ఆర్.పి.ఎస్ నూతన కమిటీ అధ్యక్షునిగా పోలే ప్రేమ్ మాదిగ ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా మేదర రాంబాబు, పోలే శ్రీకాంత్ , ప్రధాన కార్యదర్శిగా చిన్నపంగ నగేష్, బరిగెల వీరబాబు,సహాయ కార్యదర్శి మాతంగి అంజిబాబు, కోశాధికారి చిన్నపంగ సుధాకర్%o%%బిక్షం , సోషల్ మీడియా పోలే పవన్, కోఆర్డినేటర్ మేదరి రామకృష్ణ,పోలే రామకృష్ణ , గౌరవ అధ్యక్షులుగా చిన్నపంగా సైదులు, పోలే కాంతయ్య, గౌరవ సలహాదారులుగా పోలే కృష్ణ, పోలే వెంకటేశ్వర్లు (చైర్మన్), పోలే శ్రీను,పోలే వెంకన్నలను ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా చిన్నపంగు నగేష్,పల్లెపంగు వెంకటేష్, బరిగల సైదులు, పోలే శ్రీహరి,పోలే పవన్ తేజ్, బచ్చలకూరి రామకృష్ణ, కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో గరిడేపల్లి గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, ఆలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్ పాల్గొన్నారు, మరియు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మేధావులు,యువకులు, మహిళలు,విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకే కేటాయించాలి

**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 30, (తెలంగాణ పత్రిక ):బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకే అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించి..ఎన్నికల తర్వాత బిజెపి శాసనసభ పక్ష నేతగా అగ్రకులాలకు చెందిన వ్యక్తికి అవకాశం కల్పించిందన్నారు. ఇప్పటి వరకు కూడా అగ్రకుల సామాజిక వర్గం వారికే రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలను అప్పజెప్పిందన్నారు. ఇప్పటికైనా బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలకు అవకాశం కల్పించి..భవిష్యత్తులో తాము అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామనే సంకేతం బీసీలకు ఇవ్వాలని మహేందర్ గౌడ్ కోరారు. తెలంగాణలో బీసీల కులగణన జరగడం..కాంగ్రెస్ పార్టీ కూడా ఆ పార్టీ అధ్యక్షునిగా బీసీలకే అవకాశం కల్పించడం..ఎమ్మెల్సీలుగా, మంత్రులుగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బీసీలలో రాజకీయ చైతన్యం రోజురోజుకు గ్రామీణ స్థాయి వరకు పెరిగిన విషయాన్ని బిజెపి అధిష్టానం పెద్దలు ఆలోచించి..రాజకీయ, సామాజిక సమీకరణలను దృష్టిలో ఉంచుకొని బిజెపిలోని బీసీ భావజాలం ఉన్న వ్యక్తికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశం కల్పించాలని వేముల మహేందర్ గౌడ్ బిజెపి అధిష్టానాన్ని కోరారు.

# ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుంది

**- సిపిఐ జిల్లా కార్యదర్శి కురిమి రాజ్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్, 30( తెలంగాణ పత్రిక): మొగుళ్ళపల్లి మండలం సిపిఐ మహాసభ గులాం నబి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందని వారన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు సుదీర్ఘమైనటువంటి చరిత్ర కలిగినటువంటి పార్టీ ఆర్థిక సమానత్వం కోసం ఒక మనిషిని ఒక మనిషి దోపిడీ చేయాలని సమ సమాజం స్థాపన కోసం సిపిఐ పార్టీ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని వారన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతం కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తూ సిపిఐ పార్టీ ముందు సాగుతుందని వారన్నారు ఈ 100 సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ చేసిన త్యాగాలు ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలను చైతన్యవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేకాల మీద ప్రజలను సమీకరణ చేసి పోరాటాలు చేస్తామని వారన్నారు ఈ భారతదేశంలో అసమానతలు పోవాలంటే దోపిడి పోవాలంటే మన అసమానతలు లేని వ్యవస్థ రావాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని వారన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో పేదవాళ్లకు 10 లక్షల ఎకరాలు పంచిన ఘన చరిత్ర ఉందని వారన్నారు కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల సరుకుల అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని వారన్నారు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఈ దేశంలో ఉన్న సంపదను కట్టబెట్టి చెందకు ప్రయత్నాలు కొనసాగిస్తుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పరమండ్ల రాజయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను బేశరథులు అమలలు చేయాలని భూభారతిలో గిరిజనులు పెట్టుకున్నటువంటి దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి తాతల తండ్రులను దగ్గర నుండి భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారికి బేషరతుగా పట్టాలివ్వాలని వారన్నారు స్థానిక ఫ్యాక్టరీలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి పట్టణ కార్యదర్శి సుతుకు ప్రవీణ్ డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు పసరగో%శీ%డా మహేందర్ బీసీ సంఘం నాయకులు జమలాపురం రమేష్ లకం సమ్మయ్య,నేరెళ్ల కుమార్ స్వామి, వరికోలు చంద్రమౌళి కుడారి సమ్మయ్య కుక్కమూడి రాములు రేళ్ళ సంపత్ కుమార్ 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జీ సభ్యులకు బీమాతో ఆర్థిక భరోసా...

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- 37 మందికి రూ.38 లక్షల లోన్ బీమా చెక్కులు,**

**- ఇద్దరికి ప్రమాద బీమా రూ. 20 లక్షలు పంపిణీ**

ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 30 తెలంగాణ పత్రికస్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం బీమా కల్పిస్తూ ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలకు బీమా, సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ముస్తాబాద్ మండలంలో 14 మందికి రూ. 14,96,457, తంగళ్ళపల్లి మండలంలో ఒకరికి రూ. 30 వేలు, గంభీరావుపేట మండలంలో 8 మందికి రూ.7,66,925, వీర్నపల్లి మండలంలో ఇద్దరికి రూ.2,67,434, ఎల్లారెడ్డిపేట మండలంలో 12 మందికి రూ.13,04,133 మొత్తం రూ. 38, 64,949 విలువైన చెక్కులు ఆయా స్వయం సహాయక సంఘాల బాధ్యులకు అందజేశారు. ఇద్దరికి ప్రమాద బీమా పంపిణీముస్తాబాద్ మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు సభ్యులు ప్రమాదవశాత్తూ మరణించగా, వారికి నామిని లకు రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల విలువైన చెక్కులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడ్డరోడ్లతో ప్రయాణికుల ఇబ్బందులు..!



**- రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలి.**
**- రామంచ మహేందర్ రెడ్డి, అక్కన్నపేట బిజెపి మండల అధ్యక్షులు**

అక్కన్నపేట, జూన్ 30 (తెలంగాణ పత్రిక)గుంతలు పడ్డ రోడ్లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని వెంటనే మరమ్మత్తులు చేయించాలని అక్కన్న పేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి కోరారు. అక్కన్నపేట్ నుండి పంతులు తండాకు వెళ్లే బీటి రోడ్డు యొక్క వర్షాకాలానికి గుంతలు ఎర్పడి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిందని అన్నారు. రోడ్డుని ఏ అధికారులు పట్టించుకోవడంలేదని, గిరిజన తండా కు వెళ్లే రోడ్డు ను వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరారు.లేనిపక్షంలో రానున్న రోజుల్లో గిరిజన తండాలను ఏకం చేసి ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# తాగునీటి కోసం గిరిజనులతండ్లాట..!



**- ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన మహిళలు.**

అక్కన్నపేట, జూన్ 30 (తెలంగాణ పత్రిక)తాగునీటి కోసం గిరిజన తండాలో మహిళలు రోడ్డుకెక్కి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు అక్కన్న పేట మండలంలోని పంతులు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని తారాచంద్ తండా ప్రజలు తాగునీటికి గోసపడుతున్నారని అక్కన్నపేట బిజేపి గిరిజన మోర్చా అధ్యక్షుడు రైనా నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు.అక్కన్నపేట మండలం పంతులు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని తారాచంద్ తండాలో గత వారం రోజుల నుంచి తాగడానికి వంట కోసం వ్యక్తిగత అవసరాల కోసం నిళ్లు లేక ఇబ్బందులు పెడుతున్నారని, ఖాళీ బిందెళతో నిరసన చేపట్టారు అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని బోరు బావి రిపేరు చేయకుండా తండాను నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయ్యారు ఓట్ల కోసం మాత్రమే వచ్చే నాయకులు తప్ప మా తండాను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని అక్కన్నపెట బిజేపి గిరిజన మోర్చా అధ్యక్షుడు రైనా నాయక్ అన్నారు వెంటనే సంబధిత అధికారులు స్పందించి తండాకు నీటి సౌకర్యం కల్పించాలని రైనా నాయక్ కోరారు.

# బోత్ సోనాల మండలాలలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.





బోథ్, జూన్ 30,తెలంగాణ పత్రిక బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 09 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం మండలంలోని కంగుట్ట గ్రామానికి చెందిన తుమ్మజి శ్రీనివాస్ కి రూ. 22,500/- కంటేగావ్ గ్రామానికి చెందిన నైతం కేశవ్ రావ్ కి రూ. 11,000/-, నరాయణపూర్ గ్రామానికి చెందిన గోడం సంధ్య కి రూ. 12,000/- ల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అలాగే సోనాల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116/- చొప్పున చెక్కులను అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పేదింటి బిడ్డకు మేన మామలా ఆలోచించి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ప్రవేశపెట్టారని,కేసీఆర్ లా ఒక విజన్ ఉన్న నాయకుడు ఉంటే ఇలాంటి పథకాలు సాధ్యమని ఎవరు అడగకపోయిన పేదింటి బిడ్డ పెళ్లి గురించి ఆలోచించి పథకాన్ని ప్రారంభించారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ స్వామి మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ తొ పాటు మండల పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సైకో పాలన నడుస్తుంది...

**- వనమా వెంకటేశ్వరరావు,రాఘవ అరెస్టులతో పాల్వంచను దిగ్బంధించిన కార్యకర్తలు.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 30 (తెలంగాణ పత్రిక ).భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ:-సీతారామ ప్రాజెక్టు సాగు నీళ్ళను కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అందించాలనే డిమాండ్ తో కొత్త గూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలతో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నేతృత్వంలో తలపెట్టిన ఛలో పూసుగూడెం కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీస్ లు. పూసగూడెం వెళ్లేందుకు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు నేతృత్వంలో వందలాది మంది కార్యకర్తలు వెళ్తుండగా ఆ కార్యక్రమం చేయడానికి అనుమతులు లేవని భారీగా తరలి వెళ్తున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, రాఘవేంద్రరావులు మాట్లాడుతూ 70% పనులు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనే పూర్తి చేయడం జరిగిందని,మిగిలిన పనులు కూడా పూర్తి చేయడం చేతకాదా? అని ప్రశ్నించారు.పూర్తి చేయడం



చేతకాకపోతే రాజీనామా చెయ్యండని డిమాండ్ చేశారు ప్రజలను గాలికి వదిలేసి దోచుకునే పనిలోనే కాంగ్రెస్ వారు ఉన్నారని విమర్శించారు. ముగ్గురు మంత్రులు ఉన్న భద్రాద్రి జిల్లాకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.రైతుల తరుపున మాట్లాడితే అక్రమ అరెస్టులు? చేస్తారా అంటూ నిలదీశారు. బి ఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉంటే కాంగ్రెస్ పరిపాలనలో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం



చేశారుఅరెస్టులకు భయపడే పార్టీ కాదని,ప్రజల తరుపున నిలబడుతామని పేర్కొన్నారు.వెంటనే భద్రాద్రి జిల్లాకు నీళ్ల ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలుత పోలీసులు అరెస్టు చేయడం నిరసిస్తూ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బి ఆర్ ఎస్ జిందాబాద్, మాజీ మంత్రి వనమా నాయకత్వం వర్ధిల్లాలి, రాఘవేంద్రరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడం జరిగింది.

# ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో పదవికి వన్నె తేవాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 30 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లాప్రభుత్వ ఉద్యోగులు తమ విధులు నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ, పదవికి వన్నె తేవాలి అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్,కాలసాని సురేందర్ రెడ్డి, సోమవారం పదవీ విరమణ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో,కొత్వాల, మాట్లాడుతూ ఉద్యోగులు నిత్యం ప్రజలకు అందుబాటులో వారికి ఏ అవసరం వచ్చినా మేమున్నామంటూ దైర్యం నిలపాలని అన్నారు. నిబద్ధతతో పని చేసిన ఉద్యోగులకు ప్రజల్లో ప్రజాదరణ లభిస్తుందని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి, ని సొసైటీ పాలకవర్గం సభ్యులు, సిబ్బంది సహకారబ్యాంక్ ఉద్యోగులు స్నేహితులు, రైతులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో,సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి



కనకేష్, సహకార బ్యాంక్ మేనేజర్ ఏ. స్వప్న, సూపర్ వైజర్ వనమా సురేష్, సొసైటీ డైరెక్టర్ లు బుడగం రాంమోహన్ రావు, కనగాల నారాయణ, చౌగాని పాపా రావు, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూదన్ రావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, సొసైటీ సి. ఈ. ఒ, జి. లక్ష్మి నారాయణ, లక్ష్మి



శోభా రాణి, బ్యాంక్ సిబ్బంది సరస్వతి, రాధ, వెంకటేశ్వర్లు, మిత్రులు మిట్టపల్లి మురళి, మీడతనపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధిస్తాం...

**- బహుజన సంఘాలు ఐక్యవేదిక.**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 30 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం ( ) భారత రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా ప్రస్తుత రాజకీయాలు జరుగుతున్నాయని భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో స్థానిక కొత్తగూడెం క్లబ్ లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని తాండ్ర వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాస్, చదలవాడ సూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులతో పాటు పలు సంఘాలు నాయకులు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో దశాబ్దంపైగా పాలకుల పరిపాలన పరిశీలిస్తే సమైఖ్యాంధ్రాలో బీసీలకు జరిగిన అన్యాయమే మళ్లీ పునరావృతం అవుతోందన్నారు. తెలంగాణలో మళ్లీ సంపన్న వర్గాలే రాజ్యమేలుతున్నాయని బడుగు, బలహీన వర్గాలను యాచించే స్థాయికి పరిమితం చేశారన్నారు. 78 ఏళ్ల స్వతంత్ర్య భారత వనితకు ఇదే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, సంక్షేమ పథకాలను ఎరవేస్తున్నారని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో దామాషా వాటా దక్కకుండా కుట్రలు చేస్తూ బీసీలను పేదరికంలో నెట్టేస్తున్నారని చెప్పారు. 70 ఏళ్ల నుంచి అన్ని రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తూ వస్తున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి,



స్థానిక సంస్థలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పట్ల తమ విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని కోరారు తెలంగాణలో త్వరలో జరగనున్న గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టపరమైన రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా కుల గణన పేరిట రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా బీసీలను పావులాగా వాడుకుంటున్నారని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి పాలకవర్గాలతో బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు బహుజన



సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు, మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు జర్పుల ఉపేందర్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు కురిమెళ్ల శంకర్, 27 వార్డు మాజీ కౌన్సిలర్ ప్రసాద్, న్యాయవాదులు సాధిక్ పాషా, అనుదీప్, సీపీఎం పార్టీ లిక్కి బాలరాజు, కాపు కృష్ణ, రమేష్, నవతన్, బీసీ నాయకురాలు సింధు తపస్వి తదితర బహుజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో సేఫ్ స్కూల్ కార్యాచరణలో పాల్గొన్న ట్రాఫిక్ ఏసిపి జి.శంకర్ రాజు...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్30 తెలంగాణ పత్రిక : హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విద్యార్థుల భద్రత,పాఠశాలల చుట్టూ ట్రాఫిక్ క్రమ శిక్షణకు కట్టుబడి ఉన్నామని జి.శంకర్ రాజ్ అన్నారు.హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ జోయెల్ డేవిస్ ఆదేశాల మేరకు డీసీపీ ట్రాఫిక్ రాహుల్ హెగ్డే,అదనపు డీసీపీ ట్రాఫిక్ సి.వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణ లో ఉత్తర మండల ట్రాఫిక్ ఏసిపి జి.శంకర్ రాజు తిరుమలగిరి ఢిల్లీ పబ్లిక్ స్కూల్, బ్రాంచ్‌ను బుధవారం సేఫ్ స్కూల్ ప్రాజెక్ట్ క్రింద ఎంపికైన పాఠశాలను సందర్శించారు. సందర్భంగా విద్యార్థులు,ప్రిన్సిపాల్, మేనేజ్‌మెంట్ తో మాట్లాడి,రోడ్డు భద్రత,ట్రాఫిక్ శాఖ చేపడుతున్న సుదీర్ఘ భద్రత చర్యలపై అవగాహన కల్పిస్తూ అందరి భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో స్కూల్ ట్రాఫిక్ భద్రతలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రయత్నం కొనసాగుతుంది అన్ని పాఠశాల యాజమాన్యం భద్రతా చర్యల అమలులో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చింది అని ట్రాఫిక్ ఏసిపి శంకరరాజ్ తెలియజేశారు..ఈ సేఫ్ స్కూల్" కార్యక్రమం ద్వారా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు 6వ తరగతి నుండి 9వ తరగతివరకు విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు సమాజంలో ట్రాఫిక్ భద్రత అలవాట్లను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థుల నుండి ట్రాఫిక్ సేఫ్టీ వాలంటీర్లను ఎంపిక చేసి, ఈ ప్రాజెక్ట్‌లో వారిని తగిన శిక్షణతో ఆరు ప్రత్యేక స్క్వాడ్‌లుగా విభజించడం జరిగిందన్నారు. ఆరు ఫంక్షనల్ స్క్వాడ్‌లు:వాక్ స్క్వాడ్: పాదచారుల భద్రత, ఫుట్‌పాత్ వినియోగం, జెబ్రా క్రాసింగ్



పరిరక్షణపై అవగాహన,లిటూవీలర్ స్క్వాడ్: హెల్మెట్ ధరించడం,మైనర్ డ్రైవింగ్ నివారణ, శాంతియుత నడకకు ప్రోత్సాహం,లిత్రివీలర్ స్క్వాడ్: ఆటోలలో ఓవర్‌లోడింగ్ నివారణ డ్రైవర్ లైసెన్స్ పరిశీలన, భద్రతా ప్రమాణాల పాటింపు,లిఫోర్ వీలర్ స్క్వాడ్: సీటుబెల్ట్ వినియోగం, కార్ పూలింగ్,ట్రాఫిక్ గందరగోళం నివారణ,లిబస్ స్క్వాడ్: బస్సుల్లో క్యూలైన్ ప్రకారం ఎక్కడం,దిగడం,డ్రైవర్ ప్రవర్తనపై మేల్కొలిపే చర్యలు,లిఅవగాహన స్క్వాడ్: ట్రాఫిక్ కాంపెయిన్‌లు, బేసిక్ లైఫ్ సపోర్ట్ (బి ఎల్ ఎస్), ట్రాఫిక్ లైట్ డిసిప్లిన్ శిక్షణ,స్క్వాడ్ నిర్మాణంతో పాటు,బాహ్య డ్రిల్స్, అంతర్గత శిక్షణలు, ప్రాథమిక ట్రాఫిక్ నియంత్రణ పాఠాలు విద్యార్థులకు అందించబడతాయి.స్కూల్ బస్సులు సరైన అనుమతులతో ఉండాలి, మహిళా అటెండెంట్ తప్పనిసరి,అధిక



లోడ్ ఉండకూడదని ఏసిపి శంకర్ రాజు స్పష్టంగా సూచించారు.డ్రోన్ పర్యవేక్షణ,సీసీ టీవీలు వంటి నిఘా చర్యలు కూడా పాఠశాలల చుట్టూ బలంగా అమలు చేయాలని అన్నారు.అలాగే, మైనర్లు వాహనాలు నడిపినట్లయితే కఠిన చర్యలు, అవసరమైతే వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు వరకు చర్యలు తీసుకోవడాన్ని ఏసిపి శంకర్ రాజ్ హెచ్చరించారు.ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా:పోలీసు,విద్యా శాఖల నుంచి ట్రాఫిక్ యాంథెమ్ రూపొందించడం,రోడ్ సేఫ్టీ పై ఇంటర్ స్కూల్ పోటీలు నిర్వహించిఉత్తమ విద్యార్థులు,పాఠశాలలకు బహుమతులు, పురస్కారాలు,రిపబ్లిక్ డే, ఇండిపెండెన్స్ డే వంటి జాతీయ కార్యక్రమాలకు విద్యార్థుల ఎంపిక చేస్తామని ట్రాఫిక్ ఏసీపి జి శంకర్ రాజు తెలియజేశారు..

# దరఖాస్తును పరిష్కరించి ఆన్లైన్లో పొందుపరచాలి!



**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 30 (తెలంగాణ పత్రిక):ప్రతీ ఒక్క ప్రజావాణి దరఖాస్తును పరిష్కరించి శనివారంలోగా ఆన్లైన్లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హైమద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజవాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం మరియు పెండింగ్ వివరాలు శాఖల వారీగా రివ్యూ చేసి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు మంచి అభిప్రాయం కలిగేలా అధికారులు వారి వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఆయా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఒకవేళ ఆయా సమస్యలు మీ పరిధిలో లేనట్లయితే ఆ వివరాలను కూడా అర్జీదారుకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. సమీక్షా కు హాజరు కానీ జిల్లా అధికారుల నుండి సంజాయితీ కోరాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 189 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఆత్మగౌరవ సత్యాగ్రహ దీక్షకు తరలిన నాయకులు..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 30 హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో సోమవారం జరిగిన యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో యాదవుల ఆత్మగౌరవ సత్యాగ్రహ దీక్ష కు గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండల యాదవ నాయకులు సోమవారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని జనాభా లెక్కల ప్రకారం పోస్టులు భర్తీ చేయాలని, రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని, యాదవ కార్పొరేషన్ కు పదివేల కోట్లు కేటాయించాలని, స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు జీవో జారీ చేయాలని, నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం యాదవ్, నాయకులు పెద్దవేని వెంకట్ యాదవ్, ముచ్చర్ల మల్లేశం యాదవ్, తొట్ల మలేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పిఎసిఎస్ చైర్మన్ జన్మదిన వేడుకలు




**- పొనగంటి సంపత్ కుమార్ (పి ఎస్ కే) ఫౌండేషన్ ప్రారంభం.**

హుజురాబాద్ జూన్ 30 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం(పొనగంటి సంపత్ కుమార్) పిఎస్ కే ఫౌండేషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు పొనగంటి రాము మాట్లాడుతూ సంపత్ కుమార్ జన్మదినం సందర్భంగా పొనగంటి సంపత్ (పి ఎస్ కే) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని,పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఉద్దేశంతో పొనగంటి సంపత్ (పిఎస్ కే) ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పి ఎస్ కే ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని రాము అన్నారు. అనంతరం స్థానిక శివాలయంలో పొనగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పొనగంటి కొమురయ్య,పోనగంటి సురేష్ (జెమిని) కాసర్ల సతీష్, పొనగంటి మధు, రాకేష్, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల పట్టణ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**- అధ్యక్ష అభ్యర్థి అర్వపల్లి పురుషోత్తం గుప్తా**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 30 ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షునిగా,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా సేవలందించిన తాను అయినటువంటి జూలై ఆరవ తేదీన ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శివాజీ నగర్ లోని శ్రీ నూతన వైశ్య ఉన్నత పాఠశాల మాణిక్భవన్లో అధ్యక్ష,కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధ్యక్ష అభ్యర్థి అర్వపల్లి పురుషోత్తం గుప్తా పేర్కొన్నారు సోమవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణం పట్టణంలోని ఆర్యవైశ్యులంతా తనకు మద్దతు తెలిపి ఈ ఎన్నికల్లో శాశ్వత సభ్యులు తమ అమూల్యమైన ఓటు వేసి అలాగే తమ ప్యానెల్ సభ్యులను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాము చేసేదే చెప్తామని చెప్పింది చేస్తామని ఆయన అన్నారు.తాము ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా 2001 నుండి 27వ సంవత్సరం వరకు సేవలు అందించాలని,ఆ సమయంలోనే ఆర్యవైశ్యులకు ఒక కళ్యాణ మండపము ఉండాలని సంకల్పంతో తన సొంత నిధులతో ఒక ఎకరం స్థలంలో నేలకల్ రోడ్ లో కళ్యాణమండపం విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు ఎందుకు దాతల సహకారం కూడా తీసుకొని నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే బీద ఆర్యవైశ్య ఉత్తమ విద్యార్థుల ఉన్నత చదువులు ఆర్థిక లోటు పరంగా మధ్యలో ఆగిపోకూడదని సంకల్పంతో తాను చైర్మన్గా ఉంటూ మరికొంతమంది ట్రస్ట్ లీడర్ సహకారంతో శ్రీ వాసవి సేవా సమితి ఏర్పాటు చేసి ట్రస్ట్ ఈ ఆధ్వర్యంలో సుమారు 5 లక్షల రూపాయల వరకు స్కాలర్షిప్ ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే 2023,24 సంవత్సరంనకు కాను జిల్లా ఆర్యవైశ్య మహాసభకు అధ్యక్షులుగా సేవలందించి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లోని ఆర్యవైశ్య సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి ఆర్యవైశ్యలను రాజకీయంగా రాణించాలని ప్రభుత్వ కార్యదర్శిలను మరియు వారి కార్యవర్గంను చైతన్యవంతులను చేశామన్నారు.తనకు మరొకసారి ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా ఆర్య వైశ్యులు అవకాశం కల్పించి ఆర్యవైశ్యుల అభివృద్ధికి దోహదపడాలని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పిట్ట బెదిరింపులకు భయపడం..!

**- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై కాంగ్రెస్ నాయకుల అసత్యపు ఆరోపణలు..!**
**- సతీష్ కుమార్ హయాంలోనే పదివేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి**
**- అయిలేని మల్లికార్జున్ రెడ్డి,సుద్దాలచంద్రయ్య, నియోజకవర్గ బిఆర్ఎస్ అధికార ప్రతినిధులు.**



హుస్నాబాద్, జూన్, 30 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకుల పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని,ఏదైనా ఆరోపణలు ఉంటే నిరూపించి చూపెట్టాలని హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, సుద్దాల చంద్రయ్యలు అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై అసత్యపు ఆరోపణలు, విమర్శలు మానుకొని,ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ హయాంలోనే గత ప్రభుత్వం నుండి పదివేల కోట్ల రూపాయలు తీసుకోచ్చి నియోజకవర్గన్ని అభివృద్ధి చేసిన ఘనత ఉందని అన్నారు. అదేవిధంగా గత నాలుగు రోజుల క్రితం రాష్ట్ర మంత్రులు హుస్నాబాద్ కు అభివృద్ధి పనులకు మరియు ప్రారంభోత్సవంలో బాగంగా పర్యటనకు వచ్చినప్పుడు నియోజకవర్గ అభివృద్ధి ఇక్కడ అభివృద్ధి పనులు జరగలేదని అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.భూ కబ్జాను టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేశారని ఆరోపణలు చేస్తున్నారని అలా నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని వారన్నారు అసత్య ఆరోపణలు మరియు విమర్శలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను సరిగ్గా నెరవేర్చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పూర్తిస్థాయిలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ హయాంలోని జరిగిందని వారు గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీపై ఎన్ని ఆరోపణలు చేసి బెదిరించడానికి ప్రయత్నించిన ఇక్కడ ఎవరూ భయపడడానికి సిద్ధంగా లేరని అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్ పాషా,మాజీ కౌన్సిలర్ బొజ్జ హరీష్,యూత్ నాయకులు మేకల వికాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, గడ్డం సదానందము, భూక్యా రాజు నాయక్, రాజేందర్ రెడ్డి, కందుకూరి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ బీసీలకు వ్యతిరేకం..!

**- బీసీలకు దక్కని అధ్యక్ష పదవి పీఠం..!!**
**- ముగ్గురు బీసీ ఎంపీలు , బీసీ సీనియర్ నేతలు ఉన్న మొండి చేయి చూపిన బిజెపి పార్టీ**
**- పొన్న ప్రభాకర్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి**

హుస్నాబాద్, జూన్, 30 (తెలంగాణ పత్రిక)గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడు ని కూడా బీసీ లకు ఇవ్వలేదనిబీజేపీ ఫ్యూడల్ పార్టీ.. బీజేపీ లో బీసీ లకు ఎప్పుడూ న్యాయం జరగలేదని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వేయనివకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారని,ఆయన మద్దతుదారులను భయభ్రాంతులకు గురి చేశారని,బీజేపీ లో బీసీ లకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారని,దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందో చూడాలని ఆయన అన్నారుసామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని,బీసీ ల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, పీసీసీ అధ్యక్షుడిని బీసీ నీ చేసుకున్నామని మంత్రి తెలిపారు.మేము ఒకవైపు కుల గణన చేసుకొని బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకు పోతుంటే..బీజేపీ మరోసారి బీసీ ల గొంతు కోసిందని,దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీ ల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారని,తెలంగాణ లో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని,గతంలో బీజేపీ




అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేశారని మంత్రి గుర్తు చేశారు.

# సాయి నగర్ కాలనీలో పదవి విరమణ పొందిన వాకర్స్ గ్రూప్ సన్మాన సభ కార్యక్రమం....

సంగారెడ్డి జూన్ 30 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం. సంగారెడ్డి సాయి నగర్ కాలనీ వాకర్స్ గ్రూప్ తరపున పదవి విరమణ పొందిన ఎస్సై వెంకటేశం మరియు ఉపాధ్యాయులు అడివప్ప గార్లకు ఆదివారం సాయంత్రం వాకర్గ్రూప్ అధినేత మురళీధర్ గారి ఆధ్వర్యంలో శాలువలు కప్పి పూలదండలు వేసి సన్మానించడం జరిగినది. ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరికి ఉంటుంది ఎస్సైగా ఎదగడానికి 32 సంవత్సరాలు పట్టిందని కానిస్టేబుల్ గా జాయిన్ అయి, హెడ్ కానిస్టేబుల్ గా చేస్తూ అంచలంచలుగా ఎస్సైగా ప్రమోషన్ పొంది 30 తేదీన పదవి విరమణ పొందినటువంటి ఎస్ఐ గారికి శుభాకాంక్షలు తెలుపుతూ, అలాగే ఉపాధ్యాయుడుగా అడివప్ప సార్ 33 సంవత్సరాలు పనిచేసిన అనుభవంతో. మంచికి మారుపేరుగా ఆ యొక్క పాఠశాలను ముందుకు నడిపించి తన పట్టుదల కృషితో విద్యార్థులకు విద్యాబోధన తో పాటు, సహాయ కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని ఆయన ఉపాధ్యాయుడిగా చేసిన ఘనత ఉందని తెలిపారు. ఇలాంటి అప్పుడు వారి అనుభవాలను చూసినటువంటి వాకర్స్ గ్రూప్ సాయి నగర్ కాలనీ అందరూ కలిసి వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ, ఘనంగా సన్మానించి మంచి మారుపేరుగా నిలిచినటువంటి వారిద్దరికీ సుఖ సంతోషాలతో ఉండాలని అందరూ కోరుకున్నారు. వారు మాట్లాడుతూ మీ అందరి అభిమానాలతో సాయి నగర్ కాలనీ వాకర్స్ గ్రూప్ తరపున సన్మానం చేయడం మాకు గర్వంగా ఉందని తెలిపారు. ఏదో రోడ్ల వెంబడి వాకింగ్ చేయడం కష్టంగా ఉండడం వలన సాయి నగర్ కాలనీలో ఉన్నటువంటి వాకర్స్ ట్రాక్ రెండు మూడు సంవత్సరాల నుంచి నడవడం జరుగుతుందని, అందరూ మిత్రులు ఒకరినొకరు మాట్లాడుకుంటూ గడిచిపోయిన కాలాన్ని పరిగణాలకు తీసుకొని అందరికీ మా యొక్క ధన్యవాదాలు అని వారు తెలపడం జరిగినది. ఇకనుంచి కూడా మా యొక్క సహకారం వాకర్స్ గ్రూప్ వారికి ఉంటుందని తెలిపారు. యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య



అతిథులుగా వెంకట్ గౌడ్, అశోక్ కుమార్, శంకర్ కాక, పీరయ్య, మురళి సార్, ప్రభాకర్, ప్రభాకర్ సేటు, సాయిలు, రామ్మోహన్ రావు, మాణిక్యం, ప్రభాకర్, లక్ష్మణ్వే పేరుపేరునా అందరూ పాల్గొన్నారు.

# శ్రీ వారాహి దేవి నవరాత్రి చండి హెూమం మహెూత్సవం

**- ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా ఎ చంద్రశేఖర్**

జహీరాబాద్ ప్రతినిధి జూన్30 (తెలంగాణ పత్రిక) జహీరాబాద్ నియోజకవర్గం లోని న్యాలకల్ మండలంలోని ముంగి గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ ఆదిలక్ష్మి ఆశ్రమం లో నిర్వహించిన శ్రీ వారాహి దేవి నవరాత్రి చండి హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి రామలింగారెడ్డి మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి ఏయంసి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ జిల్లా అధ్యక్షులు నరేశ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు హుగ్గెలి రాములు తదితరులు పాల్గొన్నారు



## పాఠశాల ను సందర్శించిన మండల విద్యాశాఖధికారి



బోథ్, జూన్ 30,తెలంగాణ పత్రిక బోథ్ మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బాలిక ), పాఠశాలను మండల విద్యాశాఖధికారి మహ్మద్ హుస్సేన్ సందర్శించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత తెలిపారు. ఈ సందర్భంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగిందని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారని అన్నారు.బడి బాట కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయులు అందరూ తీవ్రంగా కృషి చేసి 50 మంది (చదువు మానేసిన, ఇతర ప్రయివేట్ పాఠశాల ) విద్యార్థులను బడిలో చేర్పించారు. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 147 కు చేరింది. బోథ్ మండలంలోనే అత్యధికంగా విద్యార్థులను చేర్పించడం పట్ల ఉపాధ్యాయ బృందాన్ని మండల విద్యాధికారి అభినందించారని తెలిపారు.తరువాత ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాల గ్రౌండ్ మొత్తం బురద మయంగా మారి విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదురు కుంటున్నారని, పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేక అపరిచిత వ్యక్తులు రాత్రి వేళల్లో పాఠశాలలో మద్యం సేవించి బీడీలు, సిగరెట్లు తాగి పాఠశాలను అపరిశుభ్రం చేస్తున్నారని, మూత్ర శాలలు, మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదురుకుంటున్నారని తెలపడం జరిగింది. అలాగే పిచ్చి మొక్కలు, గడ్డీ పాఠశాల చుట్టూ విపరీతంగా పెరగడం వలన పిల్లలు అభద్రత భావానికి లోనై పాఠశాలకు రావడానికి భయపడుతున్నారని ఎం.ఈ.ఓ.దృష్టికి ఉపాధ్యాయులు సమస్యలను తీసుకురావడం జరిగిందని అన్నారు.సమస్యలను విన్న మండల విద్యాధికారి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఎం.ఈ.ఓ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత ఉపాధ్యాయులు సతీష్ కుమార్, అనసూయ, సవిత,నవ్య శ్రీ ఉన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 30 (తెలంగాణ పత్రిక) :భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని రేగొండ మరియు చిట్యాల మండలాల్లోని వివిధ గ్రామాలల్లో పర్యటించారు. ఆయా గ్రామాలల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. స్థానిక నేతలతో కలిసి పరామర్శించారు. చనిపోయిన వారి చిత్రపటాల వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఆ భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరుకున్నారు. ముందుగా రేగొండ మండల మాజీ ఎంపీపీ మండల తిరుపతి గౌడ్ తల్లి ఆగమ్మ గౌడ్ పార్థీవ దేహానికి పూలమాల వేసి తన సంతాపం తెలిపారు. అనంతరం రేపాక గ్రామానికి చెందిన బోయిని తిరుపతి ఇటీవల ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బావిలో పడి మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి ఇద్దరు పిల్లల ఉన్నత చదువుల కొరకు తన వంతుగా సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు చిట్యాల మండలంలో..తిరుమలాపూర్ గ్రామంలో కంచర్ల పోషాలు, చిట్యాల మండల కేంద్రంలో చింతకింది రాజమణి, నవాబుపేట గ్రామంలో మహమ్మద్ హకీమ్, కైలాపూర్ గ్రామంలో సకినాల కుమారస్వామి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోరింటాకు సంబరాల్లో పాల్గొన్న తహసీల్దార్

గజ్వేల్, జూన్ 30, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగిన గోరింటాకు సంబరాల్లో కుకునూరుపల్లి తహసీల్దార్ సుజాత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆషాఢ మాసం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు గోరింటాకు సంబరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెల్లి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయులు నాగరాణి, రాంచంద్రం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి

**- ప్రత్యేకంగా సిబ్బందికి ప్రజా ఫిర్యాదులపై ఆదేశాలు.**
**- సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహణ**
**- 73 ఫిర్యాదులు జిల్లా ఎస్పీకి నేరుగా సమర్పించిన జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు.**
**- ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశాలిచ్చి సమస్యలపై పరిష్కరించాలని దిశ నిర్దేశం.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్సో**

మవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే జిల్లా



ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థ పై వారికి నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 73 ఫిర్యాదులు పోలీసు ముఖ్య కార్యాలయానికి విచ్చేసి ప్రజలు అందించబడిన వెసులుబాటును వినియోగించుకున్నారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీని నేరుగా సంప్రదించలేని వారు 8712659973 నెంబర్ కు



వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని లేదా ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. పోలీసు ముఖ్య అధికారిని సంప్రదించి ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవి రాథోడ్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 30 (తెలంగాణ పత్రిక) సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,టేకులపల్లి మండలం, కొత్త తండా గ్రామానికి చెందిన భూక్యా రవి రాథోడ్ సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులుగా నియమితులయ్యారు, ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానము చేయడం జరిగింది ఈ సమావేశంలో రవి రాథోడ్ మాట్లాడుతూ సేవాలాల్ సేనలో గత రెండు సంవత్సరాల నుండి తనకిచ్చిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పదవిని ఇచ్చినప్పుడు తన కర్తవ్యాన్ని నెరవేరుస్తూ, ఎక్కడ బంజారా బిడ్డలకు సమస్య వచ్చిన వారి పక్షాన నిలబడి పోరాటం చేయడం జరిగింది, అందుకని 29/06/2025 వ తారీకు హైదరాబాద్ రామంతపూర్ లో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ విస్తరణలో భూక్యా రవి రాథోడ్ కి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్ గా నియమించడం జరిగింది, భూక్యా రవి మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి బిడ్డల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని మీడియా సమావేశంలో మాట్లాడడం జరిగింది, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1/70 యాక్ట్, పీసా యాక్ట్ -1996, అటవీ హక్కుల చట్టం, అనేక చట్టాలను తుంగలో తొక్కి గిరిజనులను గిరిజనేతరులు ఇబ్బంది పెట్టాలని చూస్తే వారి పక్షాన సేవాలాల్ సేన ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా నాయకులు రాము నాయక్



జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపుల లాలునాయక్ ,సుజాతనగర్ మండల అధ్యక్షులు ప్రసాద్ నాయక్, సీతారాం నాయక్,కేలోత్ విజేయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భయభ్రాంతులకు గురి చేస్తున్న నలుగురు పై పిడి యాక్ట్ అమలు

వేములవాడ, జూన్,30,తెలంగాణ పత్రిక. వేములవాడ,గంజాయి,హత్యాయత్నం,హత్య కేసులలో నిందితులుగా ఉండి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న నాలుగురు పై పిడి యాక్ట్ అమలు.నిందుతులకు పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి సోమవారం రోజున వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చర్లపల్లి జైలుకి తరలించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారు.నిందుతుల వివరాలు.బైరెడ్డి వినయ్, తండ్రి రాజు, 28 సంవత్సరాలు, కోనయ్యపల్లి. వేములవాడ.ఈర్ల సాయి, తండ్రి మురళి, 24 సంవత్సరాలు, ఉప్పుగడ్డ, వేములవాడ టౌన్. వస్తాద్ అఖిల్, తండ్రి, శ్రీనివాస్,22 సంవత్సరాలు, ఉప్పుగడ్డ, వేములవాడ.నేదూరి రాజేష్, తండ్రి, రాజనర్సు, 30 సంవత్సరాలు, వేములవాడ రూరల్ మండలం బాలరాజ్‌పల్లి (వి).వేములవాడ పట్టణానికి చెందిన బైరెడ్డి వినయ్,ఈర్ల సాయి,వస్తాద్ అఖిల్,నేదూరి రాజేష్ అనే నాలుగు వ్యక్తులు గతంలో గంజాయి కేసులలో, హత్యాయత్నం కేసులలో,హత్య కేసులలో నిందుతులుగా ఉండి శిక్షలు అనుభవించినప్పటికి వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానాప్పటికి తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పై నాలుగురు నిందితులు వ్యవహరిస్తున్నందున నిందుతులపై జిల్లా కలెక్టర్ పి.డి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ బైరెడ్డి వినయ్,ఈర్ల సాయి,వస్తాద్ అఖిల్,నేదూరి రాజేష్ లకు పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి సోమవారం రోజున నిందుతులని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగింది.జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ ఈసందర్భంగా హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ పై పాత కేసులలో ఉన్న నెరస్థులపై నిత్యం




పోలీస్ నిఘా ఉంటుందని, గతంలో పలు కేసుల్లో నిందుతులగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# మాజీ పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ సేవలు మరువలేనివి

**- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి....**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 30ఆంధ్రప్రదేశ్,తెలంగాణ మాజీ పిసిసి అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు, నిజామాబాద్ జిల్లాకు చేసిన అభివృద్ధి,సేవలు మరువలేనివని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం రోజున డి. శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ చేసిన విషయం తెలిసిందే.జిల్లా కాంగ్రెస్ పార్టీ, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఆధ్వర్యంలో సోమవారం రోజున ధర్మపురి శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం ధర్మపురి శ్రీనివాస్ స్వర్గస్తులైనప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ కు వచ్చి డి. శ్రీనివాస్ పైన కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పినట్టు గుర్తు చేశారు.తెలంగాణ పిసిసి



అధ్యక్షుడిగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా రాష్ట్రానికి, జిల్లాకు,కాంగ్రెస్ పార్టీకి ఎంతో కృషి చేశారాని అన్నారు.మాజీ మంత్రి షబ్బీర్ అలీ,మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ శోకసముద్రంలో ఉన్నప్పుడు సిఎం.రేవంత్ రెడ్డి వచ్చి డి శ్రీనివాస్ కుటుంబాన్ని ఓదార్చారని అన్నారు.సీఎం.రేవంత్ రెడ్డికి డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని విన్నవించుకోగా, రాష్ట్ర ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చిందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు డి.శ్రీనివాస్ తో సన్నిహితం ఏర్పడ్డాయని అన్నారు. ఆయన చాలా సున్నితమైన మనిషి అని, ఆయన సిద్ధాంతాలను, ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులుగా ఉండి కాంగ్రెస్ పార్టీకి దిశ నిర్దేశం చేశారని,రాజనీతి అనుభవజ్ఞుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్,సహకార కార్పొరేషన్ చైర్మన్,డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,ఏం సి సి చైర్మన్ ముప్పగంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్,శరత్,ఐ సి డి ఎం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్,డిసిసి డెలికేట్ ధర్మ గౌడ్,రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు,వివిధ గ్రామల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఏడిఏ ఎల్లయ్యకు ఘన సన్మానం

కోదాడ : జూన్ 30 ( తెలంగాణ పత్రిక ) ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఏవో రజిని అన్నారు. సోమవారం పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం లో ఏడిఏ ఎల్లయ్య పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ చేయక తప్పదు అన్నారు. అనంతరం ఏడిఏ ఎల్లయ్య మాట్లాడుతూ ఎక్కువ పీరియడ్ కోదాడ లో నే పనిచేశానని అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, 6 మండలాల రైతుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరినీ కలుపుకొని పని చేశాను అని తెలిపారు.నాకు అధికారులు అందరు సహకరించారు అన్నారు. అనంతరం ఏడిఏ ఎల్లయ్యను అధికారులు, పీఏసీఎస్ చైర్మన్ లు కార్యాలయ సిబ్బంది శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కోదాడ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, యర్రవరం నలజాల శ్రీనివాసరావు, కాపుగల్లు సంబూరి సూర్యం, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరి, చిలుకూరు మండల ఏఓ శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ లు వెంకటేశ్వర్లు, ప్రియాంక, పి.జ్యోతి, జి.సుజాత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# భూమి పూజ చేసిన ఆత్మ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



దుబ్బాక, జూన్30 (తెలంగాణ పత్రిక):తొగుట మండలంలోని లింగంపేట గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామితో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు, ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమం లో ఏఈ బసప్ప, పంచాయతీ కార్యదర్శి సతీష్, మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి భరత్, తేజ, మల్లేశం గౌడ్, మురళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జేయాల నర్సింలు, నర్సింలు, కవిత, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంతెనకు మరమ్మత్తులు ఎప్పుడు...???. ప్రయాణం సాగేదెలా..?? ఆందోళనలో వాహనదారులు..



వీణవంక ప్రతినిధి, జూన్ 30( తెలంగాణ పత్రిక ). వీణవంక మండల కేంద్రాన్ని లస్మక్క పల్లి, నర్సింగాపూర్ గ్రామాల ను కలిపే మార్గమధ్యంలో వంతెన పూర్తిగా ధ్వంసమై, అద్వాన స్థితిలో చేరుకుంది. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వీణవంక చెరువు నుండి వరద ప్రవాహం పెరిగి, 20 మోరీల వద్ద వరద ఉధృతి పెరగగా, కరీంనగర్- జమ్మికుంట ప్రధాన రహదారి తెగిపోగా, రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. 20 మొరిల వరద ప్రవాహం పెరిగి, లస్మక్క పల్లి- వీణవంక మండల కేంద్రాన్ని కలిపై వంతెన వద్ద ప్రవాహం పెరిగి, పంట పొలాలు మునిగిపోయి, వంతెన కోతకు గురై, ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. వాహనాల రాకపోకకు తాత్కాలిక మరమత్తులు చేపట్టిన, వానకాలం ప్రారంభం కాగానే, చిన్న వర్షానికి, వంతెన వద్ద దాటాలంటే, ప్రమాదం అంచున, ప్రయాణం చేసినట్లేనని, వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు. వెంటనే అధికారులు మేల్కొని,నిత్యం రవాణా కలిగిన వంతెన మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## కూతురి వైద్యానికి డబ్బులు లేక భల్వన్ మరణానికి పాల్పడ్డ తండ్రి



(తెలంగాణ పత్రిక )జూన్30గత రెండు సంవత్సరాల క్రితం కూసుమంచి మండలం జీళ్ళ చెరువు సమీపంలో బైపాస్ రోడ్డు పై జరిగిన యాక్సిడెంట్ లో కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా కూతురు కి బలమైన గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ యశోద హాస్పిటల్ కి తరలించగా ప్రాణ అపాయం నుండి బయటపడినా బాడీ మొత్తం బాగున్న బ్రెయిన్ స్పందించక ఇప్పటికీ ఫిజియోథెరపీ చేస్తూ మెడిసిన్ వాడుతున్నారు తనకి సుమారు నెలకు 50,000 ఖర్చు అవుతున్నాయి దాతలు అందించిన సుమారు 30 లక్షల ఆర్థిక సహాయంతో పాటు మరో 14 లక్షలు తను తెలిసిన వారి దగ్గర అప్పుచేసి కూతురిని బ్రతికించుకోవాలి అనే తపనపడ్డాడు ఇంకా నెలవారీ ఖర్చులు అవుతుండగా అప్పు కోసం చాలా చోట్ల అడిగి ఎక్కడ అప్పు దొరకని పరిస్థితుల్లో ఈ నిర్ణయానికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు తనకి ఉన్న 10 కుంటల భూమి అమ్ముకోవాలన్న ఆ భూమి యొక్క పాస్ బుక్స్ రాకపోవడం ఇక వేరే మార్గం లేదు అనుకొని బల్వన్ మరణానికి పాల్పడ్డాడు అని సమాచారం...

## శమైలారం ప్రమాద ఘటన..

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ఘటనపై తక్షణమే స్పందించిన ఆయన, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. ఈ కమిటీలో సభ్యులుగా డీఆర్ఎఫ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కార్మిక శాఖ ప్రధాన కార్యదర్శిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

# రైతుల సంక్షేమమే మా ఉద్దేశ్యం

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి**

**-మార్కెట్ లో దళారి వ్యవస్థకు అవకాశం లేదు**

**-త్వరలో కోహెడ లో ఏర్పాటు చేయబోయే అంతర్జాతీయ మార్కెట్ కి ముఖ్యమంత్రి చేత శంకుస్థాపన**





అబ్దుల్లాపూర్ మెట్ జూన్ 30(తెలంగాణ పత్రిక):-బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో సోమవారం రోజున గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఇబ్రహీంపట్నం ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.అంతకుముందు పాలకవర్గం ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ఘన స్వాగతం పలికి మార్కెట్ కార్యాలయం ముందు మొక్కను నాటించారు.మార్కెట్ కి సంబంధించిన కార్యక్రమాలను త్వరలో చేపట్టబోయే కోహెడ మార్కెట్ కి సంబంధించిన ప్రాజెక్టు పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.అనంతరం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే మా ఉద్దేశ్యమని మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకు న్యాయం చేసేలా పాలకవర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు.అధిక కమిషన్లు వసూలు చేసే మార్కెట్ వ్యాపారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం బాటసింగారం లాజిస్టిక్ పార్క్ లో పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేస్తే కొంతమంది భూములు,షెడ్స్ అదిక రేట్లకు మార్కెట్ కి ఇచ్చారని వాటిని తగ్గించాలని లేని పక్షంలో మార్కెట్ పాలకవర్గం వాటి స్థానంలో కొత్త షెడ్స్ నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఎన్టీఆర్ మార్కెట్ ముందు కొంత మంది దళారులు వ్యాపారం చేస్తూ మార్కెట్ ఆదాయంకు గండి కొడుతున్నారని రైతులకు మార్కెట్ లో అవకాశం ఇస్తామని దళారులకు చోటు లేదని పోలీస్ చెక్ పోస్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కోహెడలో ఏర్పాటు చేయబోయే అధునాతన మార్కెట్ కి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేస్తామని దేశంలోనే మంచి సమీకృత మార్కెట్ ను ఏర్పాటు చేస్తామన్నారు.అవసరం అయితే పక్కన ఉన్న ప్రభుత్వ భూములను మార్కెట్ కి అప్పగిస్తామన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు,రీజినల్ జాయింట్ డైరెక్టర్ రవికుమార్,జిల్లా మార్కెటింగ్ అధికారి మహమ్మద్ రియాజ్, డి ఈ రవీందర్,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ శ్రీనివాస్,వైస్ చైర్మన్ భాస్కర చారి,డైరెక్టర్లు జైపాల్ రెడ్డి,బండి మధుసూదన్ రావు,అంజయ్య,లక్ష్మి,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్,గోవర్ధన్ రెడ్డి,నవరాజ్,నర్సింహ,వెంకట్ గుప్తా,ఇబ్రహీం పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డెయిరీ హుస్నాబాద్ అధ్యక్షుడిగా కాయిత బాల్ రెడ్డి మరోసారి ఎన్నిక...

**- డైరెక్టర్లుగా ఆకుల శ్రీనివాస్ పటేల్,కాటం మహేష్ యాదవ్ లు ఎన్నిక..**

**- వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమను పెంపొందించుకోవాలి..**

**- సమావేశంలో సింగిల్ విండో చైర్మన్,మాజీ పాలకేంద్రం అధ్యక్షులు బొలిశెట్టి శివయ్య పిలుపు..**



హుస్నాబాద్,జూన్30 (తెలంగాణ పత్రిక):వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమలు పెంపొందించుకోవాలని,పాడి పరిశ్రమతో రైతులు మరింత ఆర్థిక అభివృద్ధి సాధించాలని హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్,మాజీ పాల కేంద్రం అధ్యక్షుడు బొలిశెట్టి శివయ్య పాల ఉత్పత్తిదారులకు పిలుపునిచ్చారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కరీంనగర్ డెయిరీలో సోమవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పాల ఉత్పత్తిదారుల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో కాయిత బాల్ రెడ్డిని 4వసారి పాల కేంద్రం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.డైరెక్టర్లుగా ఆకుల శ్రీనివాస్ పటేల్, కాటం మహేష్ యాదవ్ లను ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్షుడిని,డైరెక్టర్లను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామని,సమిష్టి కృషితో పాలకేంద్రం అభివృద్ధికి ముందుకు వెళుతున్నట్లు చెప్పారు.హుస్నాబాద్ పాలకేంద్రం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.18సంవత్సరాలు కొనసాగిన తనకు సహకరించిన పాల ఉత్పత్తిదారులకు బొలిశెట్టి శివయ్య ధన్యవాదాలు తెలిపారు. పాల కేంద్రం అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గుర్రాల సంజీవరెడ్డి, బిజాన్ బి, మాధవి,కాశవేణి మల్లేశం,బొలిశెట్టి సమ్మయ్య పటేల్,కంభం రవీందర్ పటేల్, గొర్ల సాంబరాజు,పాలకేంద్రం కార్యదర్శి మంద జనార్దన్ రెడ్డి,పాల ఉత్పత్తిదారులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్,బొల్లిశెట్టి సంపత్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇల్లు అక్రమాలపై విచారణ చేపట్టాలి

**- మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో గారికి మెమోరం అందజేత**

**- ఎమ్మార్పీఎస్ నాయకులు**



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జూన్ 30ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని సోమవారం ఎంపీడీవో కి మెమోరండం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమానాలోచనతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికల్లో పలుసార్లు అధికారులు సర్వే చేసిన ఇల్లు లేని నీరు పేదలను ఎంపిక చేయకుండా డాబాలు ఉన్నవారికి ఎంపిక చేయడం జరుగుతుంది.మహబూబాబాద్ పార్లమెంటు ఎంపీ బలరాం నాయక్ గారి కోట నుండి 50 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు లిస్ట్ రావడం జరిగింది అందులో 20 మంది లబ్ధిదారుల పేర్లు డాబాలు ఉన్న వాళ్లకి మరియు గవర్నమెంట్ జాబ్ ఉన్న వాళ్ళ పేర్లు వచ్చాయి వారి పేర్లను వెంటనే తొలగించాలని అర్హులైన వారికి ఇల్లు కేటాయించాలని మండల ఎంపీడీవో గారికి మెమొరండం ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారుల్ల ఎంపికలో అవకతవకలు జరిగిందని డాబా ఉన్న వాళ్లకి భూములు ఉన్నవాళ్లకి ఇల్లు కేటాయించడం జరిగిందని ఈ మధ్యకాలంలో కలెక్టర్ మాట ఇచ్చినట్టు అనర్హులకు ఇల్లు ఇచ్చినట్లయితే మా దృష్టికి తీసుకురండి గంట లోపల ఆ ఇల్లు తీసేసి అర్హులైన వాళ్లకి ఇల్లు కేటాయిస్తామని మాట ఇచ్చిన ప్రకారం జిల్లా కలెక్టర్ గారు స్పందించి అనహార్హులైన అటువంటి లబ్ధిదారులను తొలగించి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలనీ కలెక్టర్ గారికి ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాసం మహేష్ మాదిగ, కోగిల మల్లికార్జును మాదిగ సీనియర్ నాయకులు కాటా మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లో...రైల్వే కాలనీలోని అధ్వానంగా బురదమయంగా రోడ్లు...

**- రోడ్లకు ఇరువైపులా విద్యుత్తు స్తంభాలు ఉండటంతో పచ్చని చెట్లను నరికి వేస్తున్న విద్యుత్తు సిబ్బంది..కలెక్టర్ గారు మా మొర ఆలకించండి**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 30)రాజులు మారినన రాజ్యాలు మారిన...ప్రజల తలరాతలు మాత్రం మారటం లేదు..కోట్లాది రూపాయల నిధులు రోడ్లకు సైడ్ డ్రైన్లకు అంతర్గత రోడ్లకు సిసి రోడ్లకు ఖమ్మం కార్పొరేషన్ లో కేటాయిస్తున్నప్పటికీ నిధులు విడుదలవుతున్నాయే తప్ప అభివృద్ధి మాత్రం జరగటం లేదనే విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.పేరుకు ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ నెంబర్ వన్ డివిజన్ గా ఉంది.కానీ అభివృద్ధిలో కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లోని రైల్వే కాలనీలో అంతర్గత రోడ్లు సైడ్ రైలు దుస్థితి అధ్వానంగా ఉంది.ఒకపక్క రోడ్ల దుస్థితి ఆ విధంగా ఉంటే రైల్వే కాలనీలోని రోడ్లకు ఇరువైపులా విద్యుత్తు స్తంభాలు ఉండటంతో ఇండ్ల ముందు పచ్చని చెట్లు పెంచుకుంటే కరెంటుకు ఇబ్బంది అవుతుందని షార్ట్ సర్క్యూట్ జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తమ సిబ్బందిని పెట్టి ఇండ్ల ముందు ఉన్న పచ్చని చెట్లను నిర్ధాక్షణంగా నరికి వేస్తున్నారు.ఇరువైపులా ఉన్నటువంటి విద్యుత్తు స్తంభాలను ఒక వైపు మాత్రమే మార్చాలని,అదేవిధంగా ఉన్నటువంటి విద్యుత్తుస్తంభాలు తక్కువ ఎత్తులో ఉండటంతో చిన్న చిన్న చెట్లను కూడా పెంచుకునే పరిస్థితులు లేకుండా వాటి యొక్క ఎత్తును పెంచి వైర్లను పైకి లేపినట్లైతే ఇండ్ల ముందు పచ్చని చెట్లు పెంచుకునే అవకాశం ఉంటుందని,పెంచుకున్న చెట్లను విద్యుత్ అధికారులు నరికి వేస్తుండటంతో ప్రజల ఆరోగ్యాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.కొన్ని స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉంటూ నడిరోడ్డు మీద ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు కనీసం వాటిని పరిశీలించకుండా పక్కకు తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ఉండటం వలన ఈ ప్రాంతంలో చెట్లు పెంచుకునే అవకాశం లేక ప్రజలు నానా రకాలుగా అనారోగ్యాలకు గురవుతున్నారు.రైల్వే కాలనీలోని ప్రధానంగా ఒకటో నెంబర్ రోడ్డు నుంచి ఐదో నెంబర్ రోడ్డు వరకు ప్రధానంగా మట్టి రోడ్డుతో ఉండటంతో దురద మయంగా రోడ్ల దుస్థితి మారి వర్షం వస్తే ఆరుబయట కాలు పెట్టాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఈ ప్రాంతంలో ఖాళీ ప్లాట్ లో ఉన్న కొన్నిచోట్ల పరిశుభ్రత చేస్తూ చెట్లను తొలగిస్తున్నప్పటికీ మరికొన్ని చోట్ల ఉన్న ప్లాట్లు చెట్లను తొలగించకపోవడంతో చెట్లు విపరీతంగా పెరిగి అడవిని తలపించే విధంగా ఉండటంతో దురద మయంగా మారి దోమలు, పాములు ,పందులు కుక్కలు విపరీతంగా పెరిగిన చెట్ల వద్ద సంచరించటంతో ప్రజలు నానారకాలుగా భయాందోళనకు గురవుతున్నారు.అనేక మార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు కార్పొరేషన్ అధికారులకు కార్పొరేటర్లకు స్థానిక నాయకులకు ప్రజాప్రతినిధులకు ముఖ్య నాయకులకు తెలియజేసినప్పటికీ పట్టించుకునే నాధుడు లేక ఈ ప్రాంతంలో ప్రజలు రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉండటంతో నాన్న రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.ఖమ్మం కార్పొరేషన్ ఒకటో డివిజన్ పాలేరు నియోజకవర్గంలో ఉండటంతో స్వయానా రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏరియా కావటంతో ఈ ప్రాంతాన్ని మంత్రిగారు ప్రత్యేక దృష్టి సారించి కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని రోడ్లను సిసి రోడ్లుగా నిర్మించి ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ప్రజల యొక్క ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## గీత కార్మికులకు సేఫ్టీమోకులపై అవగాహన.!



హుస్నాబాద్, జూన్ 30 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ నియోజకవర్గంలో సేఫ్టీ మోకులకు సంబంధించి గీతా కార్మికులకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం, బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి మల్లేశం హాజరు కావడం జరిగిందని గీత కార్మిక సంక్షేమ సంఘం నియోజకవర్గ నాయకులు పచ్చిమట్ల రవీంద్ర గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా గీతా కార్మికులకు గీత కార్మికుల రక్షణ మోకుకు సంబంధించి దానిని ఏ రకంగా ధరించాలి, తాటి చెట్టు ఎక్కినప్పుడు కాలు జారినప్పుడు మనల్ని ఏ రకంగా రక్షిస్తుంది అనే విషయంలో అక్కనపేట్, అంతక పెట, జనగాం చుట్టూ గ్రామాల గీత కార్మికులకు 80 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని. త్వరలో సేఫ్టీ మో కులు అందరికీ అందజేస్తామని తెలియజేయడం జరిగిందని, వర్షాకాలంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయి కాబట్టి గీతా కార్మికులు ఇట్టి సేఫ్టీ మోకులను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రకమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పూదరి కుమార్, గుణగంటి కృష్ణ, నోముల వెంకన్న, మొక్క నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ స్కూలు మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



**- ఏఐఎస్ఎఫ్ నారాయణ స్కూల్ ఎదుటా దర్న....**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) జూన్ 30అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ స్కూల్ ముందట దర్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘురాం అంజలి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నారాయణ విద్యాసంస్థల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. దాంట్లో భాగంగానే నిజాంబాద్ నగరంలోని నారాయణ స్కూల్ ముందట ధర్నా నిర్వహిస్తూ నారాయణ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లేక్క రక్తం పిలుస్తూ వేల కొద్ది రూపాయలు ఫీజులు రూపంలో వసూలు చేస్తున్నారు. అదే కాకుండా స్టేషనరీ పేరు తోటి ఒక విద్యార్థి దగ్గర 21 వేల రూపాయలు వసూలు చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది వెంటనే దీని పైన విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని దాంతోపాటు ఫీజు నియంత్రణ చట్టం అమలు అయ్యే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు డిమాండ్ చేశారు. తక్షణమే నారాయణ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపు ఇస్తామని అన్నారు. ఈ దర్న కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, నాయకులు నవీన్,కృష్ణ,లక్ష్మణ్,రమేష్,దినేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని పరామర్శించిన బిజెపి నాయకులు



దుబ్బాక, జూన్30 (తెలంగాణ పత్రిక):మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కాలికి గాయమై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తొగుట మండలానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మల్లు గారి శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రాముల బాల్ రెడ్డి సోమవారం ఎంపీని పరామర్శించారు.

# దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి...





**- ప్రిన్సిపల్ సెక్రెటరీ- శైలజా రామయ్యర్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 30:నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలంలో ఉన్న చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, చేనేత, జౌళి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. సోమవారం ఆమె చెరువు గట్టు లో ఉన్న శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రిన్సిపల్ సెక్రటరీకి ,ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు,అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఛాంబర్ లో దేవాలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ముందుగా రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావు దేవాలయానికి సంబంధించి 44 ఎకరాల స్థలం గుట్టపైన ఉండగా,కింద 90 ఎకరాల స్థలం ఉందని,ప్రస్తుతం దేవాలయ నిధులు 24 కోట్లు ఉన్నాయని, సంవత్సర ఆదాయం 14 నుండి 16 కోట్లు వస్తున్నదని, రెండు కిలోల 640 గ్రాముల బంగారు ,241 కిలోల వెండి ఉన్నట్టు వివరించారు.దేవాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను, ప్రస్తుతం ఉన్న అస్తవ్యస్త నిర్మాణాలు, భవిష్యత్తులో దేవాలయ, భక్తుల అవసరాలు, తదితర వాటిపై వివరించారు.తర్వాత ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి మహత్యం, దర్శనానికి ఇతర జిల్లాల నుండి ,ప్రత్యేకించి అమావాస్య రోజు లక్షల సంఖ్యలో వచ్చే ప్రజలు, ఆదాయం అన్ని తెలుసుకున్న తర్వాత రాబోయే 20, 30 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందనే విషయం పై సమీక్షించారు.ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది.ముఖ్యంగా ప్రస్తుతం చేపట్టిన అన్ని రకాల అస్తవ్యస్త నిర్మాణాలనుంటిని వెంటనే నిలిపివేయాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, సాధ్యమైనంత త్వరగా కుంభాభిషేఖం జరిపించాలని, ఇందుకు స్థపతి తో పాటు, ఇంజనీరింగ్ అధికారులు దేవాలయ పరిసరాలన్నింటినీ పర్యటించి పనికొచ్చే నిర్మాణాలు కొనసాగించడం,పనికి రానివాటినన్నింటిని వెంటనే ఆపేయడం చేయాలన్నారు. భక్తుల వసతికి డార్మెటరీ నిర్మాణాన్ని చేపట్టాలని, గుట్టపైన ,కింద వాహనాలు ఆపేందుకు పార్కింగ్ అభివృద్ధి చేయాలని, ప్రణాళిక ప్రకారం స్థపతి సూచనలు,సలహాల మేరకు టాయిలెట్లు నిర్మించాలని, గిరిప్రదక్షిణకు ప్రణాళిక రూపొందించాలని, కళ్యాణ మండపం విస్తరించడానికి, అలాగే గుట్ట పైకి వెళ్ళడానికి, ముఖ్యంగా మూడు గుండ్ల వద్దకు వెళ్లేందుకు నడకదారి ప్రణాళిక రూపొందించాలని, శాస్త్రీయ పద్ధతిలో క్యూలైన్ల నిర్మాణం చేపట్టాలని, వాహన మండపం, గోశాల, ప్రస్తుతం ఉన్న నడకదారికి మరమ్మతు, సీసీ కెమెరాల పెంచడం, దేవాలయ భూమికి సంబంధించి భూ సేకరణ పూర్తి చేయడం, చెరువు, కోనేరు అభివృద్ధి కి అధ్యయనం చేసి ప్రణాళిక రూపొందించాలన్నారు.ఈ ఓ పోస్ట్ గ్రేడ్ పెంచడం, దేవాలయానికి ప్రతి సంవత్సరం వచ్చే ఆదాయాన్ని, ఖర్చులను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఇదివరకు మంజూరు చేసిన 12 కోట్ల రూపాయల పనులను ఆమె సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని దేవాలయాలకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని నాలుగైదు పెద్ద దేవాలయాలకు మాసూర్ ప్లాన్లు సైతం రూపొందించినట్లు తెలిపారు .అదే విధంగా జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తామని ,ఇకపై చేపట్టే అన్ని పనులు మాస్టర్ ప్లాన్ ప్రకారమే చేపట్టడం జరుగుతుందని తెలిపారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంపై ప్రజలు ఎంతో విశ్వాసంతో వస్తారని, ఇక్కడ సరైన వసతులు లేనందున ఇబ్బందులు పడుతున్నారని, పరిశుభ్రత లేదని, అస్తవ్యస్త నిర్మాణాలు ఉన్నాయని, అమావాస్య రోజు సుమారు 60000 మంది ఇక్కడ నిద్ర చేస్తారని, వారికి టాయిలెట్ సౌకర్యాలు ,గుట్టపై నుండి కిందికి దిగేందుకు ప్రత్యేక రహదారి, గిరిప్రదక్షిణ, కళ్యాణ మండపం విస్తరణ, క్యూ లైన్ ల ఆధునికీకరణ, కోనేరు ,చెరువు అభివృద్ధికి,3 గుండ్ల వద్దకు వెళ్లేందుకు నూతన సాంకేతిక తో దారి ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న ఆదాయాన్ని సరైన విధంగా వినియోగించుకునే ఏర్పాటు ,వాహన మండపం, మెట్ల దారి విస్తరణ, కాటేజీల నిర్మాణం, తదితర వాటిపై సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ చెరువుగట్టుకు పునర్వైభవం తీసుకొచ్చేందుకు ఒక శాస్త్రీయ పద్ధతిలో ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇటీవల ప్రభుత్వం జిల్లాకు చెరువుగట్టు సమీపంలో హరిత హొటల్ మంజూరు చేసిందని, అయితే స్థలానికి సంబంధించి ఎస్ సి సంక్షేమ శాఖ నుండి క్లీరెన్సు రావాల్సి ఉందని, అలాగే పార్కింగ్ అతి ముఖ్యమని, కళ్యాణ సమయంలో ఒకరిపై ఒకరు పడి తోసుకోకుండా ఒక శాశ్వత పరిష్కారం కనుగొనాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.ధార్మిక పరిషత్ ప్రత్యేక సలహాదారు గోవింద హళ్లి మాట్లాడుతూ నల్గొండ వద్ద ఉన్న చెరువుగట్టు అతి పురాతమైన దేవాలయాలలో రెండవదని, ఒకటి చిత్తూరు జిల్లా గుడిమల్ల లో ఉందని, ఈ క్షేత్రం 108 వ పరశురామ క్షేత్రంగా నిలుస్తున్నదని,చెరువుగట్టు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాల్సి ఉందని ,యాదగిరిగుట్టలో నరసింహ స్వామి, చెరువుగట్టులో పరమేశ్వర స్వామి గుర్తుకొచ్చేలా అభివృద్ధి చేపట్టాలని, వచ్చే పరుశురామ జయంతి నాటికి దేవాలయంలో ఏదైనా విశేషమైన కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చెరువుగట్టు జడల రామలింగేశ్వర స్వామి అభివృద్ధికి, పునర్వైభవం తీసుకువచ్చేందుకు చేపట్టనున్న చర్యలపై వివరించారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలను అభివృద్ధి చేసినట్లుగానే చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎండోమెంట్ కమిషనర్, జిల్లా కలెక్టర్లు కళ్యాణ మండపం, కోనేరు, మెట్ల దారి, కాలభైరవ, ఆంజనేయస్వామి దేవాలయ దర్శనం పాటు, పరిసరాలను పరిశీలించారు.స్థపతి వళ్లీనాయగం, ఆర్కిటెక్చర్ సూర్యనారాయణమూర్తి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, దేవాదాయ శాఖ ఎస్ ఈ ఓంప్రకాష్, ఈఈ శ్రీనివాస శర్మ, స్థానిక అధికారులు, తదితరులు ఈ సమీక్షయ సమావేశానికి హాజరయ్యారు.

# బెదిరింపులకు పాల్పడిన ముగ్గురు విలేకరుల అరెస్టు, రిమాండ్

**- రైతు వద్ద 50,000 నగదు డిమాండ్, 30 వేల రూపాయల వసూలు చేసిన విలేకరులు.**

**- అప్పు తెచ్చి విలేకరులకు డబ్బులు చెల్లించిన రైతు.**

**- ఇచ్చోడా సీఐ బండారి రాజు**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 30 :- రైతును బెదిరించి, భయపెట్టి వసూళ్లకు పాల్పడిన ముగ్గురు నేరడిగొండ విలేకరులు.రూ 1800 నగదు స్వాధీనం.ఇచ్చోడా సీఐ బండారి రాజువారి వివరాలులి గాజుల దేవేందర్ తండ్రి రాజా, నరసయ్య, నేరడిగొండ. షేక్ ఫస్యుద్దీన్ తండ్రి షేక్ బషీరుద్దీన్, నేరడిగొండ.గాజుల శ్రీకాంత్ తండ్రి నరసయ్య, నేరడిగొండ. వివరాల ప్రకారంఇచ్చోడ సీఐ బండారి రాజు తెలిపిన వివరాల ప్రకారం,ఫిర్యాదుదారు మరియు బాధితుడు టగరే కాసాన్ దాస్ తండ్రి న్యాల్ సింగ్, సుర్జాపూర్ గ్రామం నేరడిగొండ గ్రామానికి చెందిన వ్యక్తి. ఇంట్లో తన కూతుర్ల పెళ్లిలు ఉండడంతో పండిన జొన్న పంటను దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్కూలు ఆవరణలో ఆరబెట్టుకోవడం గమనించిన ఈ ముగ్గురు విలేకరులు మే 18 వ తారీఖున బాధితున్ని బెదిరించి నీపై ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని భయపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని ఎవరికీ తెలియకుండా ఉండడానికి రైతు వద్ద 50 వేల రూపాయలను అడగడంతో, దీంతో భయపడిన రైతు 30 వేల రూపాయలను ముగ్గురికి అందజేయడం జరిగిందని తెలిపారు. రైతుని భయపెట్టి బెదిరించి బలవంతంగా అతని వద్ద నుండి 30 వేల రూపాయల నగదును తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కారణంగా ఈ ముగ్గురు వద్ద నుండి రూ 1800 రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈరోజు ఈ ముగ్గురిని అరెస్టు చేసి గౌరవ న్యాయస్థానం అనుమతితో రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు. బలవంతంగా బెదిరింపులకు పాల్పడుతున్న ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా జిల్లా పోలీసు యంత్రంగా కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొండ ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులు ,యువత కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**



తెలంగాణ పత్రిక (ఆసిఫాబాద్ ప్రతినిధి):మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ నిర్మూలనకై సోమవారం కాగజ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకై ప్రజలు, యువత, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఎస్పీ గారు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్స్ బారినపడి యువత జీవితాలు కోల్పోతున్నారని అన్నారు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేయలే కానీ డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదన్నారు. యువత అభ్యున్నతికి అవరోధంగా నిలుస్తున్నా గంజాయి, డ్రగ్ వంటి మాదకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదకద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 8712670551నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. రవిచంద్ర, కాగజనగర్ టౌన్ సీఐ ప్రేమ్ కుమార్ , ఎస్.ఐ లు సుధాకర్, సురేష్, కళాశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు పాఠశాల కళాశాలలో విద్యార్థులకు, వివిధ గ్రామాల్లో ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఆయా పోలీస్ స్టేషన్స్ లో సబ్ ఇన్స్పెక్టర్స్, సర్కిల్స్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్స్, జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

**ఆసిఫాబాద్ డివిజన్ లో....**

**1.ఆసిఫాబాద్ లోని సెయింట్ జోన్స్ పాఠశాల**

**2. వాంకిడి - జెడ్పిహెచ్ఎస్, ఇందాని**

**3. కేరామెరి - ఆశ్రమ పాఠశాల, జరీ**

**4. జైనూర్ - ప్రభుత్వ జూనియర్ కళాశాల జైనూర్, రాసిమెట్ట, బూసిమెట్ట గ్రామ ప్రజలకు.**

**5. సిర్పూర్ యు- పంగిడి బాయ్స్ హాస్టల్, పంగిడి, బాబ్జీపేట్ గ్రామ ప్రజలకు.**

**6. లింగాపూర్- ఎంపీయూపీఎస్ మామిడిపల్లి**

**7. రెబ్బెన - టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్**

**8. తిర్యాని - ఆశ్రమ పాఠశాల రొంపల్లి అదేవిధంగా కాగజ్నగర్ డివిజన్లో అవగాహన కార్యక్రమాలులి**

**1. కాగజ్ నగర్ టౌన్ - ప్రభుత్వ జూనియర్ కళాశాల కాగజ్నగర్**

**2. కాగజ్నగర్ రూరల్ - మైనార్టీ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్,బలగల**

**3. ఇస్ గాం - జెడ్ పి హెచ్ ఎస్ గన్నారం, దుర్గా నగర్, గన్నారం ప్రజలకు.**

**4. దహేగాం - జడ్పీహెచ్ఎస్ చిన్న రాస్పల్లి**

**5. పెంచికల్పేట్ - కేజీబీవీ**

**6. కౌటాల - జెడ్పిహెచ్ఎస్ గుండాయిపేట్**

**7. సిర్పూర్ టి- జెడ్పిహెచ్ఎస్ సిర్పూర్ టి, చింతకుంట గ్రామ ప్రజలకు.**

**8. చింతల మానేపల్లి - దిందా ప్రాథమిక పాఠశాల, గూడెం, దిందా గ్రామాల ప్రజలకు.**

**9. బెజ్జూర్ - ఆశ్రమ పాఠశాల సోమిని పైన తెలిపిన పాఠశాల లేదా కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగి నష్టాల గురించి విద్యార్థులకు ఎస్సైలు సీఐల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. .**

## పాఠశాల ఆఫీస్ సబార్డినేట్ బైరి మోహన్ కు పదవి విరమణ



**- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆచి విజయేంద్ర**

కొడిమ్యాల జూన్ 30. తెలంగాణ పత్రిక. .జగిత్యాల జిల్లా కొడిమ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించిన ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా బైరి కృష్ణ మోహన్ సోమవారం పదవి విరమణ పొందారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు ఆచి విజయేంద్ర సన్మాన సభను ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ బైరి కృష్ణమోహన్ పాఠశాలకు 32 సంవత్సరాలుగా నిర్విరామంగా అంకితభావంతో ఆఫీస్ సబ్ ఆడినేటర్గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి మా పాఠశాలకు చేసిన సేవలను మరిచిపోలేమని కొనియాడారు.ఉద్యోగం పొందిన ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి పదవి విరమణ ఒక పండగ లాంటిదని అన్నారు.పదవి విరమణ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ విజయేంద్ర ఆధ్వర్యంలో ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ బైరి కృష్ణమోహన్ కు పూలబొకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.విద్యార్థులు నృత్యాలు చేసి అలరించారు.అనంతరం బైరి మోహన్,రమ దంపతులను అతిథులు,ఉపాధ్యాయులు, బంధువులు,విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచి విజయేంద్ర,ఉపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి,మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు పిడుగు ప్రభాకర్ రెడ్డి, చిలువేరినారాయణ,గడ్డం చంద్రమోహన్ రెడ్డి ,బైరి వెంకటి ,రాధ,వివిధ పాఠశాలల నుండి వచ్చిన మాజీ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,బంధువులు, ప్రజలు ,విద్యార్థులు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వికాసానికి కృషి చేస్తే గుర్తింపు




**-మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి.**

నంగునూరు, జూన్ 30 (తెలంగాణ పత్రిక):విద్యార్థుల వికాసానికి కృషిచేసే ఉపాధ్యాయులకు ఎల్లవేళలా గుర్తింపు ఉంటుందని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఆడెపు అశోక్ కుమార్ ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకుశాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగార్జున రెడ్డి చల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రావు, పెద్దగుండవెల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు నరసవ్వ, మాజీ ప్రధానోపాధ్యాయులు ప్రకాశం, వి.రత్నాకర్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అశోక్ బంధుమిత్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, నర్మెట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ అతి కొద్ది కాలంలోనే తన విద్యాబోధన, ఉన్నత వ్యక్తిత్వంతో విద్యార్థుల అభిమానాన్ని, ఉపాధ్యాయుల ఆప్యాయతను పొందారని చెప్పారు.చక్కటి బోధనతో విద్యాబుద్ధులు అందించి చివరి పని దినం వరకు ఉత్సాహంతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దిన అశోక్ సేవలు మరువలేనివన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న అశోక్ లేని లోటు అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు తీర్చలేనిదన్నారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన పూర్వ ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆ అశోక్ సేవలను కొనియాడారు. అశోక్ భావి జీవితంలో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నర్మెట పాఠశాల ఉపాధ్యాయ బృందం అశోక్ ను ఘనంగా సత్కరించి వీడ్కోలు అందించారు.

## ప్రధాని మోదీ విదేశీ పర్యటన..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. జులై 2వ తేదీ నుంచి ఎనిమిది రోజుల పాటు రెండు ఖండాల్లోని ఐదు దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శిస్తారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు, గ్లోబల్ సౌత్‌లోని కీలక దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.

# ఆదివాసులను అడవులనుండి దూరం చేయకండి...

**- ఆర్ఓఎఫ్ఆర్ సాగు భూముల్లో మొక్కలు నాటవద్దు...**
**- షెడ్యూల్ 5 ప్రకారం గిరిజనుల హక్కులు కాపాడండి.**
**- కేంద్రమంత్రి జుయల్ ఓరామ్ తో మాజీ ఎంపీ సోయం బాపురావు భేటీ..**




తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 30 :- ఆదివాసులను అడవుల నుండి దూరం చేసే జిఓ 49 ను రద్దుచేసి హరితహారం పేరిట పోడు భూముల్లో మొక్కలు నాటడం మానుకోవాలని మాజీ ఎంపీ సోయం బాపూరావు కేంద్ర ప్రభుత్వాన్నీ కోరారు. సోమవారం న్యూఢిల్లీలో గిరిజన సంక్షేమ వ్యవహారాల శాఖ మంత్రి జ్యూయల్ ఓరంను కలిసి తెలంగాణలో ఆదివాసుల సమస్యలను, ముఖ్యంగా పోడు భూములకు పట్టాలు, జీవో 49 అంశాలపై చర్చించి వినతి పత్రం సమర్పించారు. టైగర్ కన్జర్వేషన్ పేరిట ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా ను అడవుల నుండి గిరిజనులను దూరం చేసేందుకు అటవీ అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మిగతా టైగర్ జోన్లలో గిరిజనులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లాలో జీవో 49 కారణంగా 339 గ్రామాల ప్రజలపై పెను ప్రభావం చూపుతోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాపాడుతూనే అటవీ భూముల్లో హరితహారం పేరిట మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఆపివేయాలని మంత్రిని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీలోని షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనుల హక్కులకు భంగం కలిగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసి గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. గిరిజనులు గిరినేతలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు అందించేలా చూడాలని కోరారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరిస్తాం... మంత్రి జుయల్ ఓరం హామీ..ప్రభుత్వం చట్టాలు తీసుకొచ్చేటప్పుడు బహిరంగ విచారణ పేరుతో ప్రజల అభిప్రాయాలను సేకరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్టు సోయం బాపూరావు తెలిపారు. ఆదివాసి గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లకుండా చట్టాలను కాపాడుతామని, గిరిజనుల సంక్షేమం అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఏ ప్రభుత్వమైనా జీవోలు తీసేటప్పుడు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఈ విషయంలో సానుకూలంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సోయం బాపురావు వివరించారు. త్వరలోనే తెలంగాణలో పర్యటించి గిరిజనుల స్థితిగతులపై పరిశీలిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణను సస్పెండ్ చేయడం అన్యాయం, అమానుషం

**- ఆటవికం ,అనాగరికం , అనాలోచితం,**
**- అ ప్రజాస్వామికం వెంటనే విధుల్లోకి తీసుకోవాలి**
**- భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్!**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 30 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.వృత్తి పట్ల అంకితభావం, నిబద్ధత, నిజాయితీలు కలిగినిరంతర సేవా తత్పరత, మానవ సంబంధాలను పెంపొందింపజేస్తూ, ఫ్రెండ్లీ పోలీస్ కు అసలు సిసలైననిర్వచనమైన, అందరికీ ఆమోదయోగ్యుడు, బలహీనవర్గాలకు చెందిన ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శ్రీ బత్తుల సత్యనారాయణ ను, కేవలం అనాలోచితంగా కుల వివక్షతతో సస్పెండ్ చేయడం ఎంతో దుర్మార్గమని,అన్యాయమని ,ఆటవికమని ,అమానుషమని, అనాగరికమని, అప్రజా స్వామికమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని,లేకుంటే అభ్యుదయ వాదులను ప్రజాస్వామిక వాదులను అన్ని వర్గాల ప్రజలను సమాయత్తం చేసి ఉవ్వెత్తున ఉద్యమిస్తామని, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి ,సినీ గీత రచయిత ,గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్మరియు తెలంగాణ బాలోత్సవ్ వ్యవస్థాపక కన్వీనర్ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు.30 06 2025 నాడు ఆచార్య డాక్టర్ మద్దెల, పాత్రికేయ సోదరులకు మరియు సోషల్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బత్తుల సత్యనారాయణ, నాకు అత్యంత సన్నిహితులని,వృత్తి పట్ల ఎంతో అంకితభావం గౌరవభావం కలిగిన వ్యక్తి అని, కొత్తగూడెం ఒకటవ టౌన్ మరియు రెండవ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పని చేసినప్పుడు, వారితో ఏర్పడిన పరిచయం అనుబంధంగా మారిందని, స్టేషన్ కు వచ్చిన ప్రతి ఒక్క వ్యక్తిని, పేద గొప్ప తారతమ్యాలు లేకుండా, ఆహ్వానించి పలకరించి, విషయాలు క్షుణ్ణంగా తెలుసుకుని, బాధితులకు న్యాయం జరిగేటట్లుగా, విధులు నిర్వహిస్తూ, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలచే , అటు తనపై అధికారులతో సైతం అభినందనలు ప్రశంసలు పొందిఇక్కడి నుండి ఖమ్మం కు అక్కడి నుండి ఇల్లందుకు బదిలీ అయ్యి వెళ్ళి, ఫ్రెండ్లీ పోలీసింగ్ కు అసలైన నిర్వచనంగా విధులు నిర్వహిస్తున్నశ్రీ బత్తుల సత్యనారాయణ ను, ఒక కేసు విషయంలోనిందితులుగా ఉన్న అవతలిపక్షం వారిని స్టేషన్కు పిలిపించి అవమానపరచాడని, అగౌరవంగా ప్రవర్తించాడని, సరైన విచారణ కూడా జరిపించకుండా పై అధికారిగా ఉన్న వ్యక్తి, తన కులము నిందితులుగా పేర్కొన్న వారి కులము ఒకటి అయినందువలన,అంతేకాకుండా వారు ఎన్ఆర్ఐ.గా ఉన్నత స్థానంలో ఉన్నారని, అనాలోచితంగా, వివక్షతతో శ్రీ బత్తుల సత్యనారాయణ ను సస్పెండ్ చేయడం, పోలీసు వృత్తికే కళంకం తెచ్చిపెడుతుందని ఆచార్య డాక్టర్ మద్దెల అభిలషించారు. కరకు తేలిన, కఠిన, కర్కశ, పాషాణ కాకి వృత్తి అయిన పోలీసులపై, ప్రజలకు చులకన భావం అభద్రతాభావం ఉన్నాయని, ఇటువంటి నేపథ్యంలోనిజాయితీ గల నికార్సైన శ్రీ బత్తుల సత్యనారాయణ గారి లాంటి పోలీసు అధికారిని, సస్పెండ్ చేయడం ఎంతో అన్యాయమని, అది భారత రాజ్యాంగానికి విరుద్ధమని , తరాలు మారిన అంతరాలు



మారడం లేదని , మేధలు అంతరిక్షంలోకి వెళ్లిన ఎదలు సంకుచితత్వాల మురికిని కలిగి ఉంటున్నాయని ఆచార్య డాక్టర్ మద్దెల ఆవేదన వెలిబుచ్చారు.హండ్రెడ్ అక్యూస్డ్ మే బె ఎస్కేప్డ్ బట్ వన్ ఇన్నోసెంట్ షౌల్డ్ నాట్ బె పనిషడ్ ! అని చట్టం చెబుతున్నట్లుగానిర్దోషి అయిన శ్రీ బత్తుల సత్యనారాయణ గారిని వెంటనే విధుల్లోకి తీసుకొని పోస్టింగ్ ఇవ్వాలని,లేకపోతే భావ సారూప్యత కలిగిన అన్ని వర్గాల ప్రజలను సమాయత్తం చేసి, ఉద్యమాన్ని చేపడతామని ఆచార్య డాక్టర్ మద్దెల హెచ్చరించారుసత్యమేవ జయతే !ధర్మమే వ జయతే!! న్యాయమేవ జయతే!!!సర్వేజనా సుఖినోభవంతు!ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, ఎంఏబీఈడీ

# తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష విజయవంతం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 30) ఖమ్మం : తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రం లో కొత్త బస్టాండ్ ఎదురుగ సోమవారం నాడు ఒక్కరోజు శాంతియుత దీక్ష ను నిర్వహించడం జరిగింది . ఈ దీక్ష కార్యక్రమాన్ని సీనియర్ ఉద్యమకారుడు అర్వపల్లి విద్యాసాగర్ , సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహరావు లు దీక్ష లో కూర్చున్న ఉద్యమకారులకు పూల దండలు వేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా" కే.వి.కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కొన్ని హామీలను తమ మానిఫెస్టో లో ఆరు గ్యారంటీల పథకం లో ఆరో గ్యారంటీ గా ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడి కి 250 చ: గ: స్థలాన్ని , గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలను , అమరవీరుల కుటుంబాలకి 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యం నీ ఇస్తామని పొందుపరచడం జరిగినది కానీ అమలు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు తెలంగాణ ఉద్యమం వల్ల సర్వనాశనం అయ్యాయి . ఇక నైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారా లేదా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మా ఉద్యమకారుల తడాకా ఏంటో చూపించమంటారా అని హెచ్చరించారు . ఈ దీక్షకి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగు నరసింహారావు , ఏ.ఐ.ఎస్.ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ సంఘీభావాన్ని ప్రకటించారు . ఈ దీక్ష కార్యక్రమాన్ని పొలిటికల్ జేఏసీ మాజీ ఖమ్మం జిల్లా కన్వీనర్ కూరపాటి రంగరాజు నిమ్మరసం ఇచ్చి విరమించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ , బచ్చల పద్మా చారి , జడల వెంకటేశ్వరావు , గుండ్లపల్లి శేషగిరి , లింగనబోయిన సతీష్ , మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి , జ్వాల నరసింహా రావు , షేక్ అబ్బాస్ , కొండ్రు రజనీకాంత్ , ఎస్.డి. బురాన్ , ఆసిఫ్ , షేక్ నాగులు మీరా , భూక్యా శ్రీనివాస్ నాయక్ , పాలకుర్తి కృష్ణ , భట్టు రాజేందర్ నాయక్ , పెళ్ళూరు విజయ్ కుమార్ , రాచమల్ల ఉమయదవ్ , రెడ్డబోయిన




వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , రమాదేవి , మేరీ , గ్లోరి , అల్లిక సంతోష్ యాదవ్ , గాలి రాము గౌడ్ , ఇనుపనూరి శ్రీను , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , కామని అనంత లక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప రెడ్డి , పద్మ , యక లక్ష్మీ , అమరుడు వేణు గోపాల్ తండ్రి బాబు , షకీల్ , వి.సుందరావు , అంకాలు , రవి , సైదా , మంద వెంకటేశ్వర్లు , గాయకుడు రాము , తదితరులు పాల్గొన్నారు .

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు...

**- ఉద్యోగ విరమణ కాదు ఆరోగ్య రిత్య విరమణ.**
**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)జూన్30 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని, ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ కాదని ఆరోగ్యరీత్యా విరమణని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి చిట్టి రెడ్డి రవీందర్ రెడ్డి, ఏటూరు నాగారం ఎంపీడీవో రాజ్యలక్ష్మి, వాజేడు డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ లు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ 61 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అనంతరం కలెక్టర్ స్థాయి నుండి అటెండర్ స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందాల్సి ఉంటుందని, పదవీ విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గతంలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకే లబ్ది పొందే అవకాశం ఉండేదని నేడు పలు రకాలుగా లబ్ధి పొందే అవకాశం లభించిందని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా అధికారి వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని, అవే ప్రభుత్వ ఉద్యోగికి గౌరవం సంతృప్తి ఇస్తుందని అన్నారు. అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు. పదవి విరమణ పొందిన ప్రతి



ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన జీవితం ప్రారంభమవుతుందని, ఆరోగ్యం ఐశ్వర్యం జీవితంలో ముఖ్యమైన అని అన్నారు. క్రింది స్థాయి ఉద్యోగం నుండి ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడానికి ఉద్యోగం చేసే సేవలే గుర్తింపునిస్తాయని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కష్టంతో ఇష్టంగా ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు వారి జీవితాలు ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, మండల అధికారులు, సిబ్బంది, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్? విగ్రహావిష్కరణ కార్యక్రమంలో దొంగల చేతివాటం.. ముగ్గురి బంగారు గొలుసుల అపహరణ...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 30 నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్? బైపాస్? వద్ద డీఎస్? విగ్రహావిష్కణ కార్యక్రమంలో దుండగులు చేతివాటం ప్రదర్శించారు. రూరల్? ఎస్సై ఆరిఫ్? తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం విగ్రహావిష్కణలో పాల్గొన్న ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక రియల్? ఎస్టేట్? వ్యాపారి మెడలో నుంచి దుండగులు గోల్డ్? చైన్లను తస్కరించారు.ముగ్గురి వద్ద కలిపి సుమారు 5 తులాల వరకు బంగారు గొలుసులు చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రమాదాల నివారణకు డివైడర్ గుర్తింపు బోర్డుల ఏర్పాటు




కల్లూరు జూన్ 30(తెలంగాణ పత్రిక): కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న రాష్ట్ర ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్ లకు ఎటువంటి బోర్డు లు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.ముఖ్యంగా రాత్రి సమయాలలో భారీ వాహనాలు డైరెక్ట్ గా డివైడర్ పైకి ఎక్కి ప్రమాదాలకు గురి అయి ధ్వంసమైన వాహనాలు ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాలతో కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు సోమవారం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న డివైడర్ గుర్తించి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సెంట్రల్ పోలీసు ట్రాఫిక్ బోర్డుల కు మరమ్మత్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని గుర్తించిన వాహనదారులు,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ గా మద్దిశెట్టి



సత్తుపల్లి, జూన్ 30(తెలంగాణ పత్రిక) ఎన్సీపీ పార్టీ అధిష్ఠానం న్యూ ఢిల్లీ కార్యాలయం నుండి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ పార్టీ అధ్యక్షులు అజిత్ దాదా నుండి ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు కి ఫోన్ ద్వారా త్వరలో జరగనున్న పంచాయితీ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో పార్టీ తరపున తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ గా నియమిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నియామక పత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు, మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ దాదాకి, పార్లమెంటరీ ఉమెన్స్ ఎంపవర్మెంట్ కమిటీ సభ్యురాలు, ఎంపీ సునైత్ర పవార్ కి, ?ఎన్సీపీ పార్టీ యూత్ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మకి, ?ఎన్సీపీ యూత్ నేషనల్ జనరల్ సెక్రటరీ యశ్ పవార్ కి, పార్టీ అధిష్టానానికి భాద్యతలు ఇచ్చిన సందర్బంగా మద్దిశెట్టి సామేలు ధన్యవాదాలు తెలిపారు.

# గత 30 నుండి 40 ఏళ్ళుగా ఉపయోగిస్తున్న రోడ్ ను ప్రైవేట్ ప్రాపర్టీ అని మూసి వేయడం ఇంతవరకు సబబు..

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్..**









రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 30, (తెలంగాణ పత్రిక) మాదాపూర్ డివిజన్, నవభారత్ నగర్ కాలనీ ప్రజలు గత 30 నుండి 40 ఏళ్ళుగా ఉపయోగిస్తున్న నవభారత్ నగర్, కాకతీయ హిల్స్ రోడ్ ను ప్రైవేట్ ప్రాపర్టీ అని కొందరు వ్యక్తులు ప్రజల రాకపోకలను నిలిపివేస్తూ రోడ్ ను మూసివేయడంవల్ల ప్రజలను రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయగా, కాలనీ ప్రజలు ,స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ , ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత్ నగర్ కాలనీ వాసులు దాదాపు 40 ఏండ్లుగా కాకతీయ హిల్స్ కాలనీ మీదుగా వెళ్లే రోడ్ ను ఉపయోగిస్తున్నారని, మేము గతంలో కాలనీ సమస్యలపై మరియు పాదయాత్ర సమయంలో కూడా అదే రోడ్ ను ఉపయోగిస్తున్నారని , ఇప్పుడు అది ప్రైవేట్ ప్రాపర్టీ అని రాత్రికి రాత్రి ఇరువైపుల రోడ్ ను మూసివేసి మీకు వేరెవైపు నుండి రోడ్ మార్గం చూపిస్తామని నెలలు గడుస్తున్న ప్రత్యామ్నాయ రోడ్ ను ఏర్పాటు చేయకపోగా ఇంతవరకు ఉన్న రోడ్డు ను మూసివేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు, ఆ ప్రైవేట్ ప్రాపర్టీ యజమానితో మాట్లాడడం జరిగిందని, 10 రోజుల్లో కాలనీ వాసులకు రోడ్ సౌకర్యం కల్పించాలని ,లేనిపక్షంలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి గారితో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగిందన్నారు, జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు, ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు తెరిచే పోరాటం చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ,ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాక్రిష్ణ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ, సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి,సుమన్ నాయక్, సెక్రటరీ సత్యనారాయణ, లక్ష్మణ్, వినోద్, గణేష్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, సాయి, స్థానిక కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ప్రభుత్వంలో అటు అభివృద్ధి ఇటు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమవుతుంది

**- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**
**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ లో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



సత్తుపల్లి, జూన్ 30 (తెలంగాణ పత్రికఇందిరమ్మ ప్రభుత్వంలో అటు అభివృద్ధి ఇటు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమవుతుంది అని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడుతూ అబద్ధాలు, మోసాలతో గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ ఈరోజు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడటానికి బిఆర్ఎస్ నాయకులకు సిగ్గుగా అనిపించడం లేదా? అని అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని, ఖమ్మం జిల్లా ముగ్గురు డైనమిక్ మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి ల సహకారంతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాము అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలోనే మన తెలంగాణ రాష్ట్రం అన్నారు. రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ రైతు రుణమాఫీ చేసాం అన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం అన్నారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తున్నాము అన్నారు. ప్రతి పేదవాడికి చిరకాల కోరిక అయిన ఒక ఇల్లు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమం చేపట్టి ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్ల ఇచ్చి వారి అకౌంట్లో డబ్బులు కూడా జమ చేయడం జరుగుతుంది అన్నారు. రైతే దేశానికి వెన్నెముక అనే విధంగా వారు పండించిన సన్నధాన్యంకు కింటాకు 500 రూపాయలు చొప్పున రైతన్నలకు బోనస్ ఇవ్వటం జరిగింది అన్నారు. ఈరోజు రైతన్నలకు పెట్టుబడి సమయంలోనే కేవలం 9 రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున వారి అకౌంట్లో జమ చేసిన మన ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. హాస్టల్లో చదువుకునే విద్యార్థుల యొక్క మంచి ఆహారం కోసం డైట్ చార్జీలు పెంచడం జరిగింది అన్నారు. ఆడపిల్లలకు 200% కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగింది అన్నారు. మహిళా శక్తి కింద డ్వాక్రా మహిళలకు బస్సులు ఇచ్చి, మహిళా శక్తి క్యాంటీన్ నిర్మించి మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకీ ప్రభుత్వం తోడ్పడుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు కూడా మంచి ఆహారం తినాలి ఆర్థికంగా నష్టం కష్టాలు వున్న కానీ పేదల సంక్షేమం కోసం ముందు అడుగు వేసి ప్రతి మనిషి కీ 6 కేజీలు చెప్పున ఇవ్వటం జరుగుతుంది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి, జిల్లాలో 100% గెలిచే ముఖ్యమంత్రి గారికి గిఫ్ట్ గా ఇవ్వాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్న ప్రతి ఇంట్లో ప్రతి వ్యక్తికి చేరవేసే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలి అన్నారు. సోషల్ మీడియాలో దుష్ట ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ వాళ్లకి దీటుగా సోషల్ మీడియాలో సమాధానం చెప్పాలి అన్నారు. మా ఎన్నికల్లో మీరు అలాగైతే కష్టపడ్డారో నేడు మీకోసం మేము అలాగే కష్టపడతాం, ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నా మాకు చేర వేయండి ప్రతి సమస్య తీర్చే బాధ్యత మాది అన్నారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సమ్మచిత స్థానం కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని మాటిస్తున్నాము అన్నారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎంజేఏ జిల్లా నూతన కమిటీ ఎన్నిక...

**- అధ్యక్షుడుగా చంద శ్రీనివాస్**
**- ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్**





మహబూబాబాద్ జూన్ 30(తెలంగాణ పత్రిక)తెలంగాణ మాల జర్నలిస్ట్ అసోసియేషన్(టి ఎంజెఏ)ద్వితీయ వార్షికోత్సవం నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రగతి పబ్లిక్ స్కూల్లో ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ అధ్యక్షతన మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎంజెఏ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా అనుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా తిరిగి రెండవసారి చందా శ్రీనివాస్(మహబూబాబాద్), ప్రధాన కార్యదర్శిగా బేతమల్ల సహదేవ్(కురవి), గౌరవ అధ్యక్షులుగా బొడ్డు అశోక్(నెల్లికుదురు), జిల్లా అధికార ప్రతినిధిగా దార్ల బాస్కర్ (ఇనుగుర్తి), ఉపాధ్యక్షులుగా గాజుల రవి(కేసముద్రం), గండమల్ల రోశయ్య(కురవి), అనపర్తి వీరన్న(దంతాలపల్లి), బేతమల అశోక్(నరసింహుల పేట), వెలిశాల శ్యామ్(తొర్రూర్), సహాయ కార్యదర్శిలు గా బండ రాజ్ కుమార్(మహబూబాబాద్), గండమల్ల రామకృష్ణ( మహబూబాబాద్), మెర్గు సంజీవ(మరిపెడ), కోశాధికారిగా సందా అనిల్(నెల్లికుదురు), ప్రచార కార్యదర్శులుగా కొప్పుల శ్రీనివాస్(కురవి), చదల యాకాంతం(నెల్లికుదురు), సలహాదారులుగా గులగట్టు దాసు(దంతాలపల్లి), పల్లె యాకాంతం(తొర్రూర్), చిలువేరు ఉపేందర్( నరసింహుల పేట)ల తోపాటు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. త్వరలో కురవి, గూడూరు, కొత్తగూడ, గంగారం తదితర మండలాల్లో నూతన కమిటీలు వేయనున్నట్లు నూతన జిల్లా కమిటీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బివైఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడం గర్వంగా ఉంది

**- న్యూ ఢిల్లీ జాతీయ ప్రధాన కార్యదర్శి భారతీయ యువ సేవా సంఘ్ డా. అడ్వ. సౌరవ్ దాస్**



సత్తుపల్లి, జూన్ 30 (తెలంగాణ పత్రిక)యువశక్తి దేశ భవిష్యత్తుకు పునాది అని విశ్వసించే భారతీయ యువ సేవా సంఘ్ (బివైఎస్ఎస్) న్యూ ఢిల్లీ తరపున, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఒక మహత్తర నియామకాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నట్లు న్యూ ఢిల్లీ జాతీయ ప్రధాన కార్యదర్శి భారతీయ యువ సేవా సంఘ్ డా. అడ్వ. సౌరవ్ దాస్ తెలిపారు. మా సంస్థ, భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎమ్ఎస్ఎమ్ఇ, మంత్రిత్వ శాఖలతో అనుబంధంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. మా జాతీయ అధ్యక్షులు, గౌరవనీయులు ఎస్. భరణి బాలకృష్ణన్ ఆదేశానుసారం మద్దిశెట్టి సామేలుని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించినట్లు తెలియజేయుటకు ఎంతో ఆనందిస్తున్నామన్నారు. సమాజ సేవ, యువజనుల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతీయ యువ సేవా సంఘ్ కుటుంబంలోకి మద్దిశెట్టి సామేలు కి సాదర స్వాగతం అన్నారు. వారి అపారమైన అనుభవం, నిబద్ధత సంస్థ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని మేము దృఢంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు. యువజన కార్యక్రమాలను నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, స్థానిక కార్యక్రమాలలో బివైఎస్ఎస్ కి ప్రాతినిధ్యం వహించడం మద్దిశెట్టి సామేలు జాతీయ ప్రధాన కార్యదర్శి (ఆధ్వర్యంలో) డా. అడ్వ. సౌరవ్ దాస్ కి రిపోర్ట్ చేస్తారని తెలిపారు. ఈ నియామకం ద్వారా తెలంగాణలో యువజనుల సాధికారత , దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని బివైఎస్ఎస్ ఆశిస్తోంది అన్నారు. “దేశం కోసం యువత – యువత ద్వారా దేశం” అనే నినాదంతో మేము ముందుకు సాగుతున్నామన్నారు. ఈ మహత్తర ప్రయాణంలో మద్దిశెట్టి సామేలు కి మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 30 (తెలంగాణ పత్రిక) రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అధికారులు అన్నారు. ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రఘు, వెంకటరమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం యువ రచయితకు అరుదైన గౌరవం

**-డాక్టర్ గండు హరి కిషోర్ మహాన్**

తెలంగాణ పత్రిక, జూన్ 30 ఖమ్మం స్టాపర్/వైరాఖమ్మం జిల్లాకు చెందిన యువకుడికి దేశ రాజధాని హస్తిన లో రెండు అరుదైన పురస్కారాలు వరించాయి..ఒకవైపు సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించిన తొలి యువకుడిగా మరోవైపు ఆస్ట్రాలజీ న్యూమరాలజీ ఫేస్ రీడింగ్ తనదైన విభాగాలలో అందేవేసిన చేయి వలె సుప్రసిద్ధ యువ ఆస్ట్రాలజిస్ట్ గా తెలంగాణ బిడ్డ ఖమ్మం జిల్లా వాసి అనేక అంతర్జాతీయ జాతీయ అవార్డులు పొందారు..తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ గండు హరి కిషోర్ 2011లోనేషనల్ సాన్స్క్రిట్ యూనివర్సిటీ తిరుపతిలో సంస్కృత పురాణ ఇతిహాస విభాగం శివపురాణం, ధార్మికతత్వాలు అనే అంశంలో భారతదేశంలోనే పిహెచ్ డి పట్టా పొందిన తొలి యువకుడుగా,తెలంగాణ బిడ్డ డాక్టర్ గండు హరికిషోర్ ఖ్యాతి గడించారు..సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించి, రచయిత, ఆస్ట్రాలజిస్ట్, న్యూమరాలజిస్ట్, ఫామిస్ట్, ఫేస్ రీడర్, విభాగాలలో నిష్ణాతులుగా అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన డాక్టర్ గండు హరి కిషోర్ కు దేశ రాజధాని ఢిల్లీలోని షాహ్ ఆడిటోరియంలో శనివారం ప్రపంచ సాంస్కృతిక అండ్ పర్యావరణ,పరిరక్షణ, కమిషన్ అంతర్జాతీయ సంస్థ



ఆధ్వర్యంలో భారతీయ పద్మభూషణ్, సాహిత్య సేవా రత్న సమ్మాన్ అవార్డును రిటైర్డ్ లెఫ్ట్ నె%శి%ట్ కల్నల్ త్యాగి, బాలీవుడ్ యాక్టర్ విందు ధారా సింగ్, రష్మీ సింగ్ ఐఎఎస్, చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు.. ఈ సందర్భంగా అవార్డుల గ్రహీత గండు డాక్టర్ గండు హరి కిషోర్ మాట్లాడుతూ..దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ సంస్థ 2 అవార్డులను తనకు వరించడం మాటల్లో చెప్పలేనిదని, నా సేవలు పట్ల ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని అన్నారు. తనను వెన్నుగట్టి ప్రోత్సహిస్తున్న వారికి శ్రేయోభిలాషులకు, జర్నలిస్టులకు మిత్రులకు తన గురువులకు రాజకీయ విశ్లేషకులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఇతర ఉన్నతాధికారులకు ఈ అవార్డును అంకితం చేసిన ముఖ్య అతిథులకు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు..ప్రపంచ దేశాల నుంచి వివిధ విభాగాలలో నిష్ణాతులైన వారికి అందజేసే పురస్కారాలు మన ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరికిశోర్ కు వరి%శి%చడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



**- గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి**

గజ్వేల్, జూన్ 30,(తెలంగాణ పత్రిక):ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి అన్నారు. గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దూరి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇళ్లు లేని పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు అల్లం బాల్ రెడ్డి, బిసిడి మైపాల్ రెడ్డి, గొండ్ల వెంకట్, పంగరాములు, మద్దూరి దయానంద రెడ్డి , బయ్యారం గ్రామ ప్రజలు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, కార్గిల్లా నరసింహారెడ్డి, నాగరాజు రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కయ్యం ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ అనురాధ ప్రభాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలతో కూడిన మెనూ పాటించలి

దోర్నకల్ జూన్ 30(తెలంగాణ పత్రిక) మరిపెడ మండల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంఈఓ అనితాదేవి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం బడిబాటలో వచ్చిన న్యూ అడ్మిషన్స్, ఎఫ్ ఆర్ ఎస్ %చ% ఎండిఎం యాప్ లో అటెండెన్స్ నమోదు, తరగతివారీ, విషయవారీ అభ్యసన ఫలితాల గుర్తింపు మరియు సాధన, వర్క్ బుక్స్ %చ% కాపీ రైటింగ్స్ ద్వారా పఠన, లేఖనా సామర్థ్యములను సాధన, బేస్ లైన్ టెస్ట్ ద్వారా వెనకబడిన విద్యార్థుల గుర్తింపు, యాక్షన్ ప్లాన్ ద్వారా మిడ్, ఎండ్ లైన్ వరకు వారు కనీస అభ్యసన సామర్థ్యములు సాధించేలా చూడడం, మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలతో కూడిన మెనూ పాటించడం, స్కూల్ విజిటింగ్స్, తనిఖీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పి టి ఎం ద్వారా పేరెంట్స్ ఇచ్చిన సలహాలు, సూచనలు పాటించడం, వారికి వారి పిల్లల చదువు విషయంలో ఖచ్చితమైన హామీ ఇవ్వడం వంటి విషయాలపై చర్చిస్తూ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం



జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథి గా హాజరైన ఎంపీడీవో విజయ మాట్లాడుతూ నాణ్యమైన చదువును నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడం మన ప్రధాన భాధ్యతని, డ్రాప్ అవుట్స్ విద్యార్థులను తప్పనిసరిగా టాస్ ద్వారా ఓపెన్ %అ% కట్టించాలని, వయస్సు రీత్యా ఓపెన్ టెన్త్ కు అర్హత లేని బాలికలను కేజీబీవీలో చేర్పించి బాలికా విద్యను ప్రోత్సహించాలని, ఉపాధ్యాయులంతా సమయపాలన తప్పకుండా పాటించాలని కోరారు. మరొక అతిథి ఏపీఎం గారు మాట్లాడుతూ మరిపెడ మండలంలో 3000 మంది నిరక్షరాస్యులుగా గుర్తించామన్నారు. వీరందరినీ జూలై ఏడో తారీఖు లోపల ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయడానికి కావాల్సిన టెక్నికల్ సపోర్ట్ ఇచ్చి సహకరించాలని కోరారు. రెండో జత యూనిఫాం క్లాత్ ను ఈరోజు ఎం ఆర్ సి నుండి తీసుకుంటున్నామని జూలై నెలాఖరు వరకు కుట్టించి పాఠశాలకు అందిస్తామని చెప్పారు.

# సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలిని ఎమ్మెల్యేలు

**మాణిక్ రావు చింతా ప్రభాకర్ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఇతర నాయకులతో కలిసి సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

జహీరాబాద్ ప్రతినిధి జూన్ 30 (తెలంగాణ పత్రిక)సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలిని ఎమ్మెల్యేలు మాణిక్ రావు చింతా ప్రభాకర్ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఇతర నాయకులతో కలిసి సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో మాట్లాడి అందిస్తున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారుఅనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్ రావుఘటన జరిగి ఐదు గంటలు గడుస్తున్నా సహాయక చర్యలు అందించడంలో కుటుంబ సభ్యులకు వివరాలు తెలపడంలో వైఫల్యం అంటూ ప్రభుత్వంపై ఆగ్రహించారు పెద్ద పేలుడు జరిగి 8 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ప్రమాదం జరిగే సమయంలో కంపెనీలో మొత్తం 140 మంది పని చేస్తున్నట్లు తెలుస్తున్నదిమొత్తం నాలుగు అంతస్తుల భవనం కుప్పకూలింది8 మంది మృతి చెందగా దాదాపు 26 మందిని పలు ఆసుపత్రులకు తరలించారుమిగతా వారి పరిస్థితి తెలియరావడం లేదు ఎంత మంది బయటికి రాగలిగారు అనేది అర్థం కాని పరిస్థితికుటుంబ సభ్యులు వచ్చి ఆందోళన చెందుతున్నారు తమవారి జాడ చెప్పాలని అధికారులను వేడుకుంటున్నారుకుటుంబ సభ్యులకు వివరాలు తెలిపే ప్రయత్నం చేయాలని కలెక్టర్ ఎస్పీ కలిసి చెప్పానుఇతర రాష్ట్రాల వారు ఇక్కడ



పని చేస్తున్నారు కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారుప్రమాదం జరిగి 5 గంటలు గడుస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదికంట్రోల్ రూం పెట్టండి కామన్ ఫోన్ నెంబర్ పెట్టండి అని అధికారులకు సూచించానుప్రమాదం జరిగి 5 గంటలు అవుతున్నది ఏం చేస్తున్నరు?వివరాలు తెలియక కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నరు?ప్రమాదంలో చిక్కుకున్న వారి జాడ వెతికేందుకు ఎన్డీఆర్ఎఫ్ అద్భుతంగా పని చేస్తున్నదికానీ ఇర్రెస్పాన్సిబుల్ గా ప్రభుత్వం అధికార యంత్రాంగం పని చేస్తున్నదిప్రత్యేక అధికారులను పెట్టుకోండి అటెండెన్స్ లిస్ట్ పెట్టుకోండిడ్యూటీలో ఎంత మంది ఉన్నరు అంటే కలెక్టర్ ఒక లెక్క ఎస్పీ ఒక లెక్క చెబుతున్నారు5 గంటల నుంచి ఏ వివరాలు లేవు బాధ్యత రాహిత్యంగా పని చేస్తున్నది ప్రభుత్వం ఏడాదిలో మూడో సంఘటన జరగటం దురదృష్టకరంప్రభుత్వ నిర్లక్ష్యం ఉంది సేఫ్టీ మెజర్స్ తీసుకోవడంలో ఫెయిల్యూర్నిపై పూర్తి స్థాయి విచారణ జరపాలిఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే కాపాడే విధంగా చర్యలు రూపొందించాలిచనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా కతగాత్రులకు మంచి వైద్యం అందించి 50లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం

# ఇరువురు సీఐలకు ఘన సన్మానం



**- బదిలీపై వెళ్తున్న సిఐ కి వీడ్కోలు సన్మానం.**

**- బాధ్యతలు చేపట్టిన సిఐకి ఘన సన్మానం.**

హుజురాబాద్ జూన్ 30 (తెలంగాణ పత్రికసోమవారం రోజు జమ్మికుంట రూరల్ సిఐ గా లక్ష్మినారాయణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బదిలీపై వెళుతున్న జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్ ని వీడ్కోలు సన్మానం చేయడం జరిగింది రెండు సంవత్సరాలు సంపూర్ణంగా ఇటువంటి ఆటంకాలు లేకుండా విధులు నిర్వహించిన సిఐ కి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేశిని కోటి,సుంకరి రమేష్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి,దాన్ రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణ, వనపర్తి రెడ్డి,అమర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# “గ్రీవెన్స్ డే” లో జిల్లా ఎస్పీ కి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు

**- భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 30 (తెలంగాణ పత్రిక)గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఆదేశించారు.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు వారి సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం



పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా తగిన విచారణ భాధితులకు న్యాయం చేకూర్చడం జరుగుతుందని తెలియజేశారు.

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై రమాకాంత్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 30 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మైనర్ డ్రైవింగ్ పైన స్పెషల్ డ్రైవ్ ను ఎస్సై రమాకాంత్ నిర్వహించారు ఇట్టి స్పెషల్ డ్రైవ్ లో మైనర్ నడిపిన బైక్ లకి జరిమానా విధించి, మైనర్లకు బండిని ఇవ్వవద్దని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు, ఇకముందు ఎవరైనా మైనర్లు బండి నడిపితే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై రమాకాంత్ హెచ్చరించారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 30 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 127 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ.రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన



**- మండల విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు**

నర్సంపేట జూన్ 30 తెలంగాణ పత్రిక దుగ్గొండి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆయన సందర్శించి భోజన వసతులు గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు .అలాగే మధ్యాహ్న భోజన ఏజెన్సీని ప్రశంసించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి పిటి ఐలయ్య ఉపాధ్యాయులు లీలావతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హిమాంనగర్ లో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు వ్యక్తులు మృతి





ఏనుకూరు (తెలంగాణ పత్రిక) జూన్ 30 టు వీలర్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులని అశోక్ లేలాండ్ వాహనం ఢీ కొట్టింది ఈ ఘటన ఏనుకూరు మండలం హిమాంనగర్ గ్రామంలో చోటు చేసుకుంది పోలీసులు కథనం ప్రకారం మండల పరిధిలోని హిమాంనగర్ పల్లె ప్రకృతి వనం సమీపంలో ఏనుకూరు వైపు నుండి పల్సర్ వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను జూలూరుపాడు వైపు నుంచి వస్తున్న అశోక్ లేలాండ్ వాహనం ఢీకొట్టింది దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న హెూంగార్డు ఇమ్మడి రఘుపతి తో పాటు మరో వ్యక్తి రాజేష్ తీవ్ర గాయాలయ్యాయి మెరుగైన వైద్య చికిత్స కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు కొత్తగూడెం హెడ్ క్వార్టర్ లోని హెూంగార్డుగా రఘుపతి విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఏనుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# కార్పొరేట్ సంస్థలకు అడవులను కట్టబెట్టేందుకే జీవో 49

**- గిరిజన మంత్రులు స్పందించకపోవడం అన్యాయం**

**- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్**

పినపాక,, జూన్ 30(తెలంగాణ పత్రిక)ఆదివాసీలను వెళ్లగొట్టేందుకే కొమరంభీం టైగర్ కారిడార్ అని, కార్పొరేట్ సంస్థలకు అడవులను కట్టబెట్టేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 49 జీవోను తీసుకొచ్చాయని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్ మండిపడ్డారు . సోమవారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో జీవో నెంబర్ 49 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిరసన చేశారు. ఆదివాసీలు నివసిస్తున్న, వారు సాగు చేస్తున్న భూముల నుంచి వెళ్లగొట్టేందుకే కొమరంభీం టైగర్ కారిడార్‌ను కేంద్ర తెచ్చాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ అటవీ విధానం ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల హక్కులను కాలరాస్తున్నదన్నారు. అటవీ, ఖనిజ సంపదను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. అటవీ ప్రాంతంలోని ఆదివాసీలను అక్కడి నుంచి వెళ్లగొట్టి టైగర్ కారిడర్‌ల



పేరుతో భూములను తీసుకొంటుందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 49ను తీసుకు వచ్చి జిల్లాలోని గిరిజనులకు, గిరిజనేతరులకు, రైతులుకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆసిఫాబా ద్, సిర్పూర్ నియోజక వర్గాల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటించ డంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందన్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ రోడ్లకు కనీసం మరమ్మతులు కరువయ్యాయని, కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అనుమతులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. జీవో నంబర్ 49పై



ఆదివాసులు ఆందోళన చేస్తుంటే గిరిజన మంత్రులు సంప్రదించకపోవడం అన్యాయమన్నారు. జీవో నంబర్ 49ను ప్రభుత్వం రద్దు చేసేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం సుమారు రెండు కిలోమీటర్లు జీవో నెంబర్ 49 రద్దు చేయాలని సీపీఎం నాయకులు, గిరిజనులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మడివి రమేష్, ఆదివాసి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల తనిఖీకి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి

డోర్నకల్ జూన్ 30 (తెలంగాణ పత్రిక) బకాయి బిల్లుల చెల్లింపు కొరకు త్వరలో ఉద్యమ కార్యాచరణటీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి టీఎస్ యూటీఎఫ్ కురవి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం అధ్యక్షులు పి మంజుల అధ్యక్షతన ఎంపీ పీఎస్ రాజోలు లో జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కోసం డిఈఓ, డిప్యూటీ ఇఒ, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను వినియోగించు కోవాలని డిమాండ్ చేశారు. అవసరమైన చోట కొన్ని అదనపు పోస్టులను మంజూరు చేయాలని, ప్రత్యేక యంత్రాంగం ద్వారా మాత్రమే పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయులను పర్యవేక్షణ కోసం వినియోగించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ప్రత్యామ్నాయంగా ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల పర్యవేక్షణకు ఎంఈఒ తో



పాటు అకడమిక్ పోస్టును అదనంగా సృష్టించాలన్నారు .ఉన్నత పాఠశాలల పర్యవేక్షణకు రెవెన్యూ డివిజనుకు ఒక ఉప విద్యాధికారిని నియమించాలన్నారు .అన్నిజిల్లాలకు రెగ్యులర్ డిఈఒ లను నియమించాలని కోరారు .ఉపాధ్యాయులను తనిఖీ అధికారులుగా నియమిస్తే క్యాడర్ సమస్యలు వస్తాయన్నారు. గతం లో మండల రిసోర్స్ పర్సన్స్ గా ఉపాధ్యాయులను నియమించినప్పుడు,వచ్చిన ప్రతికూల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మరొక సారి అటువంటి విఫల ప్రయోగాన్ని ఉపసంహరించు కోవాలని అన్నారు. ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగుల పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని, పెండింగ్ లో ఉన్న డి ఎ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రకటించని పక్షంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, మండల ప్రధాన కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు ఏ రమ్య, ఎస్కే అష్మత్ పాషా , డి ఎస్ శ్రీనివాస్ , భవాని , విజయరాణి , దయ తబిత, సుభాషిణి , తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ పాఠశాలలతో ప్రైవేట్ పాఠశాలలు పోటీపడాలి...

**- ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం ముందుంది...**

**- పదవ తరగతి టాపర్ విద్యార్థులకు సన్మానించిన: రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి....**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్30:తెలంగాణ రాష్ట్రంలో, నిజామాబాద్ జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలలతో ప్రైవేట్ పాఠశాలలో పోటీ పడాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ సమీకృత సముదాయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి టాపర్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులతో ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పోటీ పడే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ఒక విద్యార్థిపై లక్ష రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని,ఆ ఖర్చు ఖర్చు కాదని పెట్టుబడి అని సీఎం.రేవంత్ రెడ్డి అన్నారని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు ఐఏఎస్ లు,ఐపీఎస్ లు, శాస్త్రవేత్తలు,డాక్టర్లు,పెద్ద పెద్ద మేధావులు అయ్యారని అన్నారు. అలాగే తన గురించి చెబుతూ చిన్నప్పటినుండి గవర్నమెంట్ పాఠశాలలో చదివిననని,డాక్టర్ వృత్తిలో రాణించానని, ప్రస్తుతం ఎమ్మెల్యే ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో మేధస్సును కలిగి ఉన్నారని,విద్యార్థులను తమ సొంత వారీగా పరిగణించి,వారికి అనుకూలమైన రీతిలో చదువు చెప్పి,గొప్పగా తీర్చిదిద్దాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపి, వారిని టాపర్ గా నిరూపించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు అనగా టాయిలెట్ రూములు,నీటి వసతి,దుస్తువులు,రాగి జావా వంటివి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు.సీఎం.రేవంత్ రెడ్డి విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి,అన్ని రకాలుగా విద్యార్థులకు ఆదుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా ఆ పాఠశాల సంబంధించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఎన్ రోల్మెంట్ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల సంబంధించిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల పదవ తరగతిలో టాపర్గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు శాలువాతో సన్మానించి,మెమెంటోలు అందజేశారు.సోమవారం పదవి విరమణ చేస్తున్న ఎంఈఓ లకి, ప్రధానోపాధ్యాయులకు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిసన్మానించారు.అనంతరం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ శాసనసభ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి,అదనపు కలెక్టర్,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్,రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ మానాల మోహన్ రెడ్డి, చైర్మన్ ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,జిల్లా గ్రంధాల చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి,డీఈఓ అశోక్, ఎంఈఓ లు,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాడబలిజల సమస్యలు పరిష్కరించాలి

**- పౌర సమాచార అధికారిని కలిసిన వాడబలిజ కులస్తులు**

పినపాక,, జూన్ 30(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్నటువంటి వాడబలిజ కులస్తులందరూ కలిసి సోమవారం రోజున మత్స్యశాఖ సంబంధిత అధికారి యం.డి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్ కలిసి శాలువాతో సత్కరించి,పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందించేటువంటి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని,ప్రతి ఒక్కరికి లైసెన్సులు రెన్యువల్ చేయాలని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి చెరువుల్లో, కుంటల్లో వేసే చేప పిల్లల పెంపకం,చేపల వేటపై సాంప్రదాయ మత్స్యకారమైన మాకు సర్వహక్కులు కల్పించాలని కోరారు.కొన్ని వేల సంవత్సరాలుగా మా తాత ముత్తాతల నుండి జీవనం సాగిస్తూ.. పుట్టి పెరిగిన మమ్మల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం జరిగేలా చూడాలని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షులు, తోట ప్రశాంత్,



ఉపాధ్యక్షుడు గౌర్ల మధు, ముఖ్య సలహాదారు పూజారి వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు,వెంబడి అర్జున్ రావు,పినపాక మండల అధ్యక్షులు గగ్గూరి ఖాదర్ బాబు, గగ్గురి సాంబశివరావు, తోట వెంకటేష్, బంద సర్వేశ్వరరావు, తోట రమేష్,తోట నారాయణ, జింక బాలకృష్ణ, తోట బాలకృష్ణ,తోట వెంకన్నబాబు, జింక బొందాలు ,తోట చంటి ,రమేష్, తోట నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా గ్రంధాలయ చైర్మన్ ను కలిసి సన్మానించిన పందిరి నాగిరెడ్డి.



కోదాడ : జూన్ 30 ( తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ను సూర్యాపేట లోని వారి కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, యంయస్ విద్యా సంస్థల సీఈఓ యస్ యస్ రావు, సిపియం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు,ఈ కార్యక్రమంలో రామాపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బారి వెంకన్న,యస్ఎఫ్ఐ నాయకులు జె.నరసింహారావు, పలువురు పాల్గొన్నారు.

## పదవి విరమణ తప్పనిసరి..

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 30 ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కి పదవీ విరమణ తప్పనిసరి అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రొడ్డ కుమారస్వామి సేవలు మరువలేనివని కొనియాడారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యకుడు, జమేదార్ రొడ్డ కుమారస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సన్మానించారు. రొడ్డ కుమారస్వామి రెవెన్యూ శాఖలో దాదాపు 32 ఏండ్లు సేవలు అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఫిబ్రవరి 2021 బదిలీపై వచ్చి, జమేదార్ గా సేవలు అందిస్తున్నారు. అనంతరం వారిని మెమెంటో , శాలువాలతో సన్మానించి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి డిఆర్డిఓ శేషాద్రి ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 25 క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యం స్వాధీనం

**- గాదిగూడ లో ఇద్దరిపై కేసు నమోదు, రిమాండ్.**
**- పక్క సమాచారంతో దాడి, రెండు కిరాణా షాపుల్లో ప్రభుత్వ రాయితీ బియ్యం స్వాధీనం.**
**- నార్నూర్ సిఐ పి ప్రభాకర్**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ– జూన్ 30 :–ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ లోని ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని అక్రమంగా పేదలకు అధిక ధరలకు అమ్ముతున్న ఇద్దరిపై గాదిగూడ మండల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్కు పంపడం జరిగిందని నార్నూర్ సిఐ పి ప్రభాకర్ తెలియజేశారు. గాదిగూడ మండల కేంద్రంలో కూర శివాజీ కిరాణా షాప్ నందు యజమాని కూర శివాజీ వద్ద 17.6 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం లభించిందని, చట్ట వ్యతిరేకంగా అమ్ముతున్న కారణంగా అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా లోకారి కే గ్రామం నందు షేక్ జావిద్ కిరాణా షాప్ నందు యజమాని షేక్ జావిద్ వద్ద తనిఖీ చేయగా 7.3 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం లభించిందని తెలిపారు. వీరి ఇరువురిపై వేరువేరుగా గాదిగూడ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయబడ్డట్టు తెలిపారు వీరిద్దరిని ఈరోజు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా రాయితీ బియ్యం తరలిస్తున్న నిలువ ఉన్న సమాచారాన్ని మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమం ద్వారా ప్రారంభించిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా మెసేజ్ చేసి సమాచారం అందించగలరని తెలిపారు.



## అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి ప్రజావాణికి 157 దరఖాస్తుల రాక

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 30 ప్రజావాణిలో వచ్చే అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 45, హౌసింగ్ శాఖకు 33, డీఆర్డీఓకు 15, జిల్లా విద్యాధికారి 11, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 10, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 8, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా పౌర సరఫరాల అధికారికి మూడు చొప్పున, ఫిషరీస్, జిల్లా సంక్షేమ అధికారి, ఈఈ నీటి పారుదల శాఖ, ఈఓ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎల్ డీ ఎం, ఈఈ పీఆర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ హ్యాండ్ లూమ్స్, మైనార్టీ, ఆర్ టీ సీ, జడ్పీ సీఈవో, ,సెస్, ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్పీ ఆఫీస్ కు ఒకటి చొప్పున వచ్చాయి. ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ హెచ్ జీ సభ్యులకు బీమాతో ఆర్థిక భరోసా

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- 37 మందికి రూ.38 లక్షల లోన్ బీమా చెక్కులు,**
**- ఇద్దరికి ప్రమాద బీమా రూ. 20 లక్షలు పంపిణీ**





రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 30 స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం బీమా కల్పిస్తూ ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలకు బీమా, సభ్యులకు ప్రమాద బీమా చెక్కులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ముస్తాబాద్ మండలంలో 14 మందికి రూ. 14,96,457, తంగళ్ళపల్లి మండలంలో ఒకరికి రూ. 30 వేలు, గంభీరావుపేట మండలంలో 8 మందికి రూ. 7,66,925, వీర్నపల్లి మండలంలో ఇద్దరికి రూ. 2,67,434, ఎల్లారెడ్డిపేట మండలంలో 12 మందికి రూ. 13,04,133 మొత్తం రూ. 38, 64,949 విలువైన చెక్కులు ఆయా స్వయం సహాయక సంఘాల బాద్యులకు అందజేశారు. ఇద్దరికి ప్రమాద బీమా పంపిణీఅలాగే ముస్తాబాద్ మండలంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు సభ్యులు ప్రమాదవశాత్తూ మరణించగా, వారికి నామిని లకు రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 20 లక్షల విలువైన చెక్కులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలి ఎన్ఆర్ ఎస్సి- ఐఎస్ఆర్ఓ శాస్త్రవేత శ్రీనివాస్






**- పీవీ విద్యానికేతన్ పాఠశాలలో "స్పేస్ ఆన్ వీల్స్" విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

మేడ్చల్ జూన్ 30 (తెలంగాణ పత్రిక):– నేషనల్ స్పేస్ డే 2025 సందర్భంగా మెడ్చల్ పట్టణంలోని పీవీ విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థుల కోసం "స్పేస్ ఆన్ వీల్స్" అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎన్ఆర్ సి %–% ఐఎస్ఆర్ ఓ విద్యార్థుల, ప్రజల ఓట్రిచ్ విభాగం అధిపతి డా. ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ "విద్యార్థులు ప్రయోగాత్మక పరిశోధనలతో తమ సృజనాత్మకతను వెలికితీస్తూ భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఎస్ఆర్ ఓ కార్యక్రమాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని టిఆర్ ఎస్ఎంఎ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, పాఠశాల డైరెక్టర్ శ్రీ కె. రమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యా అధికారి శంకరయ్య, ఎన్ఆర్ఎస్ సి శాస్త్రవేత్త డా. శ్రీనివాస్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో అంతరిక్ష విజ్ఞానం, ఐఎస్ఆర్ ఓ శాస్త్రీయ ప్రయోగాలపై ఆసక్తి పెంచి, ప్రాంతంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ విద్యకు నూతన దిశను ఇవ్వగలదని డా. శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. మండల విద్యాధికారి శంకరయ్య మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల శాస్త్రీయ విజ్ఞాన అభివృద్ధికి, సృజనాత్మకత పెంపునకు, భవిష్యత్తులో వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయి అన్నారు. పాఠశాల డైరెక్టర్ కె. రమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, అకాడమిక్ విద్యతో పాటు శాస్త్రీయ, సాంకేతిక అంశాలలోనూ విద్యార్థులు నైపుణ్యాలు సాధించేందుకు పాఠశాలలు నిరంతరం అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని, అంతరిక్ష మోడల్స్ను ఆసక్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ఎంఎ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి పి. గిరిబాబు, మండల కార్యదర్శి రాధాకృష్ణ, కీ లాబ్స్ సీఈవో కరిం ఇమ్రాన్, పాఠశాల డైరెక్టర్లు నరసింహులు గౌడ్, భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు ఇతరులు హాజరయ్యారు.

## కంజర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ జూన్ 30 : మోపాల్ మండలం కంజర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో చేపట్టిన పనుల గురించి ప్రధానోపాధ్యాయుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూ. 11.20 లక్షల నిధులు మంజూరు కాగా, తాగునీటి వసతి, విద్యుత్, ఫ్లోరింగ్ తదితర ప్రతిపాదిత పనులన్నీ పూర్తి అయ్యాయని హెచ్.ఎం గోపాలచారి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇంకా ఏమైనా వసతులు అవసరమైతే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఈఓ అశోక్, ఎంపీడీఓ రాములు తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి డి.శ్రీనివాస్ ?విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 30 నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్? బైపాస్? వద్ద సోమవారం దివంగత మాజీ మంత్రి డి.శ్రీనివాస్ ?విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. ఈ సందర్భంగా షబ్బీర్అలీ మాట్లాడుతూ...రాష్ట్రానికి జిల్లాకు డి శ్రీనివాస్ అందించిన సేవలు మరువలేనివి,డి ఎస్ కాంగ్రెస్ వాది కాంగ్రెస్ పార్టీలో పుట్టారు కాంగ్రెస్ పార్టీలో చనిపోయారు. అమిత్ షా తో విగ్రహావిష్కరణ చేసి ఆయన ఆత్మకు క్షోభ పెట్టారూ. డి.ఎస్.బీజేపీ లోకి వెళ్ళలేదు,కానీ డి.ఎస్.కు బీజేపీ రంగు పూసే ప్రయత్నం చేస్తున్నారు.ఆమిత్ షా నిజామాబాద్ వచ్చి అబద్దాలు చెప్పారు.బీజేపీయేతర రాష్ట్రాల పై అవినీతి ఆరోపణలు చేయడం అమిత్ షా కు అలవాటు.అధికారం చేతిలో ఉన్నాబి.ఆర్.ఎస్.అవినీతి పై 10 ఏళ్లుగా ఎందుకు చర్యలు తీసుకోలేదు.రాజకీయ ఆరోపణలు తప్ప తెలంగాణ కు బీజేపీ చేసిందేమీ లేదు.పసుపు బోర్డు కార్యాలయం ఎన్ని సార్లు ప్రారంభిస్తారు.కార్యాలయాలు ప్రారంభిస్తే రైతులకు ఏం వస్తుంది.దమ్ముంటే పసుపు కు 15 వేలు మద్దతు ధర ప్రకటించాలి. స్థానిక సంస్థ ఎన్నికలకు సాంకేతిక సమస్యలు ఉన్నాయి,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు వెళ్తాం.కిషన్ రెడ్డి తెలంగాణ కు ఒక్క ప్రాజెక్టు తేలేదు,కేంద్ర మంత్రులు గాలికి తిరుగుతున్నారు.గాలి మాటలు మాట్లాడుతున్నారు అని అన్నారు.

## ప్రైవేట్ పాఠశాల వద్దు -ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం



**- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..**
**- ఉల్లంపల్లి గ్రామంలో ప్రైవేట్ బస్సులను వెనక్కి పంపిన గ్రామస్తులు**

చిగురుమామిడి,జూన్30 (తెలంగాణ పత్రిక):ప్రైవేట్ పాఠశాల వద్దు,ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి వచ్చిన హుస్నాబాద్ సెయింట్ జోసెఫ్ స్కూల్ బస్సును,విస్డం ఇంగ్లీష్ మీడియం స్కూల్ బస్సులను అడ్డుకొని వెనక్కి పంపిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గ్రామస్తులు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతోపాటు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం,ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, స్కాలర్షిప్ లు సైతం ఇస్తుందని తెలిపారు.పిల్లల తల్లిదండ్రులు ఎవరు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,దాన్ని సామాజిక బాధ్యతగా చూడాలని గ్రామస్తులు పేర్కొన్నారు. ఉల్లంపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది పిల్లలు నేడు ప్రభుత్వ ఉద్యోగులుగా వివిధ స్థాయిలో స్థిరపడ్డారని,అలాంటి ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గ చూపడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన స్థలంలో గ్రామం నడిబొడ్డున పాఠశాల ఉందని, మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు ప్రస్తుతం ఉన్నారని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు కోరారు.విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోవడంతో పాఠశాల మూతపడుతుందని గ్రామస్తులంతా ఐక్యతతో ఉండి ప్రైవేటు బస్సులను దాదాపు గంటసేపు నిలిపి వేయడంతో విద్యార్థులను అక్కడే దింపి బస్సులు వెనక్కి వెళ్ళాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేని శివకుమార్,మాజీసర్పంచ్ కొత్త కైలాసం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధిక్ అలీ,స్కూల్ అసిస్టెంట్ కాళిదాస్, కరుణాకర్,రాజు,శ్రీనివాస్ రెడ్డి, మహిళా సంఘాల సిఏలు బుర్ర శ్రీలత,ఎలగందుల సాత్విక,వివో సంఘం అధ్యక్షురాలు లత, విజయలక్ష్మి,గ్రామస్తులు, కొత్త తిరుపతి,కానవేణి, ఓదయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# యధావిధిగా బస్సు సౌకర్యం కల్పించాలి

**- విద్యార్థులకు, కార్మికులకు ఇబ్బంది కలగకుండా చూడాలి**
**- బిజెపి నాయకులు కోల కృష్ణ గౌడ్**



ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 30 (తెలంగాణ పత్రిక)సిరిసిల్ల నుండి గన్నెవారిపల్లి, నామాపూర్ శివారు మోడల్ స్కూల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని సిరిసిల్ల డిపో మేనేజర్ కి కోల కృష్ణ గౌడ్ వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరిసిల్ల నుండి గన్నెవానిపల్లె, పోతుగల్ మీదుగా ముస్తాబాద్ నుండి నామాపూర్ శివారులోని మోడల్ స్కూల్ వరకు బస్సు సౌకర్యం ఉండేదని, ప్రతి రోజు 5 ట్రిప్పులు నడుస్తుండేదని, పోతుగల్ గ్రామములో ప్రధాన రహదారి పనులు చేపట్టినందున బస్సు ప్రయాణము ఆగిపోయి దీనితో సిరిసిల్ల జిల్లా కు వచ్చే ప్రయాణికులకు కార్మికులకు, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు బస్సు ప్రయాణం లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.ప్రస్తుతం పోతుగల్, గన్నెవానిపల్లే రోడ్డు నిర్మాణం పనులు పూర్తి అయినందున యధావిధంగా బస్సును నడపాలని డిపో మేనేజర్ కి తెలియజేశామని అన్నారు.కావున దయచేసి సిరిసిల్ల నుండి గన్నెవారిపల్లె, పోతుగల్ మీదుగా ముస్తాబాద్ నుండి నామాపూర్ గ్రామ శివారులోని మోడల్ స్కూల్ వరకు గతములో నడిపిన విధంగా 5 ట్రిప్పులు బస్సులు నడిపి ప్రజల సౌకర్యాలు తీర్చాలని డిపో మేనేజర్ ని కోరామని తెలిపారు.

# ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 30 :- ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన సురకంటి వెంకట్ రెడ్డి సోమవారం రోజు కుమారి పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహియించి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి కి ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ముందుగా పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులుగా అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దారని ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. వీరి వెంట మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, తుల శ్రీనివాస్, పిఏసీఎస్ చైర్మన్ రమేష్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.లి






# మల్లారెడ్డిపల్లి పెద్దమ్మ తల్లి గుడికి వంట పాత్రల బహుకరణ

వీణవంక ప్రతినిధి, జూన్ 30( తెలంగాణ పత్రిక) వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి గుడిలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వంటకు కావలసిన 30 కిలోల వంట పాత్ర 6500 రూపాయలవిలువ గల దానిని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి రజిత-రవి పటేల్ మాజీ 4 వ వార్డ్ మెంబర్ బహుకరణ చేసినారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న మాట్లాడుతూ... మేము అడగగానే ముందుకు వచ్చి వంట పాత్ర బహుకరించిన బండారి రజిత-రవి కి ధన్యవాదాలు తెలియజేస్తూ కృతజ్ఞత భావంతో శాలువాతో సన్మానించి అమ్మవారి చిత్రపటం, స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల



సమ్మన్న , ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు గంధం సుమన్,షాబొద్దీన్, దూలం నర్సయ్య, కనకం శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారు...






**- దేశ సంపదని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు..**
**- మతతత్వ రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదం..**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్**

పినపాక,, జూన్ 30(తెలంగాణ పత్రిక)కేంద్రంలో బిజెపి మతం ముసుగు లో రాజ్యాంగాన్ని రద్దుచేసి మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని , దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ అన్నారు సోమవారం స్థానిక శ్రామిక భవనంలో మండల స్థాయి రెండు రోజుల సిపిఎం రాజకీయ శిక్షణా తరగతుల సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు జండా ఆవిష్కరించారు ప్రిన్సిపాల్ గా సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు వ్యవహరించారు మతోన్మాదం -నేటి కర్తవ్యం అనే అంశాన్ని బోధించారు మతతత్వ రాజకీయాలు భారతదేశానికి పెను ప్రమాదంగా మారాయని అన్నారు మతం అనేది ప్రజల జీవన విధానంలో భాగంగా ఉందన్నారు ప్రజల మతాన్ని రాజకీయాలకు ఉపయోగించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు, కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు, మత తత్వాన్ని పెంచుతూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటున్న బిజెపిని గద్దె దించాలన్నారు, మతం ముసుగులో అదికారంలోకి వచ్చి దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని అన్నారు సిపిఎం మతానికి వ్యతిరేకం కాదని,మత ఉన్మాదానికి వ్యతిరేకం అన్నారు, ప్రజా సమస్యల పై , మతోన్మాదం పై రాజీలేని పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, జనతా ప్రజాస్వామిక విప్లవ సాదనే ధ్యేయం గా పార్టీ శ్రేణులు పని చేయాలన్నారు భారత దేశంలో జనతా ప్రజాస్వామిక విప్లవం సాధనకు కార్మిక, కర్షక ఐక్యతతో వర్గ పోరాటాలు ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, భారత దేశంలో కార్పోరేట్ మతతత్వ రాజకీయాలు దేశ సంపదను లూటీ చేస్తుందని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న పిట్టల నాగమణి బొల్లం రాజు కార్యవర్గ సభ్యులు తోట పద్మ కొండ్రుగౌరి పల్లపు నాగేశ్వరరావు గుండి భీమయ్య కుంజరాజు %ఎ%. లక్ష్మణరావు ఆర్ శీను. సారిక. ఎస్కే కతేజ రవీందర్ నైనారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని అరికట్టాలి

**- బుక్ స్టాల్స్ తో.. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు కుమ్మక్కు.**
**- బీజేవైఎం అధికార ప్రతినిధి గణేష్**



హుజురాబాద్ జూన్ 30 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయని కరీంనగర్ జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి గణేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ విద్యను పూర్తిగా వ్యాపారంగా చేసి.. బుక్స్ యూనిఫార్మ్స్, ఇతర సామగ్రి తాము అనుకున్నట్టుగానే కొనుగోలు చేయాలని బలవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. బుక్ స్టాల్స్ తో.. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు కుమ్మక్కయ్యాయని విమర్శించారు. ప్రైవేట్ స్కూల్స్ ఫీజుల విషయంలో సైతం అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని వెల్లడించారు. ఈ విషయాలన్నింటిపై విద్యాశాఖ జిల్లా అధికారులకు తెలియజేసి, విద్యార్థులు తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులు పాలు చేయకుండా యాజమాన్యాలపై తగువిధంగా అధికారులు స్పందించాలని విన్నవించనున్నట్టు స్పష్టం చేశారు. విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లాభార్జనే ధ్యేయంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరిట.. ముక్కు పిండి మరి డబ్బులు వసూలు చేస్తున్న "ప్రైవేట్" స్కూల్స్ యాజమాన్యాలకు కొమ్ముగాసే విధంగా అధికారుల తీరు ఉండకూడదని, అలా ఉన్న వారిపై జిల్లా స్థాయి ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యా శాఖను రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నప్పటికీ.. రాష్ట్రంలో ఆ మేరకు సదరు శాఖలో మార్పులు ఏవి కనిపించడం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన పూర్వ విద్యార్థులు

హుజురాబాద్ జూన్ 30 (తెలంగాణ పత్రిక) ఆబాది జమ్మికుంట జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2024 -25 సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ,ఈ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నగదు బహుమతి మరియు ప్రతిభా పురస్కారాలను అందజేశారు... ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించినటువంటి పింగిలి వెంకట్ రెడ్డి,మార్క విజయప్రకాష్, కాటిపల్లి లింగారెడ్డి, అయితే శ్రీనివాస్, అమృత సురేష్ గత పదకొండు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి పదవ తరగతి విద్యార్థులకు ప్రతీ సంవత్సరం 10000 రూపాయల నగదు పురస్కారాన్ని అందజేస్తూ వస్తున్నారు...ఈ సంవత్సరము మొదటి మూడు స్థానాల్లో నిలిచిన మైస దీక్షిత, తౌటం అమర్, దొడ్డే అంజనీ వర్మ అనే విద్యార్థులకు సోమవారం రోజు నగదు పురస్కారాలతో పాటు సర్టిఫికెట్ ప్రధానం చేశారు....ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో వారి చదువులకు అయ్యే ఖర్చులు తామే భరిస్తామని చక్కటి లక్ష్యాలు ఎంచుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు ..ఈ సందర్భంగా




విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మరియు పూర్వ విద్యార్థి అయిన అయిత శ్రీనివాస్ ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు...ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సదానందం,శ్రీనివాస్,రాజేందర్,విజయ లక్ష్మి,,సిబ్బంది శ్రీనివాస్,స్వప్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు....

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 30,(తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులకు తగిన న్యాయం జరగకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఖాళి అవుతున్న విషయం విదితమే, ఈ నేపథ్యంలో తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీతోనే భవిష్యత్ ఉందని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ఉన్నత స్థాయిలో నిలుస్తుందని బలంగా నమ్ముతూ, సీనియర్ నాయకులు సాయి నందన్ ముదిరాజ్, ఆధ్వర్యంలో, గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్, సమక్షంలో, పాపి రెడ్డి కాలనీ నుండి దాదాపు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్, వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వగతం తెలిపారు.రవి యాదవ్, మాట్లాడుతూ గత పదేళ్లు కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ కార్యకర్తలు తమ నాయకుడు ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని వారంతా బిఆర్ఎస్ లో చేరారు, దళిత బంధు, కళ్యాణ్ లక్ష్మి, రుణమాఫీ, 420 పార్టీ కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పడం తప్ప పని చేయడానికి రాదు, నిన్న గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ లో నూతనంగా ప్రారంభించిన పిజెఆర్ ఫ్లైఓవర్ మన బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే 80% పనులు పూర్తి చేసుకున్నాము,అంటూ కాంగ్రెస్ పార్టీ అసమర్థతను ఎత్తి చూపారు.






ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, డాక్టర్ రవి కుమార్, ప్రభాకర్ గౌడ్, స్వామినాథ్, గడ్డం శ్రీనివాస్, కొండకల్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, గంగాధర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, శంకర్, అనిత, పవన్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

బోథ్, జూన్ 30,తెలంగాణ పత్రికబోథ్ మండలంలోని కౌట బి గ్రామ సమీపంలోని మసీదు వద్ద గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ యొక్క పేజ్ వైర్ తెగి న్యూటల్ వైర్ పై పడడంతో తడితో ఉన్న భూమికి విద్యుత్ ప్రసారం జరిగి ఎద్దు మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం గ్రామానికి చెందిన ఎద్మల రమణ రెడ్డి అనే రైతు తన పొలంలో పనిచేసే ధర్మయ్యలు పొలం పనులు ముగించుకొని ఎడ్ల బండి తో ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో గల ట్రాన్స్ఫార్మర్స్ వద్ద విద్యుత్ షాక్ కు గురికావడంతో ఎడ్ల బండి లోని ఒక ఎద్దు మృతి చెందింది. ఎడ్ల బండిని నడిపిస్తున్న వ్యక్తి తృటిలో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డాడు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 60 వేల వరకు ఉంటుందని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధిత రైతు ఎద్మల రమణ రెడ్డి



వేడుకుంటున్నాడు. అసలే వర్షాకాలం నిత్యం పదుల సంఖ్యలో ఆ మార్గం గుండా ప్రజలు, రైతులు తమ రాకపోకలను కొనసాగిస్తారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మర్స్ ల వద్ద గల విద్యుత్ తీగలను సరి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# జమ్మికుంట రూరల్ నూతన సిఐ బాధ్యతల స్వీకరణ.

హుజురాబాద్ జూన్ 30 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట రూరల్ సిఐగా కే లక్ష్మీనారాయణ సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇల్లందకుంట, వీణవంక మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్య వచ్చిన నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సంప్రదించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, యువత గాని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

